Say No to Drugs

Imageads 3113 Tel

ఆంధ్రసచిత్రవారపత్రిక

సంపుటి : 83 | విజయవాడ | వెల: రు. 4/-

శక సం. 1912 మాఘ మాసం 12వ తేదీ

సంచికలు : 23,24 | 1-2-1991, 8-2-1991 | పేజీలు: 76

విషయానుక్రమణిక

సీరియల్స్:

కథలు:

శీర్షికలు:

ముఖచిత్రం: **నటి సీత**

(ఫోటో : కె. ఆర్. వి. భక్త)

Chairman S. RADHAKRISHNA Editor VEERAJI.
Printed and Published by S. NAGESWARA RAO for Nageswararao Estates Ltd.,
at the Andhra Patrika Press, Gandhinagar, VIJAYAWADA-520 003.
Phones Editorial 75667, Business 61247, 61248

సంపాదకీయం

కువాయిత్ విమోచనోద్యమం పేరిట గల్ఫ్‌లో భీషణ సంగ్రామం అమెరికా అధ్వర్యంలో మొత్తం 29 దేశాలు మొదలెట్టిన యిరవైనాలుగు గంటలలోగా-ఇరాక్ ఇజ్రాయిలు మీద క్షిపణుల దండయాత్ర మొదలుపెట్టింది. ప్రపంచం అంతా- జనవరి పదిహేను దాకా ఘడియలు లెక్కపెట్టుకుంటూ- అమెరికా విమానాలు ఇరాక్ రాజధాని మీద అత్యంత ఆధునికమైన సాంకేతిక పద్ధతిలో విమానాల దాడి ప్రారంభించి, లక్షల టన్నుల బాంబుల వర్షం కురిపించిన వెంటనే ఆశియా దేశాలన్నీ హాహాకారాలు మొదలుపెట్టాయి-(బ్లాక్‌మార్కెటీర్‌లు తప్ప).

అమెరికా సహా ప్రపంచదేశాలలో యుద్ధ వ్యతిరేక ప్రజా ప్రదర్శనలు జరిగాయి- గడచిన రెండు ప్రపంచ యుద్ధాల తరువాత యుద్ధ సాంకేతిక విజ్ఞానం- అణు విధ్వంసక శక్తి- ఉపగ్రహాల ద్వారా సమాచార పరిజ్ఞానం యివన్నీ అనూహ్యమైన రీతిలో పెరిగిపోయాయి! ఇరాక్ కువాయిత్‌లలో అమెరికా ఉధృతంగా ప్రారంభించిన యీ "ఎడారి తుఫాన్" నామధేయ యుద్ధం ప్రపంచమంతటా కన్నా ముఖ్యంగా ఆశియా దేశవాసుల గుండెల్లో ప్రతిధ్వనిస్తున్నది. ఇటీవల ఇరాక్ - ఇరాన్‌ల మధ్య, ఆ మధ్య వియత్నామ్‌లోను జరిగిన సుదీర్ఘ మారణహోమం- వెనుకటికి - హిరోషిమా, నాగసాకిమీద పడ్డ అణుబాంబ్ వదిలిపోయిన దారుణ బీభత్సం- ఇంకా ఎవ్వరూ మరిచిపోలేదు- "సుదీర్ఘ పోరాటం" తప్పదని అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ స్వయంగా చెపుతున్నారు- సుదీర్ఘ భీషణ (ఆత్మహత్యా సదృశమైనా సరే) సంగ్రామానికి ఇరాక్ ఎంత సమాయత్తమై వున్నదో నిన్న మొన్నటిదాకా- ఇరాక్‌ను ఆయుధాలతో, ఆర్థిక లావాదేవీలతో ఆదుకుంటున్న అమెరికాకు కాకుండా యింకెవరికి తెలుస్తుంది? ఇరాక్‌కు అత్యంత అధునికమైన మారణాయుధాలను- లాభాల కోసం అమ్మిన ఫ్రాన్స్ వంటి ఐరోపాదేశాలకన్నా యెక్కువగా ఎవరికి తెలుస్తుంది?-

ఇప్పుడు యుద్ధం- ప్రపంచ ప్రజానీకమంతా వద్దు మొర్రో అని, గగ్గోలు పెట్టినా గల్ఫ్‌లో రానేవచ్చింది! ప్రపంచంలో యీ శతాబ్దం మరో వినాశక విపత్తుని చూడకుండానే గడిచిపోతుంది అనుకున్నవారి ఆశలు నిరాశలైనాయి. అయితే యీ యుద్ధం "తైలగర్భ" "బంగారుపిచ్చుక" అయిన చిన్ని కువాయి

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్!

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావుపంతులు సంపాదకులు: శివలెంక శంభుప్రసాద్ (1938-1972)

ఛైర్మన్: శివలెంక రాధాకృష్ణ ఎడిటర్: వీరాజీ ప్రింటర్&పబ్లిషర్. శివలెంక నాగేశ్వరరావు

"ధర్మ" యుద్ధమా? ఇరాక్-అమెరికాల పోరాటమా?

తన సద్దామ్ హుస్సేయిన్ గుప్పిట నుంచి విముదల చేయడం కోసం అమెరికా తన మిత్రదేశాలతో- సోవియట్ యూనియన్ తటస్థంగా వున్న దశలో- చేస్తున్న "గల్ఫ్ వార్"గా మాత్రమే కొనసాగుతుందా? సద్దామ్‌హుస్సేయిన్ అతి జాగ్రత్తగా- పన్నిన "వ్యూహరచన"లో చిక్కుకొని- బ్రహ్మాండమైన "గ్రెనేడ్"గా మారుతుందా? అన్నది ఇక కొంచెం రోజుల్లోనే తేలిపోతుంది. ఇజ్రాయిలు మీద ఇరాక్ జనవరి 18 నాటికే రెండుసార్లు దెబ్బతీసింది- అంటే అర్థం పాలస్తీనా విమోచనతో కువాయిత్ సమస్యను ముడివేసిన సద్దామ్‌హుస్సేయిన్ తాను- తన దేశం సర్వనాశనమైనా మిత్రపక్ష దేశాలని- అమెరికాని మాత్రం అంత సులువుగా వదిలిపెట్టడు అని మాత్రమే.

ఇజ్రాయిలు కూడా ప్రతీకార చర్యకు పూనుకున్నట్లయితే యీ యుద్ధాన్ని ఆపడం యించుమించు అసాధ్యమైపోతుంది- రసాయనిక బాంబులు- క్రిమి ఆయుధాలు- అణ్వస్త్రాలు లెక్కకు అందని యితర రకాల ఆయుధాలు ఇరాక్‌లో వున్నాయి- పైగా ఇరాక్ ఇరాన్ యుద్ధంలో- పదిలక్షల మందిదాకా జనం గాయపడటమో మరణించడమో జరిగింది. రెండు కోట్లమందికన్నా తక్కువ జనాభాగల ఇరాక్‌లో లక్షలాదిమంది వీరస్వర్గం చేరుకున్నారు. ఆ దేశంలో యుద్ధం కొత్త ఆపద కాదు. అరబ్ దేశాలన్నీ ఐకమత్యంగా ఇజ్రాయిలు మీద తిరగబడి దాడిచేసి దాని పీచమణచాలంటూ సద్దామ్‌హుస్సేయిన్ నినాదాలు లేవనెత్తితే- యిప్పుడున్న "మైత్రీ బంధుత్వాలు" తిరగబడతాయి. గల్ఫ్ సంక్షోభం- ఎడారి దాటి- ఆకాశ పరిధులను మించి- యుద్ధ దావానలమైపోతుంది. బ్రతికున్నవారికంటే మరణించిన వారే సుఖజీవులు అనిపించే దుర్భర మరుభూమిగా భూతలం మారిపోయే ప్రమాదమున్నదని చాలా కాలంగా మొత్తుకుంటూనే వున్నది తటస్థదేశాల ప్రజావళి. అందుకే ప్రచ్ఛన్న యుద్ధ మేఘాలను నైతం దౌత్య- లౌక్య మార్గాల వెంబడి పటాపంచలు చేసుకున్నాము. కాని అంతలో యీ దారుణం! అసలు యుద్ధమేఘాలే మృత్యుదేవత వికటాట్టహాసంలాగా క్రమ్ముకున్నాయి.


ఈ సమయంలో 1983-89 సంవత్సరాల మధ్యకాలంలో అమెరికా ఇరాక్‌ల మధ్య వ్యాపార సంబంధ బాంధవ్యాలు మూడు పూలు ఆరుకాయలుగా వుండి- అమెరికా విపరీతంగా ఇరాక్‌కి సైనిక సంబంధమైన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించింది. వ్యవసాయ రుణాలు పంపించింది- అని జ్ఞాపకం చేసుకుంటే తప్పులేదు.

ప్రపంచంలో పెట్రోలియం ముడిచమురు ఉత్పత్తి చేస్తున్న దేశాలలో ఇరాక్‌ది ఐదవస్థానం, కువాయిత్‌ది నాలుగవస్థానం- "చమురు ఎడారిగా" వాసికెక్కిన కువాయిత్ మీద అమెరికాకు గల "ఆసక్తి" ఇరాక్‌కి గల "ఆశ" రెండూ ఒక్కలాంటివే!- అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ యీ గల్ఫ్ యుద్ధాన్ని ప్రతిష్ఠకోసం చేస్తున్నాడన్న అనుమానం యిప్పటికే యింతై అంతై చివరికి యీ యుద్ధం- అసలు సమస్యకే ఎడంగా పోయే ప్రమాదం రానే వచ్చింది. సమితి యీ విషయంలో నిర్వహించిన పాత్ర ఏమిటన్నది? తటస్థదేశాల కూటమికూడా యీ యుద్ధ నివారణకు ఏమి చేసింది? అన్న ప్రశ్నలు వేసుకుని విశ్లేషించవలసిన తరుణమిది. నెం. 660వ తీర్మానంతో మొదలుపెట్టి 678వ తీర్మానందాకా పుంఖానుపుంఖాలుగా ఐక్యరాజ్య సమితి తీర్మానాలు చేసింది! చివరికి అన్ని రకాల ఆంక్షలు ఫలితాల్ని యివ్వలేదు. కనుక- సైనిక ప్రయోగం సహా అన్ని రకాల చర్యలు జనవరి 15 గడువు తరువాత తీసుకోవచ్చున్న "ఆమోదాన్ని" అమెరికా సాధించింది - యుద్ధచర్యకి పెట్టుకున్న యీ గడువు- శాంతిసాధన చర్యలకు చర్చలకు ఉపయోగించకుండా వుండవలసింది. ఫ్రాన్స్ లాంటి దేశమే- "పాలస్తీనాని" కూడా చర్చించుదాము అన్న మెలికలాట ప్రదర్శించినప్పుడైనా, ఇండియా, యుగోస్లావియాలాంటి తటస్థదేశాలు- రష్యాలాంటి అగ్రరాజ్యం మరింత పూనుకుని వుంటె- ప్రపంచమంతా కలిసి ఇరాక్‌ని "ఏకాకి"గా చేసే కృషి తప్పకుండా ఫలితాలు యిచ్చేదేమోనన్న ఆశావాదులు- బహుశా వారిని సద్దామ్‌హుస్సేయిన్, జార్జి బుష్‌లు పిరికివారన్నా అనవచ్చునేమో కాని యీ భూమ్మీద ఎక్కువమంది వున్నారు- ఎందుకంటే యీనాటి యుద్ధరీతులు కేవలం సైన్యాల మధ్య పోరు జరిగి- విజయమో వీరస్వర్గమో గా పరిణమించే రీతులు కావు. ఇవి అమాయకులను కూడా జీవితాంతం రాచిరంపాన పెట్టే ప్రత్యక్ష నరకాలను సృష్టించి వదిలిపోతాయి- దశాబ్దాల నిర్విరామ నిరంతర కృషిని- ప్రగతిని బూడిద చేస్తాయి బ్రతికున్నవారి బ్రతుకులు నిరర్థకమైపోతాయి!

ఇప్పటికైనా మించిపోయింది లేదు. తటస్థదేశాలు రష్యా వంటి బలిమ్యాన్ దేశాలు 29 దేశాలను, ఇరాక్‌ను కూడా చర్చల బల్ల దగ్గరకు తీసుకొని శాంతి అవకాశాలను తక్షణం పరిశీలించి కార్యరంగంలో దూకాలి. భద్రతామండలి ఆజ్ఞ మేరకు "శాంతిసేనలు" చేస్తున్న ధర్మయుద్ధంగా యీ "ఎడారి తుఫాన్"ను భావించడం ఆత్మవంచన, పరవంచన మాత్రమేనని సమితిని తటస్థదేశాల్ని కూడా హెచ్చరిస్తున్నాము- "యుద్ధాన్ని ఆపండి" మొదట అని మానవాళి కోరుతున్నది-

సద్దామ్‌హుస్సేయిన్- జార్జి బుష్‌ల మధ్య "ప్రతిష్ఠ" కోసం సాగే యీ పోరును విరమించి- సమస్య పరిష్కారానికి అన్యమార్గాలు అన్వేషించడమే ప్రపంచ శ్రేయస్సు దృష్ట్యా యుద్ధంలో తలదూర్చిన 29 దేశాలు ఇరాక్ దేశం కూడా తక్షణం చేయవలసిన పని. /19-1-91/

నెహ్రూ మార్క్ సెక్యులరిజం గతి



న్యూఢిల్లీ లేఖ

జైదుబాషీ

శ్రీ చంద్రశేఖర్ ప్రభుత్వానికి ఎనిమిది వారాలు నిండాయి, కొందరు అంటున్నట్లు ఎనిమిదివారాలు చాలా ఎక్కువే. వాస్తవానికి కొందరు కాంగ్రెస్ వ్యక్తులు ప్రభుత్వం దీర్ఘకాలమే నడిచి, ఒక విధమైన గౌరవాన్ని సంపాదించుకుంటోందని చెపుతున్నారు. అది వారి బేరంలో లేనిది. ఈ ప్రభుత్వం లేదా చంద్రశేఖర్ బాగా ఎదిగి, వారిజీవితాలు కడగండ్లపాలు అయి రాబోవు ఎన్నికలు రద్దు చేయాల్సిన పరిస్థితి రాకముందే ఈ ప్రభుత్వం లేదా చంద్రశేఖర్ జీవితాన్ని తగ్గించేయాలని వారు అంటున్నారు.

నిస్సందేహంగా శేఖర్ అండ్ కో. నష్టపోయేదేమీ లేదు. వారి పరిస్థితి క్లిష్టంగా వుందని వారికీ తెలుసు. వారి విధి సన్నని దారంతో వ్రేలాడదీయబడుతూన్నది. ఆ దారం లాగే వ్యక్తి వారి మిత్రుడూ కాదు. వీరి నుంచి కొంత ఆశిస్తున్నందుకు వారు కొంత వదులుకోవాల్సి వుంటుంది. ఎవ్వరూ కూడా వారేదో అద్భుతాలు చేయగలరని ఆశించడానికి లేదు. ధరలు ఆకాశాన్ని అంటుతుంటే, వారు ఎప్పుడు అంటున్నట్లే అందుకు పూర్వ ప్రభుత్వమే బాధ్యులని నిందిస్తున్నారు. అయోధ్య సమస్యపై అభివృద్ధి ఏమీ లేకపోయినా వారు దాని గురించి ఏమీ పట్టించుకోరు. ఎందుకంటే అది వారి సమస్య కాదు గనుక.

ఇది శ్రీ రాజీవ్ అండ్ కో.ని ఎక్కడ వదులుతుంది? మాజీ పాలకపార్టీలో నేడు మూడు వర్గాలు వున్నాయి. ఒక వర్గం లేదా గ్రూపు శేఖర్ కాలిక్రింద రగ్గుని లాగేసి దింపేయాలని చూస్తోంది. కాశ్మీర్ మాఫియా పోతేదార్ అండ్ కో. ఈ వర్గానికి నాయకత్వం వహిస్తున్నారు. ఇంకొక వర్గం శ్రీ శేఖర్ అలాగే వుండాలని కోరుకుంటోంది. ఆయనని కదిల్చే ధైర్యం వారికి లేదు. ఈ తరహా వర్గాన్ని శ్రీ ఆర్.కె. ధావన్ నడిపిస్తున్నారు. వీరికి వెనుక ఒక మాజీ సంపాదకుడు ఉన్నారని చెప్పబడుతోంది. మూడో వర్గం అంతా నిద్రాణమై వుండాలని కోరుకుంటోంది. ఈ వర్గం తన స్వంత పార్టీకి ఏమి జరుగుతోందో తెలుసుకోవడానికి ఓపికలేని వృద్ధుడయిన శ్రీ నరసింహారావుచే నడుపబడుతోంది.

కాంగ్రెస్ పరిస్థితి ఎలా వుంది? సోవియెట్ రష్యాలో కమ్యూనిస్టు పార్టీ పరిస్థితి కన్నా కాంగ్రెస్‌పార్టీ పరిస్థితి అధ్వాన్నంగా వుంది. కాశ్మీర్ నుంచి ఒక మాజీ స్టెనోగ్రాఫర్ చేత అది 'నడుపబడుతోంది' అనే పదం సరైనదైతే ఆ విధంగా నడుపబడుతోందని చెప్పవచ్చు. దాని ప్రచార ఏజెంట్ విదేశీ కార్యాలయానికి చెందిన ఒక మాజీ బాబు. ఈ పార్టీ ఇప్పుడు గుమాస్తాల, కమిషన్ ఏజెంట్ల పార్టీ అయింది. నేను బోఫోర్స్ గురించి మాట్లాడడం లేదు. ఎక్కడ నుంచి వచ్చారో తెలీని అప్రసిద్ధులైన చిన్న తరహా వ్యక్తులు, స్త్రీలు, పురుషులు గురించి నేను మాట్లాడుతున్నాను.

కానీ పార్టీలో ఇంకా భయంకరమైన వ్యక్తులు వున్నారు. వారు భయంకరంగా ఎందుకు కన్పిస్తున్నారంటే చాలామంది మిగతావారు దుర్బరులు. తాను నియమించిన ప్రచారకులు కారణంగా స్వస్థలం బొంబాయి కన్నా ఢిల్లీలోనే ఎక్కువ కనబడుతున్న శ్రీ శరద్‌పవార్ వారిలో ఒకరు. చాలా దుష్ప్రచారాల ప్రభావంతో తన రాజకీయ జీవితం కుచించుకుపోయేంత వరకూ బహుళ ప్రచారం పొందిన రామకృష్ణ హెగ్డేలాంటివారే ఈయన.

హెగ్డేలాగే పవార్ కూడా తెరమరుగవుతారు. ఎందుకంటే వీరిద్దరి మధ్య కొన్నిట్లో పోలికలు వున్నాయి. పవార్ దేశంలోనే అత్యంత అవినీతి రాజ్యం చేస్తున్నారు. మహారాష్ట్రలో ప్రతి ఒక్కటి ప్రతి ఒక్కరు అమితమైన ధరకి వేలం పాటలో అమ్మకానికున్నాయి. ఆ కొనేవారు స్మగ్లర్లు. వారిలో ఎక్కువ భాగం దుబాయ్ నుంచి కార్యకలాపాలు సాగించేవారే. హెగ్డే మార్గంలోనే పవార్ దిగిపోవడానికి ముందు కేవలం సమయమే కావలసింది.

మాజీ "రా" అధికారి ఒకరు నిర్వహించిన ఒక సర్వేలో కాంగ్రెస్(ఐ)ని బి. జె.పి., వి.పి. సింగ్, జనతాదళ్ తరువాత మూడవ స్థానంలో వుంచారు. బి.జె. పి. 200-225 సీట్లతోను, ఆ తరువాత కొంచెం తక్కువగా అంటే మరీ తక్కువగా కాదు సింగ్ పార్టీ అని చెప్పబడింది. ముఖ్యంగా దక్షిణాదిన కాంగ్రెస్‌కు వంద సీట్లు మించి రావని ఆ సర్వేలో తెలిపారు. శ్రీ శేఖర్ అండ్ కో. ఢిల్లీలో గద్దెనెక్కిన తరువాత గత నెలలో ఈ సర్వే జరిగింది. ఈ సర్వే చూసి కాంగ్రెస్‌వారు ఆశ్చర్యపడ్డారు, కొందరు ఇంకా మాటాపలుకూ లేకుండా వుండిపోయారు. ఆఖరి శాసనానికి తబ్బిబ్బు పడ్డట్లు వారి నాయకుని నిందిస్తున్నారు.


నేను కాంగ్రెస్ పది సంవత్సరాల కన్నా ఎక్కువ కాలం వుంటుందనుకోవటం లేదు. చనిపోవడానికి అనారోగ్య పార్టీలు కూడా అంత దీర్ఘకాల సమయం తీసుకుంటాయి. తూర్పు యూరప్ కమ్యూనిస్టుపార్టీలు చెల్లిపోవడానికి ఎంత కాలం తీసుకుంటున్నాయో చూడండి. కాంగ్రెస్ కొద్దిపాటి దీర్ఘకాలం తీసుకుంటుంది. కానీ అది పదేళ్లు మించికాదు. దాని అంతం ఈ శతాబ్దాంతానితో కలిసి జరుగుతుంది. రాజీవ్‌గాంధీ వంటి నాయకుల నాయకత్వ లోపంతో కాకుండా చారిత్రక పాత్ర లోపం వల్లనే కాంగ్రెస్‌పార్టీ చావు ముంచుకొస్తున్నది. రాజకీయ పార్టీలు వహించడానికి ఒక పాత్ర కావాలి. ఆ పాత్ర రాజకీయ, తదితర అవసరాలకు తగినట్లుగా సకాలంలో వుండాలి. ఆధునిక పోస్ట్ ప్రపంచంలో కమ్యూనిస్టులకు పాత్రలు లేనట్లే కాంగ్రెస్‌కూ అటువంటి పాత్ర లేదు. రెండూ కూడా నెమ్మదిగా చావడానికి పడిపోయాయి.

స్వాతంత్ర్యానంతరం కాంగ్రెస్‌పార్టీ దుష్ట విధానాలను అనుసరిస్తూన్నది. ఇది ఎప్పుడో మరణించాల్సింది. ఇది రెండు రకాలయిన కాలకూట విషాన్ని భారత దేశ రాజకీయాల్లో చొప్పించింది. లేదా చొప్పించడానికి ప్రయత్నించింది. రెండూ కూడా విదేశీ జనితాలే. వాటిలో ఒకటి దిగుమతి చేసుకున్న లౌకికవాదం, రెండోది దిగుమతి చేసుకున్న లెనినిస్ట్ రాగంతో కూడుకున్న సామ్యవాదం. మత ప్రాతిపదికపై దేశాన్ని విభజించి దేశాన్ని

సెక్యులర్ మార్గంలోకి రమ్మని అడిగిన వ్యక్తి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ తప్ప మరెవరూ కాదని, ఆయనే యిందుకు బాధ్యులని భారతీయులు నిదానంగా కనుగొన్నారు. ప్రధాన మంత్రి అవ్వాలనే ఆరాటంలో దేశ విభజనకి మతాన్ని వాడుకున్న వ్యక్తికి సెక్యులరిజమ్ గురించి మాట్లాడే హక్కు లేదు. అందుకనే నెహ్రూ మార్కు సెక్యులరిజమ్ అటువంటి తిక్క వేదాంతం అయింది. అది ఈరోజు మరణించిన వేదాంతం. 1990 అక్టోబరు 30న అది పూర్తి సమాధి చేయబడింది.

ఇక రెండవదయిన సోషలిజం అభివృద్ధి చెందుతున్న దేశాలలో భారత దేశాన్ని అత్యంత పేద దేశంగా చేసింది. భారతీయులు నేడు ఈ అభూత కల్పనల దిగుమతితో దారి తప్పామని తెలుసుకున్నారు. మొత్తం ప్రపంచం దాన్ని వదిలేసింది.

ఈ రెండు కాలకూట విషాలు నశించిన తర్వాత నెహ్రూ పార్టీకి భారతదేశంలో ఇక పాత్ర వుండదు. ఈ పార్టీ దేశానికి ఏమీ ఇవ్వలేదు. శాస్త్ర సమ్మతమైన రాజకీయ పాత్ర లేని ఒక రాజకీయపార్టీ చచ్చిన పాముతో సమానమే. ○



ప్రతిష్ఠకోసం ప్రపంచ యుద్ధానికే సిద్ధపడ్డ సద్దామ్ హుస్సేన్, జార్జిబుష్‌లు

సత్యాన్ని మింగిన అసత్యం

ఏ ఋతువులో నైనా
ఏ నెలలో నైనా
ఇంటింటా వీధి వీధినా
అబద్దాలు పుష్పించి
ఫలాలు కాస్తున్నాయి!
న్యాయస్థానాల్లో, రక్షిత స్థలాల్లో
విద్యాలయాల్లో, వైద్యాలయాల్లో
చట్ట సభల్లో, సాహితీ సభల్లో
గాలి మారిన ప్రాంతమంతా
అబద్ధం ఆవరించి వుంది!
హత్య చేసింది వాడు కాదు
దోచుకున్నది వాడు కాదు
మోసగించింది వాడు కాదు
రేప్ చేసింది వాడు కాదు
ఎక్కడా సత్యం కనపడదు
సత్యాన్ని మింగిన అసత్యం
సత్యాన్ని పలుకుతుంది
సత్యాన్ని ప్రజలు కోరస్‌గా పాడుతూ
వంచలు, వేత్తె, లక్షల్లై
ప్రస్థానం సాగుతుంది



ఘమ్మంవిన ధర్మరాజుల చుట్టూ
చేరిన వాళ్ళు
అశ్వత్థామ హతః కుంజరః
ఒక్క సారిగ అనమని అర్థిస్తున్నారు
అనిపిస్తున్నారు.
గెలిపిస్తున్నారు.

సత్యం కోసం సూర్యుడు
ఇంటింటికి తిరిగి
విసుగుచెంది విశ్రమిస్తున్నాడు!
ఎక్కడో దూరంగా
సత్యం
గుడ్డి దీపం పట్టుకొని ఒంటరిగా
కునారిస్తూ కూర్చుంది
మసక వెలుతురులో
చుట్టూ మధువు లేదు, హింసలేదు
డబ్బు లేదు, డాబులేదు
పదవి లేదు, పడతి లేదు
ప్రలోభాలు కమ్మిన చోట
ప్రజల చేరిక హెచ్చు!
హరిశ్చంద్రుల్లై అసత్యం ఆడకండి
ఆలిని అమ్మడంలో
ఆయన ఆదర్శాన నడవకండి
చెప్పిన సత్యానిక చరిత్ర ఖ్యాతి వున్నా
చేసిన కార్యం చరిత్రకు కళంకం తెచ్చింది!

- అడిగొపుల వెంకటరత్నమ్

యువతా! కవితా!!

బానిస!

నేటి
వ్యవస్థలో-
పురుషుడికి
స్త్రీ బానిస!
స్త్రీ వ్యసనానికి
పురుషుడు బానిస!
యజమానికి
బానిస-
బానిస!
ధూర్తుడు
సర్వ వ్యసనాలకీ
బానిస!
భక్తుడు-
ఆధ్యాత్మికతకు
బానిస!
రోగి-
అనారోగ్యానికి
బానిస!
రచించడం తప్ప
మరేదీ
రుచించదు కనుక-
రచనా వ్యసనానికి
రచయిత
బానిస!!

-క్రాంతిమిత్ర

పరిమళము

క్రొంగొత్త విరి విచ్చింది
శాంతి దూతగా వచ్చానంటుంది
పాత పరిమళాన్నే ఇచ్చింది
అయినా అది అతి మధురం!

క్రొత్త సంవత్సరం వచ్చింది
కొంత ఆయుష్షు తగ్గింది
అయినా అది ఆనందం
సుమదళాల మందార మకరందం!

- ప్రమదశ్రీ

వృద్ధాప్యంలో

మనిషి మనసు
విహంగమై
ఆలోచనల ఆకాశంలో
విరామమెరుగక విహరిస్తే-
వయసు
తనువును
పృథ్విలో పదిలంగా
పడుకోబెట్టడానికి ప్రయత్నిస్తోంది!!

-జి. బాలాజీ



ఆడది

ఆడదాని అందం
తరగని చందనం
ప్రేమిస్తే నీ కోసం త్యాగమవుతుంది.
ద్వేషిస్తే నీకు శత్రువవుతుంది.
కవ్విస్తే నీ పతనానికి దోహదమవు
తుంది.
ఆదరిస్తే నీ కది చల్లని జల్లవుతుంది
కోపిస్తే నీ పాలిట నరకమవుతుంది
జపిస్తే నీ కది చల్లని నీడవుతుంది.
తపిస్తే నిన్ను మకరందంతో ముంచే
స్తుంది!

-యం.వి. సుందర్

ఓ త్రాగుబోతూ!

మొట్టమొదట
నువ్వు త్రాగే ప్రతి 'సారా' 'బొట్టు'కి
కట్టుకున్న దాని 'తాళి' బొట్టు
కరుగుతుంటుంది.
నీ రక్తం
విరుగుతుంటుంది.
చిట్ట చివర
నువ్వు త్రాగే చివరి
'సారా' 'బొట్టు'కి
తాళి కట్టిన దాని 'బొట్టు'
చెరిగి పోతుంది!

-పంద్రవాడ వెంకటరమణారావు

సాగిరావాలోయి

సాగిరావాలోయి
నాతో నెలరాజా-

మధుర భావములతో
మమతల మానసగీతములతో
మానవోన్నత సౌహార్దరాగములతో

కౌసల్య తనయునకు
కరములు జోడించి యోగిగణములు పొగడ
కైకేయి నేర్పిన
కారుణ్యజీవిత రహస్యపుంజములతో

నందనందనునకు
వేదవ్యాసాది మునీంద్రులు విస్మరింప
యశోదమ్మ బోధించిన
వేదవేదాంత జ్ఞానదీపికలతో

ఆదిత్యనందనునకు
అమరులెల్ల జోహారు లిడ
రాధమ్మ నూరిపోసిన
దాన వీర సూరత్వ నిధులతో

కరమచంద నందనునకు
కోటిదేశాలు అమరగీతములు పాడ
పుతలీ బాయి ప్రీతితో వన్నె పెట్టిన
విశ్వశాంతి విశ్వస్వాతంత్ర్య వీచికలతో

సంసారకడలి తేరు వేరువరకు
దీనపాదలకు ప్రణమొనర్చుచు
సర్వజనాలకు సుభములుకూర్చుచు

జీవనవాయువు అనంతవాయువుతో
లీనమయ్యేవరకు

- నందూరి రామయ్య

కాలం - ధర్మం

కాలంమారిందని
గడ్డిగులాబి సువాసనలు వెదజల్లితే
విజ్ఞానం మితిమీరిందని
కాగితపుపడవ సముద్రాలు దాటితే
ధర్మం దారితప్పిందని.
గంగి గోవుపాలు రంగు రుచి మారితే
ప్రకృతి రోదన విని
నల్ల మబ్బు కరిగిపోతే
నల్లని చినుకులు కురిస్తే
ప్రళయభేరి మ్రోగక మానదు!

-తంగేటి రామారావు

గుర్తుంచుకోండి, పోషణపరంగా సమతూకమైన ఆహారం తినిపించకపోతే, మీ పాపాయికి తగినంతగా బరువు పెరిగేందుకు అవసరమైన ప్రోటీన్‌లు లభించవు.

“అందుకే నేను మా పాపకు సెరిలాక్ యిస్తాను.”

మీ డాక్టరుని అడగండి. ఆయన మీకు రెండు ముఖ్యమైన విషయాలు చెబుతారు. ఒకటి, ప్రొటీన్‌లు మీ పాపాయి కండరాలు, శరీర కణాలు పెరగడంలోను, రక్తం ఏర్పడటంలోను తోడ్పడతాయన్నది. రెండవది, సరియైన ప్రొటీన్‌లు లభించాలంటే మీ పాపాయికి ప్రతిసారి ఆహారం యిచ్చినప్పుడు పోషణ రీత్యా సమతూకమైన ఆహారం అవసరమన్నది. అటువంటి ఆహారం ప్రతి రోజూ తినిపించాలి. చాలా మంది తల్లులకు సంప్రదాయమైన ఆహారంతో యీ పని సాధ్యం కాక పోవచ్చు.

దీనికి పరిష్కారం ?

సెరిలాక్. ఎందుచేతనంటే ప్రొటీన్‌లు పుష్కలంగాగల రెండు ఆహార పదార్థాలు పాలు, గోధుమ సెరిలాక్‌లో ఉన్నాయి. ఇందులో కార్బోహైడ్రేట్లు (పిండి పదార్థాలు) కొవ్వు పదార్థాలు, విటమిన్లూ, ఖనిజాలు, ఇనుము, కేల్షియం సరైన పాళ్ళలో ఉన్నాయి. ఇది మీ పాపాయికి 4వ నెల నుంచి, అంటే పాలు ఒక్కటే సరిపోని వయసు నుంచి, తినిపించేందుకు ఘన రూపంలోని సమతూకమైన పోషకాహారం. అదికాకుండా, సెరిలాక్ చాలా రుచిగా ఉంటుంది. పిల్లలకు అది చాలా యిష్టమైనది.

అందుచేత పోషణ దృష్ట్యా సమతూకమైన సెరిలాక్ వల్ల ఉండే లాభాలన్నిటిని మీ పాపాయికి అందించండి. పాపాయికి 6 నెలల వయసు వచ్చినప్పటి నుంచి, వీట్-ఆపిల్, వీట్-ఆరెంజ్, వీట్-వెజిటబుల్ యొక్క అదనపు లాభాన్ని కూడా సమకూర్చండి.

ప్యాక్ మీద యివ్వబడిన సూచనలను దయచేసి పాటించండి.

ఉచితం సెరిలాక్ బేబీ కేర్ బుక్
వ్రాయండి : సెరిలాక్, పోస్ట్ బ్యాగ్ నం. 21, న్యూ ఢిల్లీ-110 029

నెస్లె వారి నాణ్యమైన ఉత్పాదన





సీరియల్

మోహినీ తాండవం

డా. కొత్త రవీంద్రబాబు

ఇంతవరకూ సాగిన కథ-22 : ప్రణవనాథ్‌ను హత్యచేసిన మోహిని గురించి వివరాలు ఆరా తీయాలనుకున్న నందికేశ్వర చావుదెబ్బ తింటాడు. ప్లూటోగా పిలువబడే ఎవితేజను రేఖ కలుసుకుంటుంది. అతనికి చేరువవుతుంది. జైనవిహారంలో వున్న డేవిడ్‌ను రవి, భీంలు కలుసుకుంటారు. అనర్థాలకు కారణమైన మోహినిని పట్టుపెట్టాలన్న ఉద్దేశ్యంతో రవి, రేఖ, భీం - ఉదయ్‌పూర్ వెళ్తారు. కైలాసగిరి వెళ్లి కపర్దిని- ఎవితేజ కలుసుకుంటాడు. మోహిని తనమీద ఎందుకు కక్ష గట్టిందో రంజిత్‌సింగ్‌కు కపర్ది తెలియజేస్తాడు.

(గత సంచిక తరువాయి)

సర్దార్ కపర్ది ముఖాన చెమట కమ్మింది. జేబురుమాలు తీసి తుడుచుకో సాగాడు. ఊపిరి పీల్చుకోవటం కష్టసాధ్యం కాసాగింది. ఊపిరి తిత్తులలోనికి ఏరోసాల్ స్ప్రే పంపుతున్న మినీ జనరేటర్ పంప్ అవిశ్రాంతంగా టిక్‌టాక్‌మని శబ్దం చేయసాగింది.

"క్షమించండి. చలి వచ్చినట్లుంది. వృద్ధుడినైనాను రక్తహీనత." కపర్ది నెమ్మదిగా అన్నాడు. ఆయన ముఖం పాలిపోయి కళ్ళు గాజు కళ్ళలా కాంతి హీనములైపోవటం గమనించిన రవి మనసులో భయపడ్డాడు.

"నేను చూస్తుండగానే రెండు మూడేళ్ళు వయసు పైబడినట్లు కనపడుతున్నాడీయన!" అన్న పశ్చాత్తాప భావం మనసులో మెదిలింది.

"మీకు బాధ కల్గించినందుకు క్షమించండి. నాకు యింతసేపు యింటర్వ్యూ యిచ్చినందుకు ధన్యవాదాలు."

"పర్లేదు- మరోసారి కలుద్దాం."

"ఆఖరుగా ఒక్కమాట మోహిని ఉషోదయను ధ్వంసం చేసింది గదూ? చంద్రిక టెస్ట్ రన్‌లో బాంబ్‌బ్లాస్ట్ చేసి రుస్తుంజీ తారానాథ్‌లను హత్య చేసింది గదూ!"

"రంజిత్‌సింగ్ వ్యాపారస్తులెవరూ మోహినిని గూర్చి మాట్లాడరు. మోహిని కాసుకోసం హత్య చేసే దుర్మార్గురాలు కక్ష మనిషి! మోహిని గూర్చి పట్టించుకోకపోవటం మంచిదని తెలివిగల వాళ్ళంటారు.

మనం మోహిని గూర్చి పట్టించుకోకపోతే మోహిని మనను గూర్చి పట్టించుకోదు అంటారు.

ఆమెను గూర్చి మాట్లాడి విలువ పెంచటం ఎందుకు?"

కపర్ది కంఠంలో తొంగిచూస్తున్న నిస్సహాయత నిర్వేదం గమనించిన రవి-

"సర్దార్ సాబ్ ఉషోదయను ధ్వంసం చేసే ముందుగాని చంద్రికను పేల్చివేసే ముందు మోహిని డబ్బు యిమ్మని అడిగిందా?"

"ఎందుకీ అనవసరపు సంభాషణ? ఉషోదయ సముద్రంలో కూరుకుపోయివుంది. అపవాదు వలన చంద్రిక మోడల్‌ను శాశ్వతంగా తీసివేసారు!"

"కాని సర్దార్ సాబ్- మోహినీ తాండవం ఆగలేదే! మీరొక్క స్టేట్‌మెంట్ యివ్వండి! చాలు! నేను చెప్పిన ఘాతుకాలలో ఒక్కటి, కనీసం ఒక్కటి మోహిని చేసిన ఘోరకలి అని చెప్పండి మిగిలిన విషయాలన్నీ నేను చూసుకుంటాను.

పేపర్లనిండా కావలసినంత పబ్లిసిటీ జరిగి మోహిని విషయం బట్టబయలవుతుంది!

అందరకూ తెలిసాక మోహిని ఆట తేలికగా కడుతుంది!"

"రంజిత్‌సింగ్ మీకు మోహిని ఎవరో ఎక్కడుంటుందో ఎలా కుతంత్రాలు పన్నుతుందో తెలుసా?"

"బందిపోటు చేసి ప్రభుత్వానికి చిక్కకుండా తప్పించుకున్నది గదూ మోహిని?"

ఆరిపోయిన చుట్ట వెలిగించుకుని "నువ్వు చెప్పే బందిపోటు మోహిని కొన్ని సంవత్సరాల క్రితం చనిపోయింది!" అన్నాడు కపర్ది.

"తమాషాగా వుందే- ప్రస్తుత ప్రముఖ టెర్రరిస్ట్ గత కాలం బందిపోటు దొంగ మోహిని పేర్లు వొకటవటం యాదృచ్ఛికమే నంటారా?"

"రంజిత్‌సింగ్ టెర్రరిస్ట్ మోహిని సంగతి వదిలేయ్. బందిపోటు మోహిని యీ ప్రాంతాలలోనే వుండి చీటికి మాటికి యీ దుర్గం మీద పడి మేము ఏమరుపాటుగా వున్నప్పుడు దోచుకు వెళ్తుండేది! నేను రాజా వారసుల వద్ద యీ దుర్గం కొనక ముందు బందిపోటు మోహిని యీ దుర్గంలోనే కాపురం వుండేదట! అప్పుడు దుర్గంలో ఎవరూ కాపురం వుండేవారుకాదు- అందుకే ఆమె

ఆడింది ఆట పాడింది పాటగా వుండేదట

నేను దుర్గం కొని రిపేరు చేయించి ఇక్కడే కాపురం వుండటంతో ఆమె రాకపోకల కంతరాయం ఏర్పడి అడపా దడపా దాడి చేసి దోచుకు పోతుండేది!"

"సర్దార్ సాబ్- టెర్రరిస్ట్ మోహిని కూడా యీ ప్రాంతాలలోనే వుందను కుంటాను!"

"ఊహాగానాలు మాను రంజిత్‌సింగ్. ఖచ్చితమైన ఆచూకీ తెలిసి నప్పుడు నా దగ్గరకు రా- సెలవు."

"ఒక్క మాట- భస్మాసుర అనే ఆయిల్ ఫీల్డ్ ఎక్కడుందో మీకు తెలుసా?"

కపర్ది ముఖం పాలిపోయింది- తేరుకుని "ఆ పేరు వినలేదే?"

"భస్మాసురలో ప్రపంచంలో కెల్లా పెద్దదైన ఆయిల్ ఫీల్డ్ ఘవార్ కన్న ఎక్కువ ఆయిల్ నిల్వలున్నాయట."

"ఎక్కడుందంటావు?"

"ఏమో నాకు తెలియదు!"

"అన్నీ వూహాగానాలే? సరే ఇకనేను విశ్రాంతి తీసుకోవాల్సిన సమయం వచ్చింది. వుంటా నీకు నా శుభాభినంద నలు." హీన స్వరంతో పలికాడు కపర్ది.

కపర్దికి నమస్కరించి వెళ్ళి పోయాడు రవి.

రంజిత్‌సింగ్ వేషంలో వున్న రవిని దుర్గం నుంచి బయటకు పంపిన తర్వాత హుటాహుటిన కపర్ది ఆఫీసులోకి వచ్చాడు నరసింహం.

వంట్లో రక్తం హరించుకు పోయి నట్లు కపర్ది ముఖం పాలిపోయివుంది! టిక్ టాక్ టిక్ టాక్ మినీ జనరేటర్ శబ్దం వినపడసాగింది.

"ఆందోళన పడకండి సార్." నేను జరుగుతున్నదంతా టి.వి. స్క్రీన్‌లో చూస్తున్నాను. "భస్మాసుర గురించి అడిగాడు. విన్నావా?"

"విన్నాను సార్..!"

"వాడి కివన్నీ ఎలా తెలిసాయి?!" కపర్ది ముఖం రక్తంతో జేవురించింది.

కొంత మంది పత్రికా విలేఖరులు ఆవలిస్తే పేగులు లెక్క పెడతారు సార్.."

"ఇప్పుడెలా?!"

"త్వరలో వదిలించే ఏర్పాటు చేస్తా.."

"మోహిని సంగతేమిటి?"

"మోహినికి నూకలు చెల్లే రోజు దగ్గర కొచ్చింది."

"ఆ మాట చాలా రోజుల నుండి వింటున్నాను!" అంటూ కపర్ది లేచి హాలు



మూలన నిలబడి, "లాల్‌బహదూర్ శాస్త్రి బదులుగా ప్రధానమంత్రి అవవలసిన వాడిని- ఎంతో ఎత్తుకు ఎదగవలసిన వాడిని. సీమా ప్రేతం మెడకు గుది బండలా వేలాడి నన్ను అధఃపాతాళానికి గుంజి వేసింది." అన్నాడు కపర్ది.


క్రమంగా టిక్ టాక్ శబ్దం క్రమబద్ధమై ఉఛ్వాస నిస్వాసాలు సక్రమమైనాయి.

"చంపేయ్‌నరసూ- ఇద్దర్నీ చంపెయ్!" అరిచాడు కపర్ది.

నరసింహం మానిటరింగ్ రూంలోకి వచ్చి ఫోన్ చేసాడు.

రెండు సార్లు రింగయ్యాక ఫోన్ రిసీవర్ తీసాడు రణధీర్.

"అహర్ గ్రామం" అన్నాడు రణధీర్.



"రాంగ్ నంబర్ కాదు గదా?"

"ఉహు పబ్లిక్ కాల్ ఆఫీస్."

"ఎవరు మాట్లాడేది?"

"రణధీర్."

"త్రిశూల్ మాట్లాడుతున్నా." కోడ్?"

"ఎక్స్ తొమ్మిది."

"జాగ్రత్తగా విను రణధీర్. ప్లాన్ మార్చాము. రవితేజ రంజిత్‌సింగ్ వేషంలో తిరుగుతున్నాడు తెలుసుగా?"

"ఆ - అతన్ని ఫాలో అవుతూనే వున్నా"

"అనుకున్నట్లతను మనకుపయోగ పడడు! అతను చాలా విషయాలు తెలుసుకున్నాడు! అతను బతికి వుండటం ప్రమాదకరం. ఖతం చెయ్యి."

"కొద్ది నిముషాలలో అతనిటు కేసి వస్తాడు."

"జాగ్రత్త- ఏమరపాటు పనికిరాదు అతని తెలివితేటల్ని సమర్ధతనీ తక్కువగా అంచనా వేయకు?'

"అలాగేసార్."

"పని అవగానే తెలియజెయ్యి."

తప్పకుండా సార్." ఫోన్ పెట్టేసిన శబ్దం వినిపించి తనూ ఫోన్ పెట్టేసాడు రణధీర్.

రణధీర్ రవితేజ కోసం కైలాస గిరి దుర్గం నుండి అహర్ వచ్చే రోడ్డు వారన కాపు కాసి నిలబడ్డాడు.

అరగంట వున్నా అతను కానరాకపోయే సరికి "రవితేజ నాకు టోకరా యిచ్చేసాడే!" అనుకుంటూ ముందుకు పరుగెత్తాడు. "దుర్గానికి వెళ్ళే రోడ్డు మీద నుండి ఎక్కడో మధ్యలో ఎత్తైన ప్రహరీ గోడ దూకి అడవిలోకి వెళ్ళి వుంటాడు. వీడికోసం యీ అడవిలో ఎక్కడని వెతకను" రణధీర్ మనసును విసుగు ఆవరించింది.

★ ★ ★

మేలి ముసుగు కప్పుకున్న రాజస్థానీ యువతి చక చక నడిచి కరాటే స్కూలులోకి వచ్చింది.

స్కూలు ఆవరణలో పాతిక మంది యువకులు శిక్షణ పొందుతున్నారు.

ఒక్కొక్కరికీ తల మీద శిరస్త్రాణం, ఛాతీ మీద వెదురు, తోలుతో చేసిన కవచం. పొత్తికడుపు నుంచి మోకాళ్ళ పై వరకు లోపల స్ప్రింగులతో కప్పిన మందపాటి తోలు కవచం. చేతుల మీద ముంజేతి వరకు తోలు తొడుగు- ప్రాక్టీసు సమయంలో గాయపడకుండా ఏర్పాటు చేయబడి వున్నాయి.

యువతి ఆవరణ దాటి లోపల గదిలో ఒక మూలన నుల్చుంది.

యువకులు వెదురుతో చేసిన కత్తులతో సాము చేయటం గమనిస్తూ వుందామె.

ఎదుటి వ్యక్తి తల కుడి మణికట్టు, కుడికాలు,గొంతు మీద కత్తి దెబ్బ తీయాలని ప్రయత్నిస్తున్నారు యువకులు. పాయింట్లు స్కోరు చేసుకుంటున్నారు.

ప్రధాన శిక్షక్ యువకుల మధ్య తిరుగుతూ యువకులకు కత్తి యుద్ధం నేర్పిస్తున్నాడు. మెరపు కంటే వేగంగా కదిలే శిక్షక్ మెలుకువ నేర్చాలనుకున్న యువకుని ముందు నిలబడి అతని ప్రత్యర్థి స్థానంలో నిలబడి విద్య నేర్పిస్తున్నాడు.

ఒకే ఒక ఖడ్గ చాలనంతో అతను మూడు పాయింట్లు స్కోరు చెయ్యటం గమనించింది యువతి.

దగ్గరైన ప్రధాన శిక్షక్ "ఏమ్మా ఏమయింది?" అని అడిగాడు యువతిని.

"ప్లూటో మనం అనుకున్న దానికంటే ఎక్కువ ప్రమాదకారి."

"రఘుఅతని స్నేహితులూ ప్లూటోకు బుద్ధి చెప్పలేక పోయారన్నమాట!"

"రఘు దవడ విరిగి ఆస్పత్రిలో జేరాడు. అతని అనుచరులు దెబ్బలతో మూలుగుతూ పడివున్నారు. మెరపుతో నయినా యుద్ధం చేయవచ్చు గాని ప్లూటోతో యుద్ధం చేయటం కష్టం అంటున్నారు వాళ్ళు."

"అతని కదలికలను గమనించారా?"

"ఆ- రేఖను తీసుకుని గురూజీ నానాసాహెబ్ యింట్లో దిగవిడిచాడు. అతనూ, భీం జగ్ నివాస్ హోటల్‌లో బస ఏర్పరచుకున్నారు.

రిటైర్డ్ ఎస్.పి. ప్రతాప్‌సింగ్ బంగళాకు వెళ్ళి వస్తుండగా రఘు అతనితో తారసపడి భంగపడ్డాడు ఇంతకు ముందే అతను కైలాసగిరి దుర్గంలోకి వెళ్ళాడు.''

''మంచిది. రణధీర్ సంగతేమిటి?''

''అతను బహు జాగ్రత్తగా మసలుకుంటున్నాడు.''

''రేఖ,భీంల కదలికలను గమనించండి. రఘు త్వరగా కోలుకునేలా అన్ని ఏర్పాట్లు చేయండి డబ్బుకు వెనుకాడవద్దు. పత్రికా విలేఖరి వేషంలో వచ్చిన రవితేజ సంగతి ముందు చూస్తాను. ఆ తర్వాత మిగిలిన వాళ్ళ సంగతి చూస్తాను. జాగ్రత్తగా ఉండండి!'' ముందుకు కదలి కత్తి సాము చేస్తున్న యువకుల మధ్య మెరుపులా తిరిగాడు ప్రధాన శిక్షక్.

పాతిక మంది మీద పాయింట్లు స్కోరు చేసి నవ్వుతూ శిరస్త్రాణం తీసేసాడు.

కైలాసగిరి దుర్గం గేటుదాటి కొండ దిగుతున్న రవి తీవ్రంగా ఆలోచించ సాగాడు.

''కపర్ది తీవ్రంగా అప్‌సెట్ అయ్యాడు! పగ బట్టిన నాగుపాము కాటు వేయక మానదు. ఈ పాటికే నన్ను ఖతం చెయ్యటానికి ఆర్డర్లు వెళ్ళివుంటాయి!''

కొండమీద నుండి దిగుతూ చుట్టూరా గమనించ సాగాడు రవి.

మెలికలు తిరిగిన రోడ్డు నుండి పైన దుర్గం గాని కింద అహర్‌గ్రామం గాని కనపడకుండా రోడ్డుపక్క గోడలు చుట్టూవున్న చెట్లు అడ్డంగా వున్నాయి.

''బందిపోటు మోహినికి ఉగ్రరిస్టు మోహినికి ఏమైనా సంబంధం వుందేమో తెలుసుకోవాలన్నా కపర్ది నా మెడకు వేస్తున్న ఉచ్చు తప్పించు కోవాలన్నా యీ కొండ మీద అడవిలోకి వెళ్ళడం ఉత్తమం!'' అనుకున్నదే తడవుగా ఎత్తైన గోడమీద బల్లిలా పాకిన రవి బూటుకాలితో గోడమీద ముళ్ళతీగలను నొక్కాడు ఒకదానికొకటి రాసుకుని స్పార్క్స్ వచ్చాయి.

''ఔరా కపర్దీ- ముళ్ళతీగలో కరెంట్ పంపావా! బూట్లలో రబ్బర్‌సోల్ వుండటం ఉపయోగిస్తున్నది.'' ముళ్ళ తీగ మీదుగా బూటుకాలు వేసి అడవిలోకి దూకాడు రవి.

కొండమీద అడవిలో పది నిముషాలు తిరిగాక కాలిబాట కనపడింది. కాలిబాట దుర్గం వైపుకు గాక రెండో వైపుకు వెళ్ళడం గమనించి దానిమీద నడువ సాగాడు రవి.

కొండ మీద సమతల ప్రదేశం వచ్చింది. ఏపుగా పెరిగిన మద్దిచెట్లు కింద కొండ రాళ్ళు అరుగులా పేర్చారు

చల్లటి కొండ గాలి రవిని తాకింది. ''నా వెంటరండి'' రాజస్థానీ యువతి మాటలువిని ఉలికిపడి చూసాడు.

మేలిముసుగు వేసుకున్న రాజస్థాని యువతి ముందుకు నడుస్తూ కనపడింది. పొడవాటి ఆ యువతి తలలో దంతపు పిన్ను మేలి ముసుగు నుండి మెరుస్తూ కనపడింది. ''నా ఆలోచనలలో పడి యీ యువతి రాకనే గమనించలేదుసుమా!'' యువతి వెంట నడచి వెళ్తూ అనుకున్నాడు రవి.

వెనుక ఎక్కడో ఎండు కొమ్మ విరిగిన శబ్దం వినపడి వెనుదిరిగాడు రవి.

అంతకు క్షణం ముందే రణధీర్ చెంగున దూకి చెట్టు చాటుకు వెళ్ళాడు!

చెట్ల కొమ్మలు దట్టంగా మూసి వేయడంతో పగలే చీకటిగా వుందా ప్రదేశం!

శిథిల శివాలయం ముందాగిందా యువతి. ''నేనిక్కడకు రావటం ప్రమాదకరం'' అందాయువతి.

''ఏం కావాలమ్మా నీకు?'' మర్యాదగా అడిగాడు రవి.

''మోహిని కోసం వెతుకుతున్నారు గదూ'' నెమ్మదిగా అడిగిందా అమ్మాయి.

క్షణం సందేహించాడు రవి ''అవును'' అన్నాడు.

''ఎందుకు?''

''మాట్లాడాలి.''

''మాట్లాడాలి! మాట్లాడటం ఎందుకు చంపివేయాలి.''

రవి మనసులో ఒక మూల అలారం మోగినట్లయింది. మోహిని దగ్గర్లో వుందని అనిపించిందతనికి.

''నేను హంతకుడను కాను!'' దృఢ స్వరంతో పలికాడు రవి.

''మోహినిని చూస్తే ఆమె ఎంత కిరాతకురాలో అర్థం అవుతుంది మీకు!''

''మోహిని ఎక్కడుంది?''

''ఇక్కడే వుంది!''

''ఇక్కడే అంటే ఉదయపూర్ లోనా?'' రవి రక్తం ఉరుకులు పరుగులతో



అమార్ బోఈ !

ఇది బెంగాలీలో ఆత్మకథ. ఎవరిది? మూన్ మూన్‌సేన్ రాసుకున్న ఆత్మకథ. విదేశాల్లో ఏ తార అయినా మహోన్నత స్థానంలో ఉన్నా, లేదా కెరీర్ వదులుకున్నా ఆత్మకథ రాసుకోవటం సహజం! మనదేశంలో ఈ సాంప్రదాయం ఉన్నట్లు లేదు. అటు బెంగాలీలోను, ఇటు హిందీలోనూ మూన్ మూన్‌సేన్ నెంబర్ వన్ తార కాదు. ఒక విధంగా 'సక్సెస్'కి చాలా దూరంగా ఉండిపోయిన తార అని చెప్పవచ్చు. ఆత్మకథ రాసుకోవాలనిపించిన వాళ్ళంతా రాసుకుంటే, ఇక ఆత్మకథలకి విలువ- గుర్తింపులేకపోవచ్చు. సరే, ఈ ఆత్మకథ చాలా సిన్సియర్‌గా రాసుకుందా అన్న సందేహం కొందరికి రావచ్చు! రోమూ సిప్పి, ఇమ్రాన్ ఖాన్‌తో రొమాన్స్ గురించి ఈ ఆత్మకథలో ఉందా? ఎవరెవరిని ప్రేమించింది? ఇంకెంత మందిని ఊరించింది? ఎవరెవరికి ముద్దులిచ్చింది? ఇవన్నీ మీరు ఒక తార ఆత్మకథలో ఎదురు చూడ్డం భావ్యమా సార్! మూన్ మూన్ రచయిత్రి అయిపోయింది - ఇందుకు మనమంతా సంతోషించాలి. ఏమైన మూన్ మూన్ 'అమార్ బోఈ' (నా పుస్తకం!) కొందరు తారలకు ఇన్‌స్పిరేషన్ కావచ్చేమో!

- యస్.బి.ఆర్.

వర్ధమానతార కృత్తిక దేశాయ్



ఈ నటి బునియాద్ ప్రసార రోజుల్లో మంచి గుర్తింపు పొందింది. కొంత కాలం తెరకు దూరంగా ఉన్న కృత్తిక చిన్న తెర సీరియల్స్‌లో ఇపుడు బిజీ నటిగా ఉంది. బునియాద్ దర్శకుడు రమేష్‌సిప్పి తాజా సీరియల్‌లో కృత్తిక ఓ ముఖ్య పాత్రను పోషించ బోతున్నట్లు తెలుస్తోంది. నూట నాలుగు ఎపిసోడ్స్‌గా తయారౌతున్న ఈ సీరియల్ పేరు "పరివర్తన్". చిన్న తెర హేమాహేమీలు పాల్గొంటున్న "పరివర్తన్" లోని పాత్ర తన నట జీవితాన్ని మరో మలుపు తిప్పుతుందని గాఢంగా విశ్వసిస్తోంది కృత్తికా దేశాయ్. గుజరాతీ సీరియల్ "హరజీత్" లో గుర్తింపు కలిగే పాత్రను చేస్తున్న ఈ నటి హరీష్ భీమాని తాజా సీరియల్ "గ్రహణ్"లో అమాయక పల్లెటూరి యువతిగా నటిస్తోంది. కొన్ని హిందీ చిత్రాలలో కూడా కృత్తికకు అవకాశాలు ఇపుడిపుడే వస్తున్నాయి.

–వి.గణపతిరావు

ప్రవహిస్తూ ఉత్తేజితుడవ సాగాడు.

"కైలాసగిరి కొండ మీద అడవిలో విష్ణు ఆలయం దగ్గర ఒక భూగృహం వుంది. మూలవిరాట్టు పక్కనే లోపలకు వెళ్ళే దారివుంది! దారిని కప్పుతూ చెక్క, చెక్క మీద పూలూ పళ్ళూ వుంటాయి.

రేపు ఉదయం ఎనిమిదింటికి అక్కడకు రా- మోహిని భూ గృహంలో ఒంటరిగా వుంటుంది."

"నిజం? నీకెలా తెలుసు?"

"నాకు తెలుసంతే! ఎలా తెలుసు అన్నది అనవసరం మోహిని భూగృహంలో వుంటుంది."

"నా కెందుకు చెబుతున్నావీ సంగతి?"

"ఇన్నాళ్ళు బందీగా వున్నాను. స్వేచ్ఛా వాయువులు పీల్చుకోవాలని ఆతురతగా వున్నాను."

మోహినీతాండవం

"ఎవరు బంధించారు?"

"అదంతా యిప్పుడనవసరం!"

"నేను మోహిని కోసం వెతుకుతున్నానని నీ కెవరు చెప్పారు?"

కాలయాపన చెయ్యవద్దు- మోహిని మనుష్యులన్ని చోట్లా వున్నారు. రేపుదయం ఎనిమిదింటికి భూ గృహంలో మోహినిని హతమార్చు?" వడివడిగా అడుగులు వేస్తూ నడచి వెళ్ళింది యువతి.

* * * * * *

యాభై అడుగుల దూరంలో చెట్టు చాటున నిలబడి రవి కొండ దిగి వెళ్ళటం గమనించిన రణధీర్ చెవి నుండి లాంగ్‌రేంజ్ పారాబోలిక్ మైక్ తీసాడు.

రవికి ఆ యువతికి మధ్య జరిగిన సంభాషణ మొత్తం విన్నాడతను!

అతనికళ్ళు ఆశతోను ఆనందంతోనూ మిల మిల మెరిసాయి. వెతుక బోయిన తీగ కాళ్ళకు తగిలిందని- మోహిని ఆచూకీ కోసం ఎంతో ప్రయత్నం చేసాడు- ప్రయత్నమంతా నిష్ఫలమైందింత వరకూ.

ఇప్పుడు అప్రయత్నంగా మోహిని రహస్యం తెలిసింది. ఈ విషయం తెలిస్తే త్రిశూల్ ఎంత సంతోషిస్తాడో?

ముందుగా చెప్పటం ఎందుకు? రేపు మోహినిని ఏకంగా ఖతం చేసి అనక విషయాన్ని త్రిశూల్‌కు తెలిపితే ఎంతో సంతోషించి కోరిన నజరానా యిస్తాడు.

ఫీల్డ్ నుండి శాశ్వతంగా విరమించుకుని జీవితమంతా హాయిగా నిష్పూచీగా బతుకవచ్చు.

మరి రవితేజనేం చేయాలి? రవితేజ విషయం తర్వాత - ముందు మోహిని విషయం చూడాలి. అందమైన యీ రాజస్థానీ యువతికి మోహిని విషయం బాగా తెలిసినట్లుంది. చెవిలోని శబ్దగ్రహణ యంత్రాన్ని చిన్న స్టీలు పెట్టెలో అమర్చి పెట్టెను ప్యాంట్ జేబులో వేసుకున్నాడు రణధీర్.

కొండదారిన నడచి వెళుతున్న యువతి వెనుక చెట్లచాటు చేసుకుని వెంబడించి వెళ్ళసాగాడు!

పొడవాటి యువతి ముందు నడిచి వెళుతుంటే వెనుకనుండి ఆమె అందాన్ని ఆస్వాదిస్తూ వెంబడించసాగాడు

రణధీర్.

చల్లని కొండగాలి, పూల పరిమళాన్ని నింపుకుని వంటికి గంధం రాస్తున్నట్టు అనుభూతిని కల్గించింది.

"కుహూ"మని కూస్తున్న కోయిల కూజితం అందుకు ప్రతిగా కోరస్‌గా యితర పక్షుల కలస్వనాలు, ఎండవేడి తగులకుండా లేత ఆకుపచ్చ పరదా కట్టినట్టు కొత్త చిగుళ్ళతో ఆకశంలో అల్లిబిల్లిగా అల్లుకున్న చెట్ల కొమ్మలు, పవళించటానికి మెత్తని పాన్పు వేసానుసుమా అన్నట్టు నేలమీద పరచుకున్న పండుటాకులు, అందమైన యువతి తలలో పాపిటలా కాలి దారి-ఎంతో కాలంగా రణధీర్ మనసులో అణగారివున్న మధుర భావనలు ఒక్కసారిగా పైకుబికాయి.

అడవి నిర్మానుష్యంగా వుంది. ఆ అమ్మాయి నడుస్తూనే వుంది. కొండదిగి అహర్ గ్రామంలో అడుగెట్టిందా అమ్మాయి. తలలోని దంతపు పిన్ను మేలి ముసుగునుండి మెరుస్తూ కనపడింది.

దూరం నుండి వెంబడిస్తున్న రణధీర్ ఉలికిపడ్డాడు - యాత్రికులకోసం ఏర్పాటు చేసిన టీ స్టాల్‌లోకి వెళ్ళిందా యువతి

క్షణం ఆలోచించాడు రణధీర్.

"ఈ అమ్మాయి హోటల్‌లో పని చేస్తుందేమో? ఛీ! ఎంత తక్కువగా అంచనా వేస్తున్నాను. ఇంత అందమైన అమ్మాయి హోటల్‌లో పనిచేయడమా? బహుశా యీ హోటల్ వోనరేమో? ఏమైనా లోపలకు వెళ్తాను" టీ స్టాల్‌లోకి వెళ్ళాడు రణధీర్.

టూరిస్టులకోసం కాకపోతే అంతకు గ్రామంలో అంత పెద్ద టీ స్టాల్ వుండాల్సిన అవసరంలేదు. టీ స్టాల్ లోపల చీకటిగా వుండడంతో ఆమెను గుర్తుపట్టటానికి రణధీర్‌కు కొన్ని క్షణాలు పట్టింది.

టీ స్టాల్ వెనుకనున్న బల్లముందు కూర్చుని తదేకంగా గోడవంక చూస్తున్నదా యువతి.

చకచక అడుగులు వేస్తూ ఆమెను సమీపించాడు రణధీర్.

డెంటల్ హెల్త్ క్విజ్ - (14)

1. "డ్రై సాకెట్" అంటే-
(ఎ) పంటి కుదురు ఎండిపోవడం (బి) పంటి కుదురు వ్యాధిగ్రస్తమయి నొప్పిపుట్టడం (సి) పన్ను వూడిపోడం.
2. నోరు ఎండిపోడానికి మరో కారణం కావచ్చు.
(ఎ) డయాబిటిస్ (బి) బ్లడ్ ప్రెషర్ (సి) తలనొప్పి.
3. గర్భిణి సమయంలో వచ్చే "ప్రెగ్నెన్సి జింజివయిటిస్" అనే జిగురువ్యాధి వచ్చే స్త్రీల శాతం.
(ఎ) 35-50 శాతం (బి) 10-20 శాతం (సి) 60-80 శాతం.
4. "పెరియో దాంటో సిస్" అనే వ్యాధిలో -
(ఎ) చిగుళ్ళు వాస్తాయి (బి) పళ్ళు కదిలి- దూరం జరుగుతాయి (సి) చిగుళ్ళ నుంచి రక్తం కారుతుంది.
5. దవుడ ఎముకల్లో "ఆస్టియో మెలయిటిస్" కనుగొనడానికి యిదికూడా ఒక వ్యాధి లక్షణమే!
(ఎ) పంటి కుదురు నుండి, పంటి మెడభాగం నుండి విపరీతంగా చీము రావడం (బి) పన్ను పుచ్చిపోవడం (సి) చిగుళ్ళు వ్యాధిగ్రస్తం కావడం.
6. చర్మం మీద- నోటిలోను వచ్చే ఒకేవిధమైన వ్యాధులు.
(ఎ) "లైకన్ ప్లానస్"- "పెంఫిగస్ వల్గారిస్"(బి) "ఎరియా మల్టీ ఫార్మే"- "నేలి" (సి) "ల్యూపస్ ఎరిథిమేటిజస్"- "స్క్లీరో డెర్మా"
7. "బ్రక్సిజం" (నిద్రలో పళ్ళు కొరికేవారు) ఉన్నవాళ్ళు ఈ క్లిప్పులు వాడాలి.
(ఎ) "హలి"- రకం క్లిప్పులు (బి) ఫుల్ అక్యూజల్ స్ప్లింట్ (సి) డబుల్ ఫుల్ అక్యూజల్ స్ప్లింట్.
8. పన్ను తట్టడం (పెర్కషన్) ద్వారా తెలుసుకోదగ్గ విషయం.
(ఎ) పెరియోడాంటల్ పొర వ్యాధిగ్రస్తం కావడం (బి) విప్పు పన్ను (సి) చిగురువాపు వ్యాధి.
9. 'ఇంప్లాంట్ డెంచర్స్' (కట్టుడు పళ్ళు) యీ పరిస్థితుల్లో చేయడం సాధ్యంకాదు.
(ఎ) శరీర వ్యాధులు ఉన్నప్పుడు (బి) దవుడ ఎముక సరిపడినంత లేనప్పుడు (సి) ఈ వైద్యంపై అవగాహన లేనప్పుడు.
10. "రేడియేషన్ థెరపి" తీసుకొనేవారు, "ఆస్టియో రేడియో నెక్రోసిస్" "రేడియేషన్ నెక్రోసిస్ కోరీస్" అనే వ్యాధులు రాకుండా జాగ్రత్తపడడానికి, ఆ ప్రాంతంలో -
(ఎ) పళ్ళు తీయించుకోవాలి (బి) పళ్ళు తీయించుకోకూడదు (సి) గమ్ పెయింట్లు వాడాలి.

జవాబులు:-

1.	(బి)	6.	ఎ-బి-సి
2.	(ఎ)	7.	ఎ-బి-సి
3.	(ఎ)	8.	ఎ
4.	(బి)	9.	ఎ-బి-సి
5.	(ఎ)	10.	ఎ

-డా. కె.ఎల్.వి. ప్రసాద్

దక్షిణాఫ్రికాలో సంజీవని మూలిక!

"ఏదేశమేగినా, ఎందు కాలిడినా, పొగడరా నీ తల్లి భూమి భారతిని!" అని ఎలుగెత్తి చాటాడు రాయప్రోలు. భారత జాతీయుడు, దక్షిణాఫ్రికా దేశస్థుడు శ్రీ రోషన్‌నాయుడు ప్రస్తుతం అంతకన్నా ఘనమైన కర్తవ్యాన్నే నిర్వహిస్తున్నారు. డర్బాన్‌లోని ఒక బ్యాంకులో క్లర్కుగా పని చేస్తున్న శ్రీ నాయుడు "సంజీవని" మూలిక గురించి పరిశోధనలు జరుపుతూ అక్కడి ప్రజానీకాన్ని విశేషంగా ఆకట్టుకుంటున్నారు. సంజీవని అనేది ఒక పౌరాణిక మూలిక. లంకలో రావణాసురునితో జరిగిన భీకర పోరాటంలో గాయపడిన లక్ష్మణుని స్పృహ తెప్పించేందుకుగాను వీరాంజనేయుడు సంజీవని పర్వతాన్ని సమూలంగా ఎత్తుకుని వచ్చినట్లు రామాయణంలో ఉంది. అయితే- ఈ మూలిక కేవలం హిమాలయాల్లోనే ఉంటుందని ఒక నమ్మకం. కాని- ఈ మూలిక దక్షిణాఫ్రికాలో సయితం తప్పక లభ్యం కాగలదని శ్రీ నాయుడు పరిశోధనం ద్వారా తెల్పారు.

స్థానిక జులూ పురాణం ఒకటి పూర్తిగా రామాయణాన్ని పోలి ఉండటం, సంజీవని వంటి మూలిక దానిలో ప్రస్తావనకు రావడం, రామాయణంలో ఉన్న పురాణ పురుషులతో దక్షిణాఫ్రికా పురాణ పురుషులకు పోలికలుండటాన్ని శ్రీ నాయుడు బలమైన ఆధారాలుగా చూపుతున్నారు. అంతకన్నా ముఖ్యమైన విషయం కూడా మరొకటి ఉంది. భారత దేశానికి చెందిన 'చమురు కాకి' వంటి పక్షి ఒకటి దక్షిణాఫ్రికాలో కూడా ఉంది. ఆ పక్షిని జులూలో 'ఉఫూక్టి' అంటారు. భారత దేశంలో చమురు కాకిలాగే ఉఫూక్టి పక్షి కూడా తన పిల్లల పరిరక్షణ కోసం

'సంజీవని'ని ఉపయోగిస్తుందన్న అంశాన్ని సయితం శ్రీ నాయుడు వెలుగులోకి తీసుకురావడం ద్వారా తన వాదానికి మరింత బలాన్ని చేకూర్చుకున్నారు.

— ఎస్. భూమారెడ్డి

గోడమీద సాలె పురుగు విషతుల్యమైన జిగురు పదార్థంతో సన్నని జలతారు తీగల గూడు అల్లుతున్నది. అత్యంత లాఘవంగా అవి క్రాంతంగా సాలెగూడు అల్లి-అల్లిన గూటిని విస్తరిస్తూనే వుంది. చిన్న పురుగు రయ్యమనివచ్చి గూట్లో వాలి- తప్పించుకు వెళదామని తెగ గుంజాకోసాగింది!

ఊహు! ఎంత ప్రయత్నిస్తే అంతగా విషపు దారాలు చుట్టుకుని ఉక్కిరి బిక్కిరి అవసాగింది. సాలెపురుగు క్షణం నిశ్శబ్దంగా వుండి వలలో చిక్కిన పురుగును పరికించి చూచింది. రెండంగల్లో పురుగును సమీపించి పొడవాటి చేతులను చాచి పురుగును పట్టుకుని గుటుక్కున మింగి కిమ్మనకుండా వుండి పోయింది.

పురుగుని తిని భుక్తాయాసంతో మెదలకుండా వున్న సాలె పురుగును బల్లి గుటుక్కున మింగి కదలి వెళ్ళిపోయింది!

తల తిప్పి ఎదురుగా వున్న రణధీర్‌ను చూచిందా యువతి.

తెలిమబ్బు కమ్ముకున్న చంద్ర

మోహినీతాండవం

బింబంలా మేలి ముసుగు కప్పుకున్న యువతి ముఖం కనపడింది.

"ఇంగ్లీషు వచ్చా" ఇంగ్లీషులో అడిగాడు రణధీర్.

"ఊహు" అందా యువతి.

"హిందీ?" హిందీలో అడిగాడు.

"ఊహు" అంది.

"రాజస్థానీలో మాట్లాడుతాలే" అన్నాడు రణధీర్.

తలూపింది.

"అందమైన ప్రదేశాలు చూద్దామని బయల్దేరాను. ఉదయపూర్‌ను ప్రాచ్య దేశాల వెనిస్ అంటారని విన్నాను. కట్టడాల అందం, ప్రకృతి అందం నన్ను ముగ్ధుడిని చేసింది. కైలాసగిరి దుర్గం చూద్దామని బయల్దేరాను. కాని ఉదయపూర్‌లో చూచిన వాటన్నిటికంటే అందమైన వస్తువు కనపడ్డప్పుడు ముందుకెలా కదుల్తాను?"

యువతి ముఖంలో చిరునవ్వు అతని మనసులో మిగిలివున్న ఆ కాస్త సందేహాన్ని తొలగించి వేసింది.

"నీ అందం కనికట్టు విద్యలా నన్ను ముగ్ధుడిని చేసింది. అందుకే అపరిచితురాలవని సందేహించకుండా నీ సముఖానికి వచ్చాను.

ఇప్పుడు చౌరవ 'చూపలేకపోతే తర్వాత జీవితమంతా విచారించాల్సి వస్తుందిసుమా అనిపించింది."

"బస్తీబాబులు బహు చక్కగా మాట్లాడారు"

"మాది బొంబాయి. నా పేరు ముఖేష్."

"నమస్తే ముఖేష్‌జీ."

"సామాసాలు బిస్కట్లు వున్నాయి - తిందామా?"

తలూపింది యువతి.

"దో ప్లేట్ సామూసా, దో ప్లేట్ బిస్కట్ లావ్" ఆర్డరిచ్చాడు.

బాయ్ ప్లేట్లు తెచ్చి బల్లమీదుంచాడు.

సామూసా చేతిలోకి తీసుకుని బహు సుతారంగా ఒక మూల చిన్న ముక్క కొరికి నెమ్మదిగా తినసాగింది. (ఇంకా వుంది)

ఎంత అన్యాయం?



"ఎంత అన్యాయం! ఎంత అన్యాయం!" అన్నారు అల్లు రామలింగయ్య.

తెల్లబోయాను. "ఏమిటండీ?"

ఆయన చేతిలోని పాత డైరీలో ఒక నలిగిన బిల్లు కనిపించింది. 1935 నవంబర్‌లో, పాలకొల్లులోని ఏదో కిరాణా కొట్టు బిల్లు అది. అందులో సరకుల ధరలు ఇలా ఉన్నాయి.

	అప్పటిధర రూ.అ.పై	
1. ధనియాలు 2సేర్లు (ఇప్పటి 1న్నర కేజీ)	0-3-0	(ఇప్పుడు18పైసలు)
2. నెయ్యి 2న్నర సేర్లు	0-11-6	(0-75పైసలు)
3. మినపపప్పు 1సేరు	0-3-0	(0-18పైసలు)
4. బియ్యం 25సేర్లు	3-10-0	(రు. 43.60)
5. అగ్గిపెట్టెలు 1డజన్	0-2-9	(0-17పైసలు)
6. బార్‌సోప్ 1	0-2-0	(0-12పైసలు)
7. మైసూర్‌శాండల్‌సోప్1	0-4-6	(0-30పైసలు)
8. ఎక్కలు 2న్నరసేర్లు	0-9-0	(0-56పైసలు)
9. పంచదార 1వీసె	0-6-7	(0-54పైసలు)
10. సెనగపప్పు 2సేర్లు	0-4-0	(0-25పైసలు)

"అప్పటికీ ఇప్పటికీ ధరలు ఎంతగా పెరిగాయి! ఎంత అన్యాయం!" అంటూ అల్లు రామలింగయ్య తెరచిన నోరు మూయకుండా అలాగే వుండిపోయారు కొన్ని నిమిషాలపాటు.

జి.వి.జి

తన అందమే తన శత్రువు

టి.పి. కులశేఖర్

రోడ్డు మీద ఎడతెరిపి లేకుండా పోతోన్న వాహనాల రొద ఓ ప్రక్క, మరో ప్రక్క రైళ్ళ శబ్దాలు- చిరాగ్గానే వుంది వాతావరణం.

బస్సు కోసం ఎదురు చూస్తున్నాను-

గంట కావస్తోంది- బస్సు రాలేదు.

ఎవరో స్త్రీ ఇందాకట్నుంచి గమనిస్తోంది నన్ను-

ఎవరామె-?

తలమీంచి చీరకొంగు కప్పుకొని వుంది ముఖారవిందం అస్పష్టంగా కనిపిస్తోంది.

ఎప్పుడో చూసినట్టు గుర్తు. "ఎప్పుడు-? ఎక్కడ-?" ప్రశ్నలకి సమాధానం దొరకడానికి ఆమె తన ముఖాన్ని దాచేస్తోంది.

ఆమె కళ్ళు మాత్రం చాలా స్పష్టంగా మిరుమిట్లు గొలిపే కాంతితో మెరుస్తున్నాయి- ఎప్పుడో చూసిన కళ్ళు- ఎంతో పరిచయమున్న కళ్ళు. జన్మాంతర పరిచయమా?

"ఛ.... ఛ కాదు. ఈ జన్మలోనే- ఎక్కడ చూసాను?" ఆలోచనలతో సతమతమైపోతూ ఆమె వైపే చూస్తున్నాను... కన్నార్పకుండా.. ఆమె ముసుగు తొలగిస్తుందేమో! గుర్తుపట్టవచ్చని-

ఆమె తలమీద ముసుగు తీసి రుమాలుతో ముఖం తుడుచుకొని మళ్ళా కొంగు కప్పుసుకుంది.

అప్పుడు స్పష్టంగా చూసాను-

"మీరా"

ఆశ్చర్యమనిపించింది. "తనిక్కడ ఒక్కర్తే ఎలా...?" చుట్టూ చూసాను ఆమె తాలూకు మనుషులెవరైనా వచ్చారేమోనని... ఎవరూ లేరు-

బస్సు వచ్చింది-

ఆమెతో మాట్లాడాలనుకొని అప్రయత్నంగానే బస్సెక్కేసాను-

బస్సు నెమ్మదిగా కదిలింది.

కిటికీ లోంచి తల బయటకు పెట్టి చూసాను.

ఆమె నా వైపు చూసింది- "తను నన్ను గుర్తుపట్టిందన్న మాట"

బస్సు స్పీడందుకుంది- మస్తిష్కం ఆలోచనా స్రవంతికి ఆనకట్ట వేస్తూ... గతంలోకి తొంగి చూసింది-!

* * * * * *

గోవిందరాజులు దగ్గర చుట్టం.

అమ్మా నాన్నల బలవంతం మీద, నాకు గోవిందరాజుల మీదుండే అభిమానం వల్ల... వాళ్ళ చెల్లి పెళ్ళికని రామతీర్థం వెళ్ళాను. గోవిందరాజులు బస్సు దగ్గరకు వచ్చి మరీ దగ్గరుండి ఇంటికి తీసుకెళ్ళాడు-

చుట్టరికమనే గాని ఎప్పుడూ గోవింద



రాజు ఇంటికి వెళ్ళలేదు నేను. అదే మొదటిసారి. తను మాత్రం వైజాగ్‌లో పని వున్నప్పుడల్లా వచ్చి మా యింట్లో రెండ్రోజులుండి వెళ్తూంటాడు.

"చాలా రోజులైందిరా నిన్ను చూసి..." నడుస్తూ అన్నాడు గోవిందరాజులు.

"అవును. నువ్వీమధ్య వైజాగ్ రాలేదు."

"నేను రాలేదు సరే, నువ్వు ఒక్కసారైనా మా వూరు వచ్చేవా?"

"ఇప్పుడు వచ్చేను కదరా..." నవ్వుతూ అన్నాను.

"చాల్లే! చెల్లి పెళ్ళికి అమ్మ నాన్న కూడా వస్తారనుకున్నాను. నువ్వు ఒక్కడివే వచ్చేవు...." అన్నాడు.

"నీకు తెలీని విషయం కాదు కదరా! నాన్నగార్కి ఆఫీసు పని. అమ్మ నాన్నగార్కి వెనకాలే వుండాలి. నేను రెండ్రోజులు లీవ్ పెట్టి వచ్చేను. నేను కూడా రాకపోతే నువ్వు చిన్నబుచ్చుకుంటావని...."

"థాంక్స్! నా మీదుండే అభిమానం అలాంటిదిరా నీకు..."

నిజమే. గోవిందరాజులు చుట్టమైనా... ఫ్రెండ్‌లా మూవ్ అవుతాడు.

యిల్లు చేరాం.

"అమ్మా! ఎవరొచ్చేరో చూడు... బయట నుంచే అరిచేడు గోవిందరాజులు.

"వస్తున్నానుండరా రాజూ! ఎవరొచ్చేరు...?" అంటూ వర్ధనమ్మ గారు బయటకొచ్చేరు.

"నమస్కారం పెద్దమ్మ గారూ! బాగున్నారా?" అడిగేను. ఆమె వరసకి పెద్దమ్మ అవుతారు నాకు.

"బావున్నాను బాబు! అమ్మా నాన్న రాలేదా? కులాసాగా వున్నారా?"

"రాలేదండి. నేను ఒక్కడ్నే వచ్చేను."

"రాజూ! శ్రీకాంత్‌ని లోపలికి తీసుకెళ్ళి... కాఫీ, టిఫిన్ ఏర్పాటు చెయ్యి..."

అంటూ ఆమె వెళ్ళిపోయారు-

"రారా," అంటూ గోవిందరాజులు లోపలికి తీసుకెళ్ళాడు.

పెళ్ళికి రావల్సిన చుట్టాలందరూ ఇంచుమించు వచ్చేసారప్పటికే. మర్నాడే పెళ్ళి. ఇల్లంతా.... బంధు వర్గంతో ... కళ

కళలాడి పోతోంది.

అందరి మధ్యా ఎలా వుండాలి? సిగ్గు వేసింది– పరిచయస్థులైతే పర్వాలేదు.

కానీ ముక్కూ, మొహం తెలీని వాళ్ళ మధ్య.... కొంచెం యిబ్బంది ఫీలయ్యాను.

"నాకు తెల్సురా నువ్వు యిలాటి ప్రదేశంలో వుండలేవని నీకు స్పెషల్‌గా మేడ మీద రూమ్ వుంచేను..." అన్నాడు గోవిందరాజులు–

"హమ్మయ్య, థాంక్స్‌రా" అంటూ వాడితో పాటు మేడ మీద గదిలోకి వెళ్ళాను.

"ఇదే నీ రూమ్" అంటూ రూమ్ తలుపులు తీసాడు.

లోపలికి వెళ్ళి సూట్ కేస్ తెరిచి లుంగీ తువ్వాలు తీసుకొని.... బట్టలు మార్చుకున్నాను.

ఇప్పుడే వస్తాను అని వెళ్ళి కాఫీ టిఫిన్‌తో తిరిగి వచ్చేడు గోవిందరాజులు.

కాఫీ, టిఫిన్ పూర్తి చేసుకొని... విశ్రాంతికి ఉపక్రమించేను.

"ఒరే నాకు బోలెడు పనుంది. సాయంత్రం కలుస్తాను. నీకు ఏమవసరమైనా క్రింద అమ్మకి కబురు పెట్టు, మొహమాట పడకు" అంటూ గోవిందరాజులు వెళ్ళిపోయేడు.

బెడ్ షీట్.... దులిపి వేసుకొని, బెడ్ మీద పడుకున్నాను–

★ ★ ★ ★ ★ ★

ప్రయాణపు బడలిక వల్ల నిద్ర బాగా పట్టేసింది.


గోవిందరాజలు వచ్చి లేపితేనే గాని తెలివి రాలేదు–

'టీ' పట్టుకొని వచ్చి లేపేడు గోవిందరాజులు. టీ తాగేసి, ముఖం కడుక్కొని అలా వూరు చూద్దామని బయల్దేరుదామనుకున్నాను.


గోవిందరాజులతో చెప్పాను– "ఎలాగూ రెండ్రోజు లుంటావు కదా! ఎల్లుండి చూపిస్తానులే" అన్నాడు

'సరే' అని ముఖం కడుక్కొని, పౌడర్ రాసుకుని... నీట్‌గా తయారయి గోవిందరాజులు చెల్లెలు నీరజని పలకరించడానికని వెళ్ళేను–

ఆమె క్రింద గదిలో వుంది.



అనేక కోట్ల విలువ గల గ్రూప్ కంపెనీ నిర్మించగల కర్మాగారం ఎలాంటిది ?



108 కోట్ల రూపాయల ఈక్విటీ షేర్ ఇష్యూ

ఆంధ్ర ప్రదేశ్ [illegible]

పెట్టుబడిదారులు ప్రాస్పెక్టస్‌లోని వివరాలను చదివి పెట్టుబడి నిర్ణయాలను తీసుకోవాలని కోరుతున్నాం

గ్యాస్ ఆధారంగా పనిచేసే యూరియ కర్మాగారం.

త్వరలోనే, గ్యాస్ ఆధారంగా పనిచేసే నాగార్జున వారి యూరియా కర్మాగారం ఉత్పత్తిని ప్రారంభించబోతోంది. అది సంవత్సరానికి ఉత్పత్తి చేసేది 5 లక్షల టన్నుల యూరియా. దానిలో ఎక్కువ భాగం ఆంధ్రప్రదేశ్‌లోనే వినియోగమవుతుంది. ఆంధ్రప్రదేశ్‌లోనే సంవత్సరానికి 16 లక్షల టన్నుల యూరియా కావాల్సి ఉంది.
ఆంధ్ర రాష్ట్రంలోనే నానాటికీ పెరుగుతున్న అవసరాలను ఆదుకోవడానికి 14.5 లక్షల టన్నుల మేర బయటినుండే వస్తోంది.

ఈ కర్మాగారంతో కలిసి నాగార్జున గ్రూప్ ఆస్తుల విలువ 1000 కోట్లకు పైబడుతుంది. పెట్టుబడిదారులకు సమర్పిస్తోంది నాగార్జున ఒక ఆసక్తికరమైన అవకాశం నాగార్జున ధన సాగర్. పెట్టుబడి పెట్టి సౌభాగ్య సంపదలను పంచుకోమని ఆహ్వానిస్తోంది మీ కంపెనీ.



NFCL నాగార్జున ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్.


ఇష్యూకి ముఖ్యమైన సంస్థలు :

SBI Capital Markets Ltd.
Bombay

CANBANK FINANCIAL SERVICES LTD.
Hyderabad

Indbank Merchant Banking Services Ltd.
Madras

J.M. Financial & Investment Consultancy Services Ltd.
Merchant Banking Division
Bombay



నాగార్జునలో పెట్టుబడి పెట్టండి

NAG P 28 2334 Ti

గది దగ్గర కెళ్ళేను. చుట్టూ ఆడవాళ్ళందరూ ఉన్నారు. మధ్యలో నీరజ వుంది. గదిలోకి వెళ్ళకుండా గుమ్మం దగ్గర నుంచే లోపలికి చూసేను.–

అమెను ముస్తాబు చేస్తున్నారు అమ్మలక్కలందరూ. వర్ధనమ్మగారు నన్ను చూసారు–

"రావోయ్ శ్రీకాంత్" పిలిచేరు–

లోపలికి వెళ్ళేను–

"ఏమ్మా నీరజా, బావున్నావా?" పలకరించేను–

"బాగున్నా నన్నయ్యా" తలదించుకొనే సిగ్గుతో నవ్వుతూ చెప్పింది–

"ఏవండీ వర్ధనమ్మగారూ! ఎవరండీ ఈ కుర్రాడు?" ఎవరో ఒకామె అడిగింది.

"మా చుట్టాల కుర్రాడు బ్యాంక్‌లో పన్చేస్తున్నాడు..."

పెళ్ళికూతురులా సిగ్గుతో తల వంచుకొని నిల్చున్న నేను తలెత్తి చూసాను–

నేను తప్ప అక్కడందరూ ఆడవాళ్ళే...

సిగ్గు వేసింది– "వస్తానండీ" అంటూ బయటకి వచ్చేస్తూంటే–

ఒకామె ఎదురు పడింది–

ఆమె అప్పుడే లోపలికి వస్తోంది–

"అప్సరసా?" ఆ క్షణంలో అనుమానం వేసింది–

ఆమె కళ్ళలోకి చూసాను–

చెప్పలేని ఆకర్షణ. ఆమె పల్చగా వుంది... గద్దిలో కూర్చొని లేస్తే వంగిన

తన అందమే తన శత్రువు

గ్గడ్డి త్వరితంగా లేచి నిలబడుతుందా...?" అన్నట్టు–

చాలా అందగత్తె. మన్మధుని విల్లులాగ వంగుతుంది–

బంగారం వన్నె కన్నా ఎక్కువే.

ఆకుపచ్చ రంగు సాఫ్ట్ కాటన్ శారీ ఆమె కట్టుకోవడం వల్ల ఆమెకా అందం వచ్చిందా? లేక ఆమె కట్టుకోవడం వల్ల ఆ చీరకి అందం వచ్చిందా? ఆశ్చర్యం అనుమానం ఏకకాలంలో కలిగేయి ఆమె నా వైపు ఒక్కసారి చూసి తల దించుకొని లోపలికి వెళ్ళిపోయింది.

"రావే మీరా! ఇంత లేటేంటి...?"

బయటకు వచ్చేస్తున్న నా చెవిన పడ్డాయి ఆ మాటలు.

అంటే–? ఆమె పేరు "మీరా"–

వండర్‌ఫుల్ నేమ్! అందరూ దేవుడిపేర్లో, దేవతల పేర్లో పెట్టుకుంటారు. కానీ దేవుడ్ని స్మరించిన వాళ్ళ పేర్లు విస్మరిస్తారు. అతి కొద్ది మందికి మాత్రమే వాళ్ళు గుర్తుంటారు. ఆ మహానుభావుల పేర్లు పెట్టుకొని వాళ్ళు కూడా వాళ్ళంత గొప్పవాళ్ళు కావాలని కోరుకుంటారు.

నేను మెచ్చిన, నాకు యిష్టమైన పేరు 'మీరా'.

కొందరికి కొందర్ని చూడగానే వాళ్ళ మీద 'గుడ్ ఇంప్రెషన్' కలుగుతుంది.

కొందరికి కొందరి పేర్లు తెలియగానే ఆ పేర్లో ఉండే విశేషాన్ని బట్టి కూడా వాళ్ళని చూడాలనిపిస్తుంది.

ఆమెను చూడగానే – ఏదో భావన కలిగింది.

ఆమె పేరు 'మీరా' అని తెలియగానే– ఆమెను మళ్ళీ మళ్ళీ చూడాలని ఆమెతో మాట్లాడాలని..... ఆమెతో కలిసి కొన్ని మధుర క్షణాలు గడపాలని...." ఇలా ఎన్నో ఎన్నెన్నో ఆశలు చిగురించేయి.

ఆమె గురించి నేను యింతగా ఆలోచిస్తున్నాను–

"ఆమె నా గురించి ఆలోచిస్తోందా–?"

* * * * * *

పెళ్లి ముహూర్తం దగ్గర పడింది.

ఆరు బయట పందిరి వేసారు. రాత్రి కావటం వల్ల పందిరి చుట్టూ ట్యూబ్ లైట్స్ పెట్టించేరు.

పెళ్లి పందిరి కళకళ లాడుతోంది.

సెంటు వాసనలు గుప్పు మంటున్నాయి.

అమ్మలక్కల జడల్లో పుష్పాలు గుభాళిస్తున్నాయి.

మంగళ వాద్యాలు మ్రోగుతున్నాయి.

నా కళ్ళు కనపడని "మీరా" కోసం వెదుకుతున్నాయి.

వెన్నెల వెలుగుల్ని వెదజల్లుకుంటూ బంగారు తీగెలా మెరుస్తూ నా కళ్ల ముందు ప్రత్యక్షమైంది 'మీరా'.

ఆమె సౌందర్యాన్ని చూసి మనసు మూగబోయింది.

"తీసుకోండి" అంటూ కర్పూరపు పుల్ల చేతికందించింది.

కర్పూరపు పుల్ల తీసుకుంటూంటే ఆమె చేతి వేళ్ళు నా చేతి వేళ్లకి తగిలేయి. నరాలు జివ్వుమన్నాయి.

నవ్వుతూ ఆమె వెళ్లిపోయింది.


అందాలరాశి మీరా గురించే క్షణకాలం నా ఆలోచనంతా.

కనులు తెరచినా-

కనులు మూసినా- 'మీరా' కనపడుతోంది'.

ముహూర్తం వేళయ్యింది.

నాదస్వరం మ్రోగుతోంది.



మంగళ సూత్రధారణం అయిపోయింది.

పెళ్ళికి వచ్చిన వారంచరూ లేచి వెళ్ళిపోతున్నారు.

చుట్టాలు వాళ్ళ వాళ్ళ బసలకి వెళ్ళిపోతున్నారు.

మిరా నా వైపు చూసి నవ్వింది.

నేనూ నవ్వాను.

ఆమె వెళ్ళిపోయింది.

నేను కూడా మేడ మీద నాకిచ్చిన రూమ్‌కెళ్ళిపోయేను.

★ ★ ★ ★ ★

పెళ్ళికి వచ్చిన వాళ్ళందరూ ఎవరి వూళ్ళక వాళ్ళు వెళ్ళిపోతున్నారు.

రెండ్రోజులుండి వెళ్దామని లీవ్ పెట్టి వచ్చేను.

తోట చూస్తానంటే వర్ధనమ్మగారు పదేళ్ళ కుర్రాడ్ని సాయం పంపించేరు.

పదేళ్ళ కుర్రాడితో తోటలో ప్రవేశించేను.

మా వెనకాల ఏదో పట్టీల చప్పుడయి వెనక్కి చూసాను.

"మిరా"? ఆశ్చర్యంతో అన్నాను.

"అవును. ఏమిటి సంగతి-?"

"......."

ఇప్పుడామెతో ఎలా మాట్లాడాలనేదే పెద్ద సమస్య-

"ఏంటండి అలా మౌనంగా వుండిపోయేరు...?"

"ఏమోనండీ! ఒక వ్యక్తికి మరో వ్యక్తి మీద 'ఇష్టం' అనేది ఏర్పడటానికి చాలా ఫాక్టర్స్ వర్క్ చేస్తాయి. మరి మీలో ఏయే అంశాలు నాకు 'ఇష్టం' కలుగజేశాయో నాకు తెలీదు..."

"మీరంటే నాకు ఎందుకు యిష్టం కలిగిందో చెప్పనా...?"

"చెప్పండి" ఆతృతగా అడిగేను.

"చూడగానే- మీకు ఈ జీవితాన్ని అంకితం చెయ్యాలనిపించింది".

"అంటే తను నన్ను...??"

"......."

తోటంతా ఇద్దరం కలిసి తిరిగేం- ఎప్పుడు వెళ్ళిపోయేడో తెలీలేదు వర్ధనమ్మగారు పంపించిన పదేళ్ళ కుర్రాడు.

"అబ్బా! ఎంత రాత్రయిపోయిందో! ఇంక వెళ్ళిపోదామా ఇంటికి?" అందామె.

నేనింక నిభాయించుకోలేక పోయేను.

ఆమెను నా రెండు చేతుల్తో పట్టుకొని... ఆమె పెదవులపై ముద్దు పెట్టేను. హఠాత్సంఘటనకి ఆమె బిత్తరపోయింది. కళ్ళు ఎర్రబడటం చీకట్లో కనిపించలేదు.

"నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను. పెళ్ళి కూడా చేసుకుంటాను..."

ఆమె నిశ్శబ్దంగా వుండిపోయింది.

ఆమె ముఖం చీకట్లో వుండటం వల్ల ఆమె ముఖ భావాలు తెలుసుకోవటం సాధ్యం కాలేదు.

ఇద్దరం ఇంటి ముఖం పట్టేం...

★ ★ ★ ★ ★

"నీకు తెలీదనుకుంటాను. మిరా కేరెక్టర్ మంచిదికాదు." ఇంటికి రాగానే అన్నాడు గోవిందరాజులు.

అదిరిపడ్డాను.

ఏదయితే వినగూడదని ఆశపడుతూ వచ్చేనో అదే వినబడుతోందిప్పుడు. ఆమె మీద అల్లుకున్న ఆశలూ, అనుబంధాలు అన్నింటికీ సడన్ బ్రేక్ వేసినట్లనిపించింది-

"నీకెలా తెలుసా విషయం...?"

"చాలామంది- ఆమెతో చనువుగా వుండేవాళ్ళు చెప్పారు".

"ఎవరు వాళ్ళు?"

"......."

"వాళ్ళు తమ కళ్ళతో నే చూశారా?"

"చూడు మనక్కావల్సింది ఆర్గ్యుమెంట్ కాదు. నీ మంచి కోరేవాడ్ని కాబట్టి చెప్తున్నాను. ఆమెను పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నావు. ఒకటి పది సార్లు ఆలోచించుకో...." అంటూ వెళ్ళిపోయేడు.

అతని మాటలు విద్యుద్ఘాతంలా శరీరాన్ని తాకేయి. ఆమెతో కలిసి జీవితం పంచుకుందామనుకుంటున్న సమయంలో ఆమె గురించి ఇలా వినటం-

మనసును దగ్ధం చేసిందొక విషాద వీచిక-

★ ★ ★ ★ ★

అమ్మాయి అనర్సు రాసిందని రాజశేఖరం గారికి తెలుసు. చీరలు కట్టుకుంటూన్న వయసులో వుందని కూడా తెలుసును. కానీ పెళ్ళీడు కొచ్చిందని మాత్రం వారు గమనించలేదు. తన పెళ్ళి విషయం తానే స్వయంగా వ్యక్తిత్వాన్ని సంతరించుకున్నదని వారికి తెలియదు.

రేఖ అంటే మజాకా?



ముకేష్ అగ్రవాల్ ఆత్మహత్య దెబ్బతో రేఖ ఇక సినిమాల్లో నటించదని ఊహాగానాలు చేసిన వాళ్ళంతా దెబ్బతిన్నారు. ముందుగా ఒక పత్రికమీద కేసు పెట్టి, ముకేష్ చావుకి తనకీ ఏమీ సంబంధం లేదని నిరూపించుకుంది. కె. సి. బొకాడియా చిత్రం 'ఫూల్ బనే అంగారే' షూటింగ్‌లో పాల్గొంది. కొన్ని ముఖ్యమైన పత్రికల సంపాదకులతో మాట్లాడింది. అంతేకాదు, వాళ్ళని తనతో 'ఫూల్ బనే అంగారే' షూటింగ్‌కి మద్రాసుకూడా తీసుకెళ్ళింది. జీవితంలో ఎన్నో ఎదురు దెబ్బలు తగలవచ్చు. అంతమాత్రంచేత కెరీర్ వదులుకోవటం తెలివైన పని కాబోదు! ఈవిధంగా రేఖ తెలివైనదని నిరూపించుకొంది. ఏమనుకున్నారు మరి! రేఖ అంటే మజాకా?

- యస్.బి.ఆర్.

మృదువుగా, ధ్వని మాత్రంగా, లౌక్యంగా, అంత నేర్పుగా ఆ విషయం ఆమె ప్రస్తావిస్తోందంటే నమ్మశక్యం గాకుండా వుంది వారికి.

"ఆడపిల్లలు ఎంత తొందరగా ఎదిగిపోతారు." అనుకున్నారు. ఆ విషయం వారికి అప్పుడే తెలియవచ్చినట్లు ఆశ్చర్యం కలిగింది.

"ఆయన బ్యాంక్‌లో పని చేస్తున్నారు. పేరు శ్రీకాంత్" చెప్పింది మీరా నిశ్శబ్దాన్ని తొలగిస్తూ-

"ఏమోనమ్మా, నీ కిష్టమై ఆ కుర్రాడు, వాళ్ల పెద్దలు ఒప్పుకుంటే అలాగే కానీయమ్మా. మధ్యలో నాదేముంది....?" రాజశేఖరం గారన్నారు.

మీరా కళ్లలో ఆనందం కొట్టొచ్చినట్టు కనపడుతోంది.

ఆయన తృప్తిగా ఆమె వైపు చూసి నవ్వేరు.

ఆమె సిగ్గుతో తల దించుకుంది.

★ ★ ★ ★ ★

తెల్లవారింది-

మీరాకి ఉత్తరం రాస్తానని చెప్పి ప్రయాణమయ్యాను.

ఆమె సంతోషంగా, దిగులుగా.... వీడ్కోలు చెప్పింది.

మా వూరు వచ్చేసాను. మీరా గురించి చెప్పాను. అమ్మా నాన్నలకి. పెళ్లి కూడా చేసుకుంటానని చెప్పాను. గోవిందరాజులు 'మీరా' మంచిది కాదని నాన్నకి ఉత్తరం రాసాడు.

నాన్న మీరాతో పెళ్లి విషయం

తన అందమే తన శత్రువు

మర్చిపోమ్మన్నారు.

బస్సు నెమ్మదిగా ఆగింది. బస్సు దిగి యింటి వైపు నడుస్తున్నాను. రోడ్డు మీద వాహనాలు పోటీపడుతున్నాయి.

ఆటో ఒకటి నా ప్రక్క నుంచి నెమ్మదిగా వెడుతోంది.

"మీరా". ఆటోలో వున్న మీరాని చూసి పిలిచేను.

ఆటో ఆపి తను దిగింది.

"ఇందాకా చూసాను. ఒక్కర్తివే వచ్చేవా?" దగ్గరగా వెళ్లి అడిగేను.

"ఈ జీవితానికిక ఒంటరి తనమే మిగిల్చేడు భగవంతుడు...." దుఃఖంతో ఆమె గొంతు పూడుకుపోయింది.

అర్థం కాలేదు. ఏంటని అడిగేను.

"నమ్మించి మోసం చేసేరు మీరు.... పెళ్లి చేసుకుంటానని చెప్పి కనీసం మళ్లా కనపడలేదు. గోవిందరాజులు మాటలు విని నాకు అన్యాయం చేసారు...." ఆమె కళ్ళు చెమ్మగిల్లాయి.

"మీరా! నువ్వు నన్ను అర్థం చేసుకోవడంలేదు. గోవిందరాజులు నాన్నకి ఉత్తరం రాసేడు. నాన్న మన పెళ్లికంగీకరించలేదు. అదిసరే నువ్వేంటి ఇలా... ఇక్కడ-?"

మీతో చెప్పినట్లే అందరికీ చెప్పి నాకొచ్చిన పెళ్లి సంబంధాలన్నీ చెడగొట్టేడు గోవిందరాజులు. ఒక రోజు మా అమ్మా నాన్న లేని రోజు మా యింటికొచ్చి "మీరా నేనే నీ పెళ్లి సంబంధాలన్నీ చెడగొడుతున్నాను. ఎందుకో తెల్సా. అందమైన నిన్ను ఇంకోడు అనుభవించడం, నేను సహించలేను. నువ్వు నాకు సుఖాన్నియ్యి.... నువ్వు కోరుకున్న శ్రీకాంత్‌కి నచ్చచెప్పి నీ పెళ్లి అతనితో జరిగేట్టు చేస్తాను" అన్నాడు. అందుకు నేను అంగీకరించలేదు. అతను బలవంతం చేసేడు. నేను ప్రతిఘటించేను. కానీ అతని పశుబలం ముందు నా బలం చాలలేదు. నేను అతనికి లొంగిపోయేను. అతను నన్ను బలాత్కరించేడు. అప్పుడే వచ్చిన నాన్న జరుగుతున్న దారుణం చూసి గుండె ఆగి మరణించేరు. మా ఆర్థిక పరిస్థితి దెబ్బతింది. పదహారేళ్ల కుర్రాడి దగ్గర నుంచి డెబ్బయ్యేళ్ల ముసలాడి వరకూ ప్రతి ఒక్కరూ నా వైపు కాంక్షతో చూసేవారు. పాడు చేయబడిన నన్ను చూసి అందరూ సుఖాన్నివ్వమని వేధించేవారు. అది భరించలేక ఆత్మహత్య చేసుకోబోతూంటే, ఎవరో పట్టుకొని ఆపి పట్నం తీసుకు వచ్చి... బలవంతంగా వ్యభిచారంలోకి దింపేరు. డబ్బు తీసుకున్నారు. ఉద్యోగం పేరు చెప్పుకొని బస్తీలో నేనిలా... నెలనెలా యింటికి డబ్బులు పంపిస్తున్నాను. ఎలాగో ఒకలాగ నా కుటుంబాన్ని పోషిస్తున్నాననే సంతోషం నాకుంది. కానీ ఇంత నీచమైన స్థితికి దిగజారటానికి కారణం నా అందమని తెల్సింది. నా అందమే చూసి గోవిందరాజులు నా నుండి సుఖం కోరుకున్నాడు. నన్ను బలాత్కరించేడు. నన్ను ఈ స్థితికి దిగజార్చేడు. నా అందమే నాకు శత్రువైపోయింది...."


ఆమె అందాన్ని నిందించుకుంటూ రోదిస్తోంది.

"ఏమ్మా ఇంక వస్తావా....?" ఆటోలో వెనకాతల కూర్చున్నాయాయన పిలిచేడు.


"వస్తున్నా....! వస్తాను శ్రీకాంత్" అంటూ వెళ్లిపోయింది.

నేనా షాక్ నుంచి ఇంకా తేరుకోలేదు-

అంటే "తన అందమే తనకు శత్రువా-?" కళ్లంట నీళ్లు కారుతున్నాయి. ○



సీరియల్



నేత్రధనుస్సు

సాతవాహన

ఇంతవరకూ సాగిన కథ-12 : బేగమ్ మురా సి.బి.ఐ. ఆఫీసర్ యశ్వంత్ కుమార్‌ను కిడ్నాప్ చేస్తుంది. గతంలోని సి.బి.ఐ. ఆఫీసర్ల ఆచూకీపై దర్యాప్తు చేస్తున్న ఫైలును అందజేయమని ముఠానాయకుడు చిదానందం - యశ్వంత్‌ను బలవంత పెడతాడు. బాధల్లో వున్న నయనతారకు ధైర్యం చెప్పేందుకు పూర్ణిమా మేడమ్ రాగా అనాథశరణాలయ వార్షికోత్సవం తర్వాత చిదానందం కొడుకు ముద్దు తనపై అత్యాచారం చేయబోగా యశ్వంత్ రక్షించిన విషయం జ్ఞప్తికి వస్తుంది.

ఇన్స్‌పెక్టర్ కార్తికేయ తన ఎదురుగా నిలబడ్డ ఇళ్ళ బ్రోకర్ వీరనారాయణ కేసి హెచ్చరికగా చూశాడు.

వీరనారాయణ అప్పటికే చెమటలు కక్కేస్తున్నాడు. అతని కళ్ళలో భయం స్పష్టంగా తొంగి చూస్తోంది.

నయనతార ఇంటి ఎదురుగా వున్న బిల్డింగ్‌ని జేగర్‌కు అద్దెకిప్పించిన బ్రోకర్ తనే. అయితే తనో టెర్రరిస్టుకు ఆ బిల్డింగ్ అద్దెకిప్పిస్తున్నానని అతనికా సమయంలో తెలీదు. ఎరక్కపోయి ఈ వూబిలో ఇరుక్కున్నందుకు అప్పటికే తనని తను తిట్టుకున్నాడతను.

"చూడు వీరనారాయణా, నాతో అబద్ధం చెప్పి లాభంలేదు," అరచేతుల మధ్య పోలీస్ స్టిక్ రోల్ చేస్తూ [illegible]ంగా అన్నాడు కార్తికేయ. "ఈ స్టిక్ చూస్తున్నావా? అబద్ధం చెప్పే వాళ్ళ నోటివెంట నిజం ఎలా కక్కించాలో దీనికి బాగా తెలుసు. ఆ విషయం గుర్తుంచుకో. ఓకే?"

వీరనారాయణ గుటకలు [illegible]ంతూ

(గత సంచిక తరువాయి)

తలూపాడు.

"చెప్పు- ఆ ఇల్లెవరి కద్దెకిప్పించావ్?" గద్దించి అడిగాడు.

అతనా ప్రశ్న అడగ్గానే వీరనారాయణ దాదాపు అతని కాళ్ళమీద పడిపోయినంత పని చేశాడు.

"నాకేం తెలీదు బాబూ, నిజంగా నాకేం తెలీదు," ఏడుపు గొంతుకతో చెప్పాడు.

కార్తికేయ చప్పున అతని భుజం పట్టుకుని విసురుగా పైకి లేవనెత్తాడు. అదే సమయంలో అతని రెండో చేతిలో వున్న పోలీస్ స్టిక్ కూడా పైకి లేవడంతో వీరనారాయణ పూర్తిగా బెదిరిపోయాడు.

ఏదో చెప్పడానికి నోరు తెరిచాడు గానీ గొంతు పట్టుకు పోయినట్టయి పోవడంతో చెప్పలేక పోయాడు.

అతని మీదికి రాబోతున్న పోలీస్ స్టిక్ ఆగిపోయింది.

"నిజం చెబితే నీ కొచ్చే భయం యేం లేదు. కానీ, అబద్ధం చెప్పావంటే మాత్రం....." తన మాట మధ్యలోనే ఆపేస్తూ మరోసారి హెచ్చరికగా చూశాడు కార్తికేయ.

"ఆ వ్యక్తి ఎవరో చెప్పు. కమాన్ స్పీకౌట్."

వీరనారాయణ అతి కష్టం మీద గొంతు పెగుల్చుకున్నాడు.

"అతనెవరో నిజంగానే నాకు తెలీదండీ. జూబ్లీ హిల్స్‌లో మీరు చెబుతున్న ఇంటికి దగ్గర్లో ఓ ఇల్లు వెంటనే కావాలని అడిగాడండి. నాకు రావల్సిన కమిషన్ కంటే నాలుగింతలు ఎక్కువిస్తానంటే నాకు పోయేదేవుందండీ? అందుకే ఒప్పేసుకున్నానండి. వాడు దొంగ వెధవని నాకు తెలిసుంటే ఒప్పుకునే వాణ్ణి కాదండీ- దేవుడిమీదొట్టండి. మీ మీదొట్టండి. ఆ ఇంటి చుట్టుపక్కలిందుకు- ఎదురుగానే ఓ బిల్డింగ్ ఖాళీగా వుందని బుద్ధిలేకన్నానండి. అంతకన్నా బుద్ధిలేక ఆ బిల్డింగ్ వాడికిప్పించానండి. అంతకంటే నాకేం తెలీదండీ," గడగడా చదివేశాడు.

"అతనెలా వున్నాడు?" అడిగాడు కార్తికేయ.

"సిక్కులా వున్నాడండి. తన పేరు ఏదో సింగని చెప్పాడండి. ఆఁ, గుర్తొచ్చిందండి- జాగీర్ సింగండి."

"జాగీర్ సింగ్? అతని రూపురేఖలు వర్ణించగలవా?"

"ఎత్తుగా బలంగా వున్నాడండి. దాదాపు మీ అంతెత్తున్నాడండి. సిక్కు గదండి- ఆ గడ్డం, ఆ తలపాగా- మొహం గుర్తుపట్టడం కష్టమండి."

"నిజమే చెబుతున్నావా?"

"తల్లితోడండి."

అతను అబద్ధం చెప్పడం లేదని కార్తికేయకు తెలుసు. అబద్ధం చెప్పేవాళ్ళని అతను ఇట్టే కనిపెట్టగలడు.

"సరే, నువ్వెళ్ళొచ్చు," కొద్ది క్షణాలు ఆలోచిస్తూ వుండిపోయాక అన్నాడు.

సత్యనారాయణ తన చెవుల్ని తనే నమ్మలేకపోయాడు.

ఆ ఇన్స్పెక్టర్ తననింత సులువుగా వొదిలేస్తాడని అతనూహించలేదు. కార్తికేయకు దండాలుమీద దండాలు పెట్టుకుంటూ తక్షణమే ఆ గదిలోంచి బయటపడ్డాడు.

ఇన్స్పెక్టర్ కార్తికేయ కొద్ది క్షణాలేదో ఆలోచిస్తూ వుండిపోయి అంతలో కేదో గుర్తొచ్చినవాడిలా బెల్ ప్రెస్ చేసి ఓ కానిస్టేబుల్ని పిలిచాడు.

"ఇప్పుడే ఒకతను ఇక్కడ్నుంచి బైటికెళ్ళాడు చూడు. అతన్ని నువ్వోకంట కనిపెడుతూ వుండు. అనుమానాస్పదంగా ప్రవర్తించాడంటే వెంటనే ఆ విషయం నాకు రిపోర్టు చెయ్యి!" ఆజ్ఞాపించాడు.

కానిస్టేబుల్ అతనికి సెల్యూట్ చేసి అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు. కార్తికేయ అతన్ని వెనక్కి పిలిచాడు.

"నువ్వతన్ని వాచ్ చేస్తున్నట్టు అతనికి అనుమానం రాకూడదు. మఫ్టీలో వుండు," అన్నాడు.



నేత్రధనస్సు

కానిస్టేబుల్ మళ్ళీ అతనికి సెల్యూట్ చేసి వెళ్ళిపోయాడు.

కార్తికేయ చిన్నగా నిట్టూర్చాడు. వీరనారాయణ మీద నిఘా ఏర్పాటు చేసినందువల్ల ప్రయోజనమేమీ వుండదని అతనికి తెలుసు. అయినా ముందు జాగ్రత్తకోసం ఆ ఏర్పాటు చేశాడు.

డేగర్ని చేరుకోగలగడానికి వున్న ఒక్కగా నొక్క మార్గం మూసుకుపోయింది. ఇప్పుడేం చెయ్యాలో అతనికర్థంకాలేదు.

అతనలా ఆలోచిస్తుండగానే ఫోన్ మోగింది.

కమిషనర్ తనని వెంటనే రమ్మని పిలుస్తున్నాడు.

"యస్సర్. వెంటనే వచ్చేస్తున్నా సర్," అంటూ రిసీవర్ పెట్టేసి హుటాహుటిన బయటికి నడిచాడు.

అతను కమిషనరాఫీసుకు చేరుకుంటూనే ఎలాంటి ఫార్మాలిటీస్ లేకుండా స్వింగ్ డోర్స్ తోసుకుంటూ తిన్నగా ఆయన గదిలో కెళ్ళిపోయాడు.

అతను వెళ్ళేటప్పటికి ఆ గదిలో నయనతార, మేజర్ చక్రవర్తి కూర్చొని వుండటం కనిపించింది.

"హలో ఎవ్వెరిబడీ," గుమ్మంలోంచే నవ్వుతూ పలకరించాడతను.

"కమిన్ కార్తికేయా! కూర్చో. నీ ఇన్వెస్టిగేషన్ ఎందాకొచ్చింది?" అడిగాడు కమిషనర్.

"కొంత దూరం ఫాస్ట్‌స్పీడులో ముందుకు సాగింది. ఆ తర్వాత ఎదురుగా డెడ్ ఎండ్ సిగ్నల్ కనిపించడంతో ఆగిపోయింది." చెప్పాడు కార్తికేయ.

"అంటే?"

"బ్రోకర్ వీరనారాయణని ఇంటరాగేట్ చేశాను. డేగర్ గురించి అతనికేమీ తెలీదని తేలిపోయింది. ఎప్పట్లాగే డేగర్ చాలా జాగ్రత్తగా మారువేషంలో పని పూర్తి చేసుకుని వెళ్ళిపోయాడు. వీరనారాయణ కతను సిక్కు రూపంలో దర్శనమిచ్చాడు. తనపేరు జాగీర్‌సింగని చెప్పాడు. సో, వున్న ఆ ఒక్క మార్గం మూసుకుపోయింది."

ఆ మాటకు మేజర్ చక్రవర్తి చాలా తీవ్రంగా రియాక్ట్ అయ్యాడు.

"ఇన్స్‌పెక్టర్, ఆ దుర్మార్గులు ఓ పసిపాపని హత్య చేశారు. ఓ బాధ్యత గల ప్రభుత్వాధికారిని కిడ్నాప్ చేశారు. అయినా మీరిలా తాపీగా చెబుతున్నారంటే...."

కమిషనర్ ఆయన మాటకు అడ్డొస్తూ ఏదో అనబోయాడు.

అయితే ఇంతలోకే నయనతార మాట్లాడింది.

"ఇందులో ఇన్స్‌పెక్టర్ తప్పేం లేదు మావయ్యా, ఆయన డ్యూటీ ఆయన చేస్తున్నారు," నెమ్మదిగా అందామె.

మేజర్ చక్రవర్తి భారంగా తల అడ్డంగా వూపాడు.

"ఎందుకో నీకున్న గుండె నిబ్బరం నాకు కలగడం లేదు తల్లీ. ఆ దుర్మార్గుల, అంతు కళ్ళజూడాలన్నంత కసి రేగుతోంది," పిడికిళ్ళు బిగిస్తూ అన్నాడు.


నయనతార చిన్న దరహాసం చేసింది. ఆ దరహాసంలోనే ఆమె మానసికంగా అనుభవిస్తున్న వేదనంతా వ్యక్తమైంది.

"ఇది గుండె నిబ్బరం కాదు మావయ్యా. మనిషికి నలువైపులా అడ్డుగోడలే ఎదురైనప్పుడు మార్గం వెదుక్కోవడానికి కావల్సింది ఆవేశం కాదు, ఆలోచన. మనలో ఎప్పుడైతే ఆలోచన అంతరిస్తుందో ఆ మరుక్షణమే మీ అబ్బాయిని చేరుకోగల మార్గాలన్నీ మూసుకుపోతాయి," అంది.

కమిషనర్ ఆమె వైపు ప్రశంసాపూర్వకంగా చూశాడు.

"మీ కోడలు చెప్పేది అక్షరాలా నిజం మేజర్. మీరు సైనికులు. యుద్ధరంగంలో వీరావేశంతో ముందుకు దూసుకుపోవడమే మీకు తెలుసు. కానీ, నేర పరిశోధనలో అలాంటి వీరావేశం కంటే ఆవేశకావేషాలకు తావులేని ఆలోచన అతిముఖ్యం. ఇంతటి విపత్కర పరిస్థితుల్లో కూడా ఆలోచన పోగొట్టుకోని ధీరోదాత్త మీకు కోడలు కావడం నిజంగా మీకు చాలా గర్వకారణం," అన్నాడు.

"అవును కమిషనర్ గారూ నా ఇంటి కోడలు కావడం నాకు నిజంగా గర్వకారణం. నేను యుద్ధంలో సాధించిన పరమవీరచక్ర పతకాన్ని మించింది నా కోడలు కానీ....." నయనతార తల ఆప్యాయంగా నిమురుతున్న వాడల్లా ఆయన మొహం తీవ్రమైన విచారంలో అలుముకు పోయింది. "యశ్వంత్ ఈ మాణిక్యాన్ని నా ఇంటి కోడలిగా తీసుకు రాబోయే ముందు ఈ అమూల్య రత్నాన్ని నేనో ప్రశ్న అడిగాను– 'పెళ్ళయితే నువ్వు నాకు కూతురివవుతావా?' అని," ఆ



రోజును జ్ఞాపకం తెచ్చుకుంటూ ఆయన ఒక్కక్షణం ఆగాడు.

కమిషనర్‌తో పాటు కార్తికేయ కూడా ఆయన చెబుతున్న మాటల్ని ఆసక్తిగా వింటున్నాడు.

"ఆ ప్రశ్నకు తను చెప్పిన సమాధానం జీవితాంతం నాకు గుర్తుండి పోతుంది." అంటూ ఆయన నయనతార వైపు అంతులేని ఆప్యాయతతో చూశాడు. " 'మీ అబ్బాయి పక్కనున్నప్పుడు నేను మీ కోడల్ని, మీ పక్కనున్నప్పుడు మాత్రం మీ కూతుర్ని'- ఇది కమిషనర్‌గారూ నా కోడలు నాకు చెప్పిన సమాధానం!ఇప్పుడు, ఈ దుస్సంఘటన జరిగింతర్వాత నా భయమల్లా ఒక్కటే. ఇక మీదట తను కేవలం నా కూతురిగా మాత్రమే మిగిలిపోతుందేమోననే. ఆ ఆలోచనే నన్ను భయంకరంగా పీడిస్తోంది. అలా జరక్కూడదు కమిషనర్‌గారూ, అలా ఎన్నటికీ జరక్కూడదు. నా ఆవేదన మీరర్థం చేసుకోగల రనుకుంటాను." ఆయన కంఠం వణికింది.

ఆయనన్న మాటలకు కమిషనర్ కదిలిపోయినట్టుగా కనిపించాడు. తన కుర్చీలోంచి నెమ్మదిగా లేచి వచ్చి ఆయన భుజం మీద చెయ్యి వేశాడు.

"మీరు చెప్పేది నేనర్థం చేసుకో గలను మేజర్, అర్థం చేసుకోగలను." అన్నాడు.

ఇన్‌స్పెక్టర్ కార్తికేయ కలగజేసుకున్నాడు-

"నయనతార గారి ఆలోచనాశక్తికి మనందరం జోహార్లు అర్పించక తప్పదు సర్. నా ఇన్వెస్టిగేషన్లో తన సహాయసహకారాలే లేకపోయి వుంటే మన పరిశోధన బహుశా ఈ స్థాయికి కూడా వచ్చివుండేది కాదు." అన్నాడు.

కమిషనర్ నయనతారకేసి తిరిగాడు.

"మీకు నా అభివాదాలు మేడమ్. కార్తికేయ మా బెస్ట్ ఆఫీసర్లలో ఒకడు. అలాంటి ఆఫీసర్‌కే మీరు ఇన్వెస్టిగేషన్లో సరైన దారి చూపించ గలిగారంటే మీకు నిజంగా జోహార్లు అర్పించక తప్పదు. ఇప్పుడు కార్తికేయ తన పరిశోధన చివరి అంచుకొచ్చి ఆగిపోయిందంటున్నాడు.

యశ్వంత్‌ని సురక్షితంగా తిరిగి తీసుకొచ్చే విషయంలో మీరీ సమయంలో మంచి సూచన ఇవ్వగలిగితే సంతోషిస్తాను," అన్నాడు.

"అయితే పాత నేరస్తుల ఐడెంటిఫికేషన్ పెరేడ్ ఏర్పాటు చేయండి. వాళ్ళలో ఆ దుర్మార్గులు కూడా వుంటే నేను గుర్తుపడతాను," ఆత్మవిశ్వాసం వుట్టిపడే కంఠస్వరంతో అంది.

"కానీ......" ఆమె వైపు విచిత్రంగా చూస్తూ కమిషనర్ ఏదో అనబోయాడు.

"మీ సందేహం నాకు తెలుసు కమిషనర్ గారూ," అతని మాటకు అడ్డొస్తూ అసహనంగా అంది నయనతార. "కళ్ళు లేని నేను ఆ దుర్మార్గుల్ని ఎలా గుర్తుపడతానని కదూ మీ ఆలోచన? గుర్తుపడతాను కమిషనర్, లక్షమందిలో ఆ దుర్మార్గులు కలిసిపోయి వున్నా నేను స్పష్టంగా గుర్తుపడతాను," అంది.

"మీ ఆత్మశక్తి నాకు తెలుసు మేడం. ఆ విషయం గురించి కార్తికేయ నాకిదివరకే చెప్పాడు. నా సందేహం అదికాదు. ఆ విషయం గురించి నాకంటే కార్తికేయే బాగా మీకు వివరించగలడు," అంటూ కార్తికేయ కేసి సాభిప్రాయంగా చూశాడు కమిషనర్.

కార్తికేయ గొంతు సవరించుకున్నాడు.

"యశ్వంత్ గారిని కిడ్నాప్ చేశారని నేననుమానిస్తున్నది ముఖ్యంగా దేగర్ అనే టెర్రరిస్టుని. దేగర్ అంతర్జాతీయ స్థాయిలో నేరాలు చేసిన పచ్చిక్రిమినల్. ఇంటర్ పోల్ కూడా అతని కోసం చాలా కాలంగా వెతుకుతోంది. అయితే అతనెలా వుంటాడో ఇంతవరకూ ఎవరికీ తెలీదు. అంత జాగ్రత్తగా తన ఐడెంటిటీ దాచి పెట్టగలిగిన క్రిమినల్‌ని ఓ సామాన్యమైన ఐడెంటిఫికేషన్ పెరేడ్లో గుర్తు పట్టగలగడం పూర్తిగా అసాధ్యమైన విషయం. దేగర్ పాత నేరస్తుల లిస్టులో ఎప్పుడూ వుండడు," అన్నాడు.

ఆ మాటకు మేజర్ చక్రవర్తి నయనతార కంటే ముందుగా రియాక్టయ్యాడు.

నేత్రధనుస్సు

"కానీ, యశ్వంత్‌ని ఎత్తుకు పోయింది ఎర్రదీపం మనుషులనుకుంటాను ఇన్స్‌పెక్టర్?" సూటిగా అడిగాడు.

"ఆ ట్రంకు పెట్టెలో శవంతో పాటు ఎర్రదీపం పేరుతో వచ్చిన ఆ వుత్తరం చూసి మొదట నేను కూడా మీలాగే అభిప్రాయపడ్డాను మేజర్‌సాబ్. కానీ, ఈ దుర్మార్గానికి వొడిగట్టింది ఎర్రదీపం కాదు- దేగర్ అయ్యుండాలని ఒక స్పష్టమైన క్లూ మూలంగా మేము ఇప్పుడో ఖచ్చితమైన అభిప్రాయాని కొచ్చాం," అన్నాడు కార్తికేయ.

"ఏమిటా క్లూ ఇన్స్‌పెక్టర్?" ఆ ప్రశ్న అడిగింది మేజర్ చక్రవర్తి కాదు- నయనతార.

కార్తికేయ మరోసారి గొంతు సవరించుకున్నాడు.

"ఈ కేసులో జరిగిన సంఘటనల్తో పోలిస్తే ఎర్రదీపం కార్యకలాపాలకూ ఈ కేసుకూ చాలా తేడా కనిపిస్తోంది. ఎర్రదీపం విప్లవకారుల సంఘం. వాళ్ళ పోరాటం ప్రభుత్వంతోనే తప్ప పసిపిల్లల్తో కాదు. అవును, ఇదివరలో వాళ్ళు చాలా హత్యలు చేశారు. అయితే పసిపిల్లల్నెప్పుడూ నిర్దాక్షిణ్యంగా హత్య చేయలేదు. అది వాళ్ళ తత్వానికే విరుద్ధం. దేగర్ విషయంలో అలాంటి సందేహాలకు తావేలేదు. అతనిదివరకు హత్య చేసిన వాళ్ళలో పసిపిల్లలు కూడా అసంఖ్యాకంగా వున్నారు. ఈ కేసులో యశ్వంత్ గార్ని వాళ్ళు కిడ్నాప్ చేయడంతో పాటు బేబీని కూడా నిర్దాక్షిణ్యంగా హత్య చెయ్యడం చూస్తే ఇది ఎర్రదీపం పని కాదు, దేగర్ దారుణకృత్యమేనని స్పష్టంగా తెలిసి పోతోంది. నో, ఇది ఎర్రదీపం పనెంత మాత్రం కాదు. ఆ ట్రంకు పెట్టెలో శవం యశ్వంత్ గారిది కావడం ఎంత బోగసో ఆ వుత్తరం ఎర్రదీపానిది కావడం కూడా అంతే బోగస్. దేగర్ పోలీసు డిపార్ట్‌మెంటుని తప్పుదారి పట్టించడానికి తనే ఆ వుత్తరాన్ని సృష్టించాడు," అన్నాడు.

అతను బేబీ ప్రస్తావన తీసుకురాగానే నయనతార వదనం విషాదానికి ప్రతిరూపంగా మారిపోయింది. అంతలోనే ఆమె గుండెలోంచి సన్నని ప్రతీకార జ్వాల వెలువడ నారంభించింది.

"మీరు కేవలం ఆ రాక్షసుడ్ని మాత్రమే దృష్టిలో పెట్టుకుని మాట్లాడుతున్నారు ఇన్స్‌పెక్టర్," అతి కష్టం మీద తనలో చెలరేగుతున్న ప్రతీకార జ్వాలను అదుపులో వుంచుకుంటూ అందామె. అయితే ఆ జ్వాలని ఎంత అదుపులో వుంచుకున్నా ఆమె స్వరంలోని తీవ్రత ఆమె మానసిక స్థితిని స్పష్టంగా తెలియజేస్తోంది. "వాడి వెంట వున్న అనుచరుల గురించి మీరు ఆలోచించడం లేదు. వాళ్ళలో ఏ ఒక్కడైనా మీ పాత నేరస్తుల లిస్టులో వుండవచ్చు," ఆ చివరి వాక్యం నొక్కి నొక్కి పలికింది.

కార్తికేయ కనుబొమలు ముడివేశాడు.

"ఆ అవకాశం చాలా తక్కువ మేడం."

"తక్కువే కావచ్చు. కానీ, ఎంతో కొంత అవకాశం వుంది గదా ఇన్స్‌పెక్టర్?"

కార్తికేయ సాలోచనగా తల పంకించాడు.

'పాపం' ఆశాజీవి

క్యాన్సర్
నివారణకు
మెడిసిన్
కనుగొన్నారు!
ఎయిడ్స్
నిర్మూలనకూ
కనుగొంటున్నారు...!

కాని,
సంసారంలోని
దిగుళ్లకు
కడగండ్లకు
సమాజంలోని తెగుళ్లకు
కుళ్లుకు
సరిఅయినవిరుగుళ్లు
ఇంతవరకూ
కని పెట్టలేదు
ఆ రోజెప్పుడో...!

-చివుకుల వాసుదేవమూర్తి

"అవును, వుంది" అన్నాడు నెమ్మదిగా.

"అలాంటప్పుడు కేసు చివరి అంచుకొచ్చేసిందని ఎలా చెప్పగలరు ఇన్స్పెక్టర్?" నయనతార కంఠం ఖంగుమంది.

కార్తికేయ ఆ ప్రశ్నకు వెంటనే సమాధానం చెప్పలేకపోయాడు.

కమిషనర్ అప్పటికే చిరునవ్వులు చిందిస్తున్నాడు. నయనతార చెప్పిన మాట వింటూనే ఆయన చిరునవ్వు మరింత విశాలమైంది.

"టేకిటీజీ కార్తికేయా!" కార్తికేయ మొహం ఎర్రబడ్డం చూసి అతని భుజం తడుతూ అన్నాడు. "ఎంతో తెలివిగల ఆఫీసర్ కూడా ఒక్కోసారి అపరాధ పరిశోధనలో పొరపాట్లు చేయవచ్చు. నయనతార గారు చెప్పిన మాటకు నువ్వు చిన్నబుచ్చుకోవద్దు," అన్నాడు.

కార్తికేయ నెమ్మదిగా తలపైకెత్తి ఆయన కళ్ళలోకి చూశాడు.

"నేను చిన్నబుచ్చుకుంటున్నది నయనతారగారు చెప్పిన మాటకు కాదు సర్," నెమ్మదిగా అన్నాడు. "ఇంత చిన్న విషయాన్ని నేనెందు కాలోచించలేకపోయాననేదే నాకు చాలా ఆశ్చర్యంగా వుంది," అన్నాడు.

కమిషనర్ మరోసారి అతని భుజం తట్టాడు.

"టేకిటీజీ కార్తికేయా!" కార్తికేయ చెప్పినట్టుగా ఐడెంటిఫికేషన్ పెరేడ్ ఏర్పాటు చెయ్యి," అన్నాడు.

కార్తికేయ లేచి నిలబడి కమిషనర్‌కు ఎటెన్షన్లో నిలబడి సెల్యూట్ చేశాడు.

"యస్సర్. తక్షణం ఆ పని మీదుంటాను."

అతనా మాట చెప్పి బయటికి పోబోతూ అప్రయత్నంగా ఓ సారి నయనతార వైపు చూశాడు.

అతని కళ్ళలో ఆమె పట్ల అంతులేని గౌరవం తళుక్కున మెరిసింది.

* * * *

నయనతార ఎదురుగా -దాదాపు ఇరవై మంది పాతనేరస్థులు ఒక వరసలో నిలబడి వున్నారు.

వాళ్ళలో ప్రతి ఒక్కరూ గతంలో ఏదో ఒక కిడ్నాప్‌లో పాలుపంచుకున్న వాళ్ళే. ప్రతిఒక్కడూ ఓ కరుడుగట్టిన నేరస్థుడే.

నయనతారకు కొంచెం దూరంలో మేజర్ చక్రవర్తి, మాష్టర్ మనోజ్ నిలబడి వున్నారు. మేజర్ చక్రవర్తితో పాటు మనోజ్ మొహం కూడా గంభీరంగా వుంది. వాళ్ళిద్దరి కళ్ళూ నయనతారకేసి ఆత్రంగా చూస్తున్నాయి.

ఇన్స్పెక్టర్ కార్తికేయ నయనతార పక్కకొచ్చి నిలబడ్డాడు.

"నయనతారగారూ, మీ ఎదురుగా పాత నేరస్థులు నిలబడివున్నారు. వాళ్ళందరూ ఏదో ఒక కిడ్నాప్ కేసులో గతంలో శిక్షింపబడినవారే. మీ సలహాప్రకారం వాళ్ళందర్నీ తెచ్చి మీ ముందు నిలబెట్టాను. ఐడెంటిఫికేషన్ పెరేడ్ నిర్వహించే విధానం ఏమిటో కూడా మీరే చెప్పండి. నేరస్థుల్ని మీరెలా గుర్తుపడతారు?" అడిగాడు.

"వాళ్ళని నా ముందు నడిపించండి ఇన్స్పెక్టర్. ఆ దుర్మార్గుల్లో ఏ ఒక్కడు వాళ్ళలో వున్నా నేను ఖచ్చితంగా గుర్తుపట్టగలను," అంది నయనతార.

కార్తికేయ తలూపి ముందుగా ఆ పాత నేరస్థుల్లో ఒకతన్ని నయనతార ముందు నడవమని ఆజ్ఞాపించాడు.

"అలాకాదు ఇన్స్పెక్టర్, వాళ్ళందర్నీ ఒకేసారి నడవమని చెప్పండి," అంది నయనతార.

"ఆల్‌రైట్," అంటూ కార్తికేయ ఆ పాత నేరస్థుల వైపు తిరిగాడు. "కమాన్, అందరూ ఒకేసారి ముందుకు నడవండి," మళ్ళీ ఆజ్ఞాపించాడు.

పాత నేరస్థులందరి కాళ్ళూ ఒకేసారి ముందుకు కదిలాయి. అందరూ ఒకేసారి మార్చ్‌ఫాస్ట్ చేస్తున్న వాళ్ళలా నడవనారంభించారు. వాళ్ళందరి అడుగుల చప్పుళ్ళూ ఒక రిథమ్ ప్రకారం వినిపిస్తున్నాయి.

నయనతార ఎక్కడున్న దక్కడే కదలకుండా నిలబడింది. ఆ అడుగుల చప్పుళ్ళు వినిపిస్తున్న వైపే ఆమె చెవులు రిక్కించుకున్నాయి.

ఆ క్షణంలో ఆమెకు కేవలం ఆ అడుగుల చప్పుళ్ళు తప్ప మరేం వినిపించడం లేదు.

ఏకాగ్రత!

కేవలం ఏకాగ్రత!

ఆ క్షణంలో ఆమెలో ద్రోణాచార్యుడి ఆజ్ఞమీద చెట్టుమీది పక్షిని గురిచూస్తున్న అర్జునుడి ఏకాగ్రత!

టక్.. టక్... టక్..టక్...టక్...!

అడుగుల చప్పుళ్ళు.

కేవలం అడుగుల చప్పుళ్ళు.

"స్టాప్!" అకస్మాత్తుగా అరిచింది నయనతార.

ఆమె హృదయం వుద్వేగంతో ఎగసి ఎగసి పడుతోంది.


పాత నేరస్థులందరూ ఒకేసారి ఆగిపోయారు.

నయనతార చరచరా ఇన్స్పెక్టర్ కార్తికేయ వున్నచోటుకు నడిచింది.

"గుర్తుపట్టాను ఇన్స్పెక్టర్, గుర్తుపట్టాను. ఆ దుర్మార్గుల్లో నలుగుర ఇక్కడే వున్నారు," ఆ మాట అంటుండగ ఆమె వదనం త్రేతాగ్నికి ప్రతిరూపంగ వుంది.

కార్తికేయ ఒక్కక్షణం తన చెవుల్ని తనమ్మలేకపోయాడు.

"మీరు... మీరు చెప్పేది నిజమ మేడమ్?" నమ్మశక్యం కానట్టుగ



కారణం

"రాజకీయవాదిని పెళ్ళాడ్డం పొరపాటైపోయింది పిన్నీ!"

"ఏదేం?"

"ఆయనేం మాట్లాడినా చివర్లో చప్పట్లు కొట్టాలంటున్నారు!"

\- ఆర్. మురళి

అడిగాడు.

"**అవును** ఇన్స్‌పెక్టర్. **ఆ** నలుగురూ ఇక్కడే వున్నారు. ఆ అడుగుల చప్పుళ్ళని ఎన్నివేల మందిలో నైనా సరే నేను గుర్తుపట్ట గలను. **అరెస్టు** చెయ్యండి ఇన్స్‌పెక్టర్. **ఆ** నలుగుర్నీ అరెస్టు చెయ్యండి." **ఆవేశంగా** అంది నయనతార.

కార్తికేయ మొహం గంభీరంగా మారిపోయింది.

"**ఆల్‌రైట్**, కమాన్!" **అంటూ** ముందుకు నడిచాడు.

నయనతార చరచరా అతని వెంట నడిచింది.

సంకల్ప బలంతో ఆమె పిడికిళ్ళు రెండూ ఒలంగా బిగుసుకున్నాయి.

* * * * * *

యశ్వంతని స్తంభానికి కట్టేసి ఎలెక్ట్రిక్ షాక్స్‌తో క్రూరంగా హింసిస్తున్నాడు ముద్దు.

"ఇది ఆ రోజు నువ్వు నన్ను కొట్టి **నందుకు" అంటూ తన చేతిలో వున్న** ప్రాడ్స్ అతని శరీరం మీదుంచాడు.

యశ్వంత్ పళ్ళు బిగువున బాధ భరిస్తూ రెండు కళ్ళూ గట్టిగా మూసుకున్నాడు.

"ఇది నయనతారను నాక్కాకుండా చేసినందుకు" అంటూ కసిగా మరోసారి ప్రాడ్స్ అతని శరీరానికి తాకించాడు ముద్దు.

నేత్రధనుస్సు

యశ్వంత్ ఆ షాక్‌తో గిలగిల్లాడి పోయాడు.

"ఇది మా అప్పమీద సీక్రెట్ ఫైల్ తయారు చేసినందుకు" అంటూ ముద్దు అతనికి మళ్ళీ షాకిచ్చాడు.

ఈసారి యశ్వంత్ బాధ నాపుకోలేక పోయాడు. అతను పెట్టిన కేక ముద్దు చెవులకు సంగీతంలా వినిపించింది.

"ఆ ఫైలెక్కడుందో చెప్పకపోతే నువ్విలాగే అరుస్తుంటావ్. ఆ రహస్యం నాకు చెప్పేదాకా నిన్ను నేను చంపను- ఇలాగే షాకిస్తూ వుంటాను. నీలో ప్రాణం మాత్రం వుంచి నీ వళ్ళంతా చచ్చుబడి పోయేలా చేస్తాను. చెప్పెయ్యమ్మా, ఆ ఫైలెక్కడుందో చెప్పెయ్" వూరిస్తున్నట్టుగా అన్నాడు ముద్దు.

"నా ప్రాణాలు తీసినా చెప్పను" నీరసంగా అన్నాడు యశ్వంత్.

ముద్దు నవ్వాడు.

"ఒక్కోసారి ప్రాణాలు పోగొట్టుకోవడం కంటే ప్రాణాల్తో వుండగలగడమే చాలా భయంకరంగా వుంటుంది. నీనా స్థితి త్వరలోనే వచ్చేస్తోంది.ఇంత కష్ట పడ్డ మెందుకుగానీ, ఆ ఫైలెక్కడుందో చెప్పెయ్" అన్నాడు.

యశ్వంత్ సమాధానం చెప్పలేదు. తనని కట్టేసిన తాళ్ళమీద నిస్సత్తువగా ముందుకు వాలిపోయి కళ్ళు మూసుకున్నాడు.

ముద్దు తక్షణం అతనికి మళ్ళీ ప్రాడ్స్ తాకించాడు.

యశ్వంత్ అదిరిపడి కళ్ళు తెరిచి చూశాడు. ఆ షాక్‌తో అతని మొహం వంపులు తిరిగిపోయింది.

ముద్దు ఆనందంగా నవ్వాడు.

"అడిగింది మర్యాదగా చెప్పవేం? నీకిలాగే కావాలి" అంటూ రాక్షసానందంతో **మరోసారి ప్రాడ్స్ అతని శరీరానికి** తాకించబోయాడు.

సరిగ్గా అదే సమయంలో చిదానందం ఆందోళనగా అక్కడికి పరిగెత్తుకుంటూ వచ్చాడు. తండ్రిని చూస్తూనే ముద్దు తన హింసాకాండ ఆపి అతనికేసి ఆశ్చర్యంగా చూశాడు.

"అప్పా, ఎందుకలా కంగారుగా వున్నావ్?" అడిగాడు.

"కొంపదా మునిగిపోయినాదిరా ముద్దూ. ఆ గుడ్డి పిల్ల మన వాండ్లని **నలుగుర్నిదా గుర్తు పట్టేసినాది.అయ్యో మురుగా, ఇప్పుడేమి చేస్తు" అంటూ** అసహనంగా అప్పటికప్పుడే అటూ ఇటూ పచార్లు ప్రారంభం చేశాడు చిదానందం.

తండ్రి చెప్పిన మాటకి ముద్దు అదిరి పడ్డాడు.

"అయితే మన ఆనవాలు పోలీసులకి తెలిసిపోయిందా?" కంగారుగా అన్నాడు.


"లేదు. అట్లుదా చేస్తే మనము వాండ్లనే కాదు, వాండ్ల పెండ్లాము పిల్లల్నిదా చంపుదుమని ఆ నలుగురికీ తెరియును" కంగారుగా అటూ ఇటూ పచార్లు చేస్తూనే అన్నాడు చిదానందం.

ముద్దు తేలిగ్గావూపిరి పీల్చుకున్నాడు.

"నీకిలాగే కావాలి. ఆ రోజు పాత నేరస్తుల్ని దేగర్‌వెంట పంపొద్దని నెత్తీ నోరూ కొట్టుకున్నాను. అనుభవించు" తండ్రి తన మాట విననందుకు అదో విధమైన ఆనందంతో అన్నాడు ముద్దు.

ఆ మరుక్షణం అతని చెంప పేలి పోయింది. ఆ దెబ్బకు గుడ్లు తేలేశాడు ముద్దు.

"అప్పా, నీ యబ్బ! నీ తప్పుంచుకుని నన్నెందుకు కొడతావ్?" ఏడుపు గొంతుకతో వాపోయాడు.



మీకు తెలుసా?

ఒకే ఓవర్‌లో ఎక్కువ వికెట్లు

ఒకే ఓవర్‌లో ఎక్కువ వికెట్లు రవి శాస్త్రి సంపాదించాడు. 1981లో వెల్లింగ్టన్‌లో న్యూజిలాండ్‌పై జరిగిన పోటీలో నాలుగు బంతులకు మూడు వికెట్లు చేజిక్కించుకున్నాడు.

ఒకే పోటీలో 11 మంది అవుట్

మొత్తం 11 మంది బ్యాట్స్‌మెన్‌లను అవుట్ చేసిన తొలి ఒకే ఒక భారతీయుడు ఎస్. వెంకటరాఘవన్. 1964-65 క్రికెట్ పోటీల పరంపరలో 1965 మార్చిలో ఢిల్లీలో న్యూజిలాండ్‌తో జరిగిన పోటీలో 11 మంది బ్యాట్స్‌మెన్‌లను రాఘవన్ డిస్మిస్ చేశాడు.

ఒకే ఇన్నింగ్స్‌లో రెండు ట్రిబుల్ సెంచరీలు

ఒకే ఇన్నింగ్స్‌లో రెండు ట్రిబుల్ సెంచరీలు చేసిన ఘనత డబ్ల్యు. వి. రామన్, అర్జున్ కె. సింగ్‌లకు దక్కుతుంది. 1989 జనవరిలో గోవా-తమిళనాడు జట్లమధ్య జరిగిన పోటీలో ఈ రెండు ట్రిబుల్ సెంచరీలు సాధించ బడినాయి.

పరుగులు-వికెట్లు

క్రికెట్‌లో నాలుగు వేల పరుగులు చేయటమే కాకుండా 347 వికెట్లు సంపాదించిన ఘనత ప్రథమ భారతీయుడు కపిల్ దేవ్‌కు దక్కింది. 99 పోటీలలో పాల్గొన్న కపిల్ వికెట్‌కు సగటున 29.01 పరుగులిచ్చి ఈ 347 వికెట్లను సంపాదించాడు.





క్రికెట్‌లో ఎక్కువ క్యాచ్‌లు

క్రికెట్‌లో ఎక్కువ క్యాచ్‌లు పట్టిన ఖ్యాతి సునీల్ గవాస్కర్‌కు దక్కుతుంది. గవాస్కర్ పాల్గొన్న 125 పోటీలలో 108 క్యాచ్‌లు పట్టాడు.

పరుగులకంటే వికెట్లు

క్రికెట్ టెస్ట్ చరిత్రలో పరుగుల కంటే ఎక్కువ వికెట్లు తీసుకున్న ఒకే ఒక ఆటగాడు బి. ఎస్. చంద్రశేఖర్.

సేకరణ: తిలక్

చిదానందం కోపంగా ఇంకేదో అనబోయాడు.

అంతలోనే సి.బి.ఐ. డైరెక్టర్ అక్కడికి హడావుడిగా వచ్చాడు.

"ఫూ! అయితే విషయమిదా మీదాంకా వచ్చినాది అన్నమాట!" అన్నాడు చిదానందం.

"అవును. మీ మనుషులు నలుగుర్ని పోలీసులు పట్టుకున్నారని తెలిసి వెంటనే వచ్చేశాను. ఆ నయనతార వాళ్ళని గుర్తుపట్టిందటగా!" అన్నాడు సి.బి.ఐ. డైరెక్టర్.

అంతవరకూ వాళ్ళ మాటలు వింటున్న యశ్వంత్ మొహం ఆనందంతో వెలిగిపోయింది.

"శభాష్ నయనతారా!" ఆనందం పట్టలేక బిగ్గరగా అన్నాడు.

వెంటనే ఆ గదిలో వున్న ముగ్గురి కళ్ళూ ఒకేసారి అతనికేసి తిరిగాయి.

చిదానందం కసి పట్టలేక ముద్దు చేతుల్లోంచి ఎలెక్ట్రిక్ ప్రాడ్స్ తానందుకుని అతని శరీరానికి బలంగా తగిలించేశాడు.

దాంతో భయంకరమైన విద్యుత్ ప్రవాహం యశ్వంత్ శరీరంనిండా పాకిపోయింది. ఆ బాధ భరించలేక యశ్వంత్ గిలగిలలాడిపోయాడు.

చిదానందం ఆపకుండా ఆ ప్రాడ్స్ అతని శరీరంమీద అలాగే వుంచేశాడు.

సి.బి.ఐ. డైరెక్టర్ కరుణాకర్ ఆ దృశ్యం చూస్తూనే కంగారుగా ముందుకొచ్చి చిదానందాన్ని బలంగా పట్టుకున్నాడు.

"చిదానందం, నీకు మతిపోయిందా" గట్టిగా అరిచాడు.

చిదానందానికి ఆ మాట చెవి కెక్కలేదు. ఆ ప్రాడ్స్ కసిగా యశ్వంత్ శరీరానికి అంటిపెట్టేశాడు.

"చిదానందం అతన్నొదిలేయ్. ఇంకా సేపు అతని కలాగే షా కిచ్చావంటే అతని ప్రాణాలు పోతాయి. ఆ తర్వాత ఆ ఫైలెక్కడుందో నీకు శాశ్వతంగా తెలీకుండా పోతుంది" అతన్ని వెనక్కి లాగడానికి ప్రయత్నిస్తూ మళ్ళీ అరిచాడు కరుణాకర్.

ఆ చివరిమాట చెవిలో పడడంతో చిదానందం చటుక్కున యశ్వంత్‌ని వదిలేశాడు.

"చిదానందం, నీకేం భయంలేదు. ఆ నలుగుర్నీ జైల్లోంచి బయటికి తెచ్చే ఏర్పాటు నేను చేస్తాను. ఈ దేశంలోకల్లా పెద్ద డిఫెన్స్ లాయర్ని నేనేర్పాటు చేస్తాను. నువ్వేం కంగారు పడొద్దు" నచ్చచెబుతున్నట్టుగా అన్నాడు కరుణాకర్.

ఆ మాటలతో చిదానందం కొంత శాంతించాడు.

అంతవరకూ అతని చేతుల్లో నరక యాతన అనుభవించిన యశ్వంత్ రొప్పుతూ నెమ్మదిగా కళ్ళు తెరిచాడు. అతని మొహం బాధతో ఎన్ని వంకర్లు తిరిగినప్పటికీ కళ్ళు మిలమిలా మెరుస్తున్నాయి.

"శభాష్ నయనతారా!" మరోసారి బిగ్గరగా అనుకున్నాడు.

ఈసారి ఆ మాట చిదానందం పట్టించుకోలేదు.

అతని కళ్ళు సాలోచనగా చూస్తున్నాయి.

(ఇంకా ఉంది)

న్యాయచట్టం ప్రశ్నలు-జవాబులు



అడ్వొకేట్: **బి.భాస్కరరావు** ఎం.ఎ.,ఎల్.ఎల్.బి.

కే. శ్రీనివాసులు, రాయదుర్గం.

ప్రశ్న: నేను బి. ఎ. ఫైనల్ చదువుతున్నాను. నేను పదవ తరగతి 1987లో ప్యాస్ అయ్యాను. నా జన్మ తేదీ 30-2-1970 అని వ్రాశాను. మార్కుల లిస్టు హైదరాబాద్‌లో పట్టుకున్నారు. 3-2-1970 అని డి. ఇ. ఒ. ఆఫీసు నుంచి పంపించారు. ఏమి చెయ్యవలెనో సలహా ఇవ్వవలెను.

జవాబు: మీరు పదవ తరగతి 1987లో ప్యాస్ అయ్యారు. ఇప్పుడు బి. ఎ. ఫైనల్ ఇయర్‌కు ఎలా వచ్చారో అర్థం కాలేదు. ఏదైనా మీ యొక్క పుట్టిన తేదీ 3-2-1970గా మార్చ వలెనని కోర్టులో దావా వెయ్యండి.

సరళ

ప్రశ్న: నేను బ్యాంక్‌లో ఉద్యోగం చేస్తున్నాను. షెడ్యూల్డు జాతికి చెందిన అబ్బాయిని వివాహం చేసుకున్నాను. నేను బ్యాంక్ ఆఫీసర్ పరీక్షలో సెలెక్ట్ అయ్యాను. నేను ఎస్. టి. రిజర్వేషన్‌లో కులం సర్టిఫికేట్ పెట్టినట్లయితే నాకు ఆఫీసర్ ఉద్యోగం వెంటనే వస్తుంది. అటువంటి అవకాశం ఉన్నదా? తెలియపర్చ వలెను.

జవాబు: మీరు కులాంతర వివాహం చేసుకున్నందు వలన మీకు ఎస్. టి. రిజర్వేషన్ కోటాలో ఉద్యోగం రావటం కష్టం. కులాంతర వివాహం వలన కలిగిన సంతానమునకు మాత్రం రిజర్వేషన్ వర్తిస్తుంది. భార్యా భర్తలకు వర్తించదు. కాని మద్రాసు హైకోర్టు మాత్రం వెనుక బడిన కులము వానిని కులాంతర వివాహం చేసుకున్న స్త్రీకి, వెనుక బడిన కులాల రిజర్వేషన్ వర్తిస్తుందని కే. ఎస్. అమీనా షఫీర్ కేసులో 1983లో తీర్పు ఇచ్చింది. మీరు ఈ తీర్పు ఆధారంగా రిజర్వేషన్ కొరకు పిటిషన్ పంపండి.

శైలజ, కాకినికోన.

ప్రశ్న: మా నాన్న 18 సంవత్సరముల వయస్సులో 18 తులాల వెండిగ్లాసు, పావుతులం బంగారం ఉంగరం మా నాన్నమ్మ దగ్గర తీసుకొని ఒక ఆమె దగ్గర తాకట్టు పెట్టారు. ఆమె 50 రూపాయలు ఇచ్చింది. ఇప్పుడు మా నాన్నకు 45, మా నాన్నమ్మకు 70 సంవత్సరాలు. మా నాన్నమ్మ వస్తువులు తెచ్చి ఇమ్మని అడుగుతూ వుంది. వడ్డీతో డబ్బు ఇచ్చి తాకట్టు వస్తువులు ఇమ్మంటే ఆమె ఇవ్వలేదు. మీ సలహా కోరుచున్నాను.

జవాబు: మీరు వినియోగదారుని రక్షణ చట్టము (1986) క్రింద డిస్ట్రిక్ట్ ఫోరమ్‌లో కంప్లయింట్ పెట్టండి.

ఎల్. ఎస్. ఆర్. మూర్తి, దుర్గ్.

ప్రశ్న: నేను 1987 సెప్టెంబర్‌లో వెస్పా స్కూటర్ కొరకు 500 రూపాయలు డిపాజిట్ కట్టాను. 14-12-87 తేదీన స్కూటర్ అక్కరలేదని డబ్బు రిఫండ్ చెయ్యవలెనని కాన్పూర్‌లోని లోహియా మిషన్‌వారికి వ్రాశాను. 1988లో వారి ఆర్థిక పరిస్థితి బాగులేదని, మూడు నెలలలో డబ్బు పంపుచున్నట్లు వ్రాశారు. ఇంత వరకు పంపలేదు. ఇక్కడ కన్స్యూమర్ ప్రొటక్షన్ చట్టము క్రింద జిల్లా ఫోరములేదు. మీ సలహా కోరుచున్నాను.

జవాబు: వినియోగదారుని రక్షణ చట్టము (1986) క్రింద మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నియమావళి జారీ చేసినట్లు లేదు. అక్కడ జిల్లా ఫోరమ్ లేనిదే మీరు కంప్లయింట్ పెట్టడానికి అవకాశం లేదు. కాబట్టి మీరు దావా వెయ్యవచ్చును.

పి.వి.ఎన్. మూర్తి, న్యూఢిల్లీ.

ప్రశ్న: మీరు ఒక ప్రశ్నకు జవాబుగా వీలునామా కర్త మరణించిన తర్వాతకూడా రిజిస్ట్రేషన్ చెయ్యించవచ్చునని సమాధానం ఇచ్చారు. వీలునామా కర్త మరణించిన తర్వాత వీలునామాను ఫోర్జరీచేసి రిజిస్ట్రేషన్ చెయ్యించవచ్చునుకదా? దీనికి మీ సమాధానం ఏమిటి?

జవాబు: భారతీయ రిజిస్ట్రేషన్ చట్టము (1908)లోని 40 (1) సెక్షన్ ప్రకారం మరణశాసనం వ్రాసి మరణించిన తర్వాత ఈ మరణశాసనమును అమలు చేయుటకు నిర్ణయింపబడిన ఏ వ్యక్తి అయినా మరణశాసనమును రిజిస్ట్రేషన్ చెయ్యవలెనని రిజిస్ట్రార్‌కు లేక సబ్ రిజిస్ట్రార్‌కు సమర్పించవచ్చును. ఈ విషయంలో 1943లో మద్రాసు హైకోర్టు ఫుల్ బెంచ్ తీర్పు చెప్పింది. మరణశాసనం వ్రాసి మరణించిన తర్వాత అతని యొక్క మైనర్ భార్య తరపున ఆమె తండ్రి మరణశాసనమును రిజిస్ట్రేషన్ చెయ్యించవచ్చునని హైకోర్టు తీర్పు చెప్పింది. ఇక వీలునామాను నిజమైనది అవునా కాదా అన్న విషయమై వివాదము ఏర్పడినప్పుడు దానిని కోర్టు జాగ్రత్తగా విచారణచేసి నిర్ణయించాలని 1983లో ఒరిస్సా హైకోర్టు తీర్పు చెప్పింది.

ఆంధ్రసచిత్ర వారపత్రిక

న్యాయ చట్టం-ప్రశ్నలు జవాబులు

ప్రశ్న: ....

పేరు: ....

పూర్తి చిరునామా: ....

....

నాటి మేటి హీరో నారాయణరావు



తెలుగు చిత్రసీమలో సుమారు ఒక దశాబ్దకాలం (1940-50)పాటు తన అసమాన నటనాకౌశలంతో, నిండైన రూపవిలాసాలతో ప్రేక్షకులను సమ్మోహపరచిన మహానటుడు నారాయణరావు. ఇతను నటించిన కొన్ని చిత్రాల్లో పాత్రలు యీనాటికీ స్మృతిపథంలో మెదులుతునే వుంటాయి. దేవత(41)లో భావకవి, స్వర్గసీమ(45)లో నరేన్, ముగ్గురు మరాఠీలు(46)లో పెద్దన్న, మనదేశం(49) లో దేశభక్తునిగా, జీవితం(50)లో గురజాడ గిరీశంలాంటి మూర్తి, లక్ష్మమ్మ(50) లో వెంకయ్యనాయుడు, మొదటిరాత్రి(50)లో లారీడ్రైవర్, గంగా-గౌరీ సంవాదం(58)లో ఈశ్వరుడుగా నారాయణరావు ఒక పాత్రకు మరొకపాత్ర సంబంధంలేని వైవిధ్యమైన పాత్రలను ఎంతో చక్కగా నటించి ప్రేక్షకులను ఎలా అలరించేడో చూచినవారికే తెలుసు! ప్రతిభావంతమైన నటనను అగపర్చి ప్రేక్షకులచే తెలుగుతెర ఉత్తమ నటుడనిపించుకున్నాడు నాడు.

సినిమారంగంలోకి రాకముందు మైసూరు రాష్ట్రంలో రైల్వేలో ఉద్యోగంచేసేవాడు. ఎప్పుడూ కార్మికసంఘాల ప్రగతిగురించి, కాంగ్రెసుసంస్థ కార్యకలాపాలు గురించి తీవ్రంగా చర్చిస్తుండేవాడు. అంతవరకు తనకు నాటకరంగ ప్రవేశం లేదు. నటనగురించి ఆసక్తిలేదు.

ఒకసారి ఏదో పనిమీద మద్రాసు వచ్చి హోటల్‌లో ఉపహారంచేస్తున్నాడు. ఒక వ్యక్తి దృష్టి నారాయణరావుపై పడింది. కలిసి మాట్లాడి తమ కార్యాలయానికి రమ్మనిచెప్పి చిరునామా యిచ్చి వెళ్లిపోయాడు.

నారాయణరావు వారి కార్యాలయానికి వెళ్లాడు. అక్కడవున్నవారంతా 'బాగున్నాడు. పనికొస్తాడు' అన్నారు. అంతే! వెంటనే తమ చిత్రంలో నాయకపాత్రధారివి నీవే అన్నారు. ఆ కలసిన వ్యక్తి ఆనాటి ప్రముఖ దర్శకుల్లో ఒకడైన ద్రోణంరాజు చినకామేశ్వరరావు. ఆ చిత్రం పేరు 'జీవనజ్యోతి'(40).

రైల్వే ఉద్యోగానికి రాజీనామా యిచ్చి, సినిమారంగంలో నట జీవితాన్ని ఆరంభించాడు.

అంతవరకు మన తెలుగు చిత్రరంగంలో నాటక నటులే నటిస్తూ వస్తున్నారు. ఏమాత్రం నాటక అనుభవంలేని నారాయణరావు చిత్రసీమలో సహజధోరణి నటనతో పాత్రధారణచేయడానికి అంకురార్పణ గావించాడు. నిర్మాత-దర్శకులను, ప్రేక్షకలోకాన్ని మెప్పించగలిగాడు.

మరపురాని కళానిధులు!

'మనదేశం' చిత్రంలో
కృష్ణవేణి, నారాయణరావు



రాజా శాండో దర్శకత్వంలో 'చూడామణి'లో నటించాడు. ఈ రెండు చిత్రాలు చూచిన బి.ఎన్.రెడ్డి - నారాయణరావులో ప్రతిభని గుర్తించి తన 'దేవత' చిత్రంలో ప్రధానపాత్ర నిచ్చాడు. ఈ చిత్రంతో నారాయణరావు పేరు దేశమంతటా తెలిసింది.

వాహినీసంస్థ తీసిన కె. వి. రెడ్డి దర్శకత్వంలో "భక్తపోతన"(43)లో శ్రీరాముడు భూమిక నారాయణరావు ధరించాడు. ఆ వేషంలో నారాయణరావు సాక్షాత్తు రాముడే అనిపించాడు. అంత అందంగా వాల్మీకి వర్ణనకి తగ్గట్టు కనిపించాడు.

శోభనాచలవారి 'చెంచులక్ష్మి'(43)లో కమలాకొట్నీస్‌తో ప్రధాన నాయకుడిపాత్ర నటించాడు. దీనబంధు(42)లో నటించాడు.

జగదీశ్ ఫిలింస్‌వారి 'తాసిల్దార్'(44) చిత్రంలో తన నటనలో చాలా అభివృద్ధి కనపర్చాడు. తాసిల్దార్ హోదాలో వున్న తనకు పల్లెటూరిపిల్ల (భానుమతి) భార్యగా కొనసాగడం యిష్టంలేక, అధునికయువతి వన్నెల విసనకర్రయిన (కమలా కొట్నీస్)దానితో ప్రేమాయణం కొనసాగిస్తాడు. తాసిల్దార్ పాత్రలో నారాయణరావు నటన మహోన్నత శిఖరాలకు వెళ్లింది.

మళ్లీ బి.ఎన్.రెడ్డి తన 'స్వర్గసీమ'(45)లో నారాయణరావుకు హాస్యం - దుష్టస్వభావం మిళితమైన ఒక కొత్తతరహా పాత్ర సృష్టించాడు. చిత్రంలో నారాయణరావు ఎంతగొప్పగా నటించేడో చెప్పడానికి మాటలు చాలవేమో అనిపిస్తుంది! భానుమతి-నారాయణరావు కలిసి నాట్యంచేసే 'గాజులపిల్ల నాటిక' లో వీరిద్దరూ కలసి పాడే యుగళం వుంది. నారాయణరావుకు ఘంటసాల నేపథ్య గానం అందించాడు. ఇదే ఘంటసాలకు తొలిసారి నేపథ్యగానం.

ప్రతిభావారి 'ముగ్గురు మరాఠీలు' (46)లో పెద్దన్నగా నారాయణరావు, చిన్న తమ్ముడిగా నాగేశ్వరరావు నటించారు. ఈ పాత్రపోషణ ఎంతో హుందాగా పోషించాడు.

నటి కృష్ణవేణి ఎం.ఆర్.ఎ.ప్రొడక్షన్స్ పేరిట 'మనదేశం'(49) ప్రసాద్ దర్శకత్వంలో తీసింది. నారాయణరావు-కృష్ణ



యూనిట్స్‌గా ...ఐన షూటింగ్ ఈ ...లు." అన్నారు మణివణ్ణన్. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో జి. మట్టయ్య నిర్మిస్తున్న జి.ఎం.టి. ప్రొడక్షన్స్ "అగ్రిమెంట్" చిత్రంలో నాగబాబు, అనూష, శరత్ కుమార్, ప్రసాద్‌బాబు, వేలు, చిట్టిబాబు, అనూజ, దుర్గ, విజయదుర్గ, వినీల, ప్రతిభ, మణివణ్ణన్ నటిస్తున్నారు. వేటూరి గీతాలు, కీరవాణి సంగీతం, డి. శంకర్ ఛాయ, ఎ. కళ్ళి శిల్పం, డి.కె.ఎస్. బాబు నృత్యాలు, రవి సాహసాలు, పెన్మంటి రమణబాబు నిర్వహణ, పి. వెంకటేశ్వరరావు కూర్పు తెరవెనుక హంగులు.

"ధర్మక్షేత్రం"

"డిసెంబర్ 21 నుండి 31 వరకు ఫస్ట్ షెడ్యూల్ జరిపాం. జనవరి 15-31, ఫిబ్రవరి 11-28 షెడ్యూల్స్‌తో షూటింగ్ పూర్తవుతుంది." అన్నారు ఎ. కోదండ రామిరెడ్డి. ఈయన దర్శకత్వంలో కె.సి. రెడ్డి నిర్మించే రాజీవ ప్రొడక్షన్స్ "ధర్మక్షేత్రం" చిత్రంలో బాలకృష్ణ, దివ్యభారతి, జె.వి. సోమయాజులు, రామిరెడ్డి, జనార్ధన్, దేవన్ ప్రభృత నటవర్గం. పరుచూరి సోదరులు కథ, మాటలు రాశారు. ఇళయరాజా సంగీతం, విన్సెంట్ ఛాయ, శ్రీనివాసరాజు శిల్పం, కె. సదాశివరావు సంయుక్త దర్శకత్వం, విజయన్ సాహసాలు, ఆనంద్- మధు సహకార దర్శకత్వం, సత్యం- వెంకటేశ్వరరావు ప్రొడక్షన్, డి. వెంకటరత్నం కూర్పుతో కె. సుబ్బారెడ్డి సమర్పణ.



"తల్లిదండ్రులు" ఫిబ్రవరిలో

బాలకృష్ణ, విజయశాంతి నాయకా నాయికలుగా తాతినేని రామారావు దర్శకత్వంలో అనుమోలు వెంకట సుబ్బారావు నిర్మించే ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ "తల్లి దండ్రులు" చిత్రానికి హైదరాబాద్, రాజమండ్రి పరిసరాలలో చిత్రీకరణ జరిగింది. గుమ్మడి, సత్యనారాయణ, జగ్గయ్య (గెస్ట్), పరుచూరి వెంకటేశ్వరరావు, సాక్షి రంగారావు, విజయన్, విద్యాసాగర్, వినోద్, నర్రా వెంకటేశ్వరరావు, రాజ్‌వర్మ, రాజా, భీమేశ్వరరావు, మదన్‌మోహన్, గుర్రప్ప చౌదరి, జయంతి, శ్రీలక్ష్మి, తాతినేని రాజేశ్వరి, రమణి, సుధ, కల్పనారాయ్, మాస్టర్ తరుణ్, బేబీ సుజిత పాల్గొన్నారు. పరుచూరి సోదరులు కథ, మాటలు రాశారు. వేటూరి, సీతారామ శాస్త్రి గీతాలను చక్రవర్తి స్వరపరిచారు. వి.ఎస్. సుందరం ఛాయ, తోట తరణి శిల్పం, విజయన్ సాహసాలు, సుందరం- రఘురాం నృత్యాలు, కృష్ణస్వామి- బాలు కూర్పుతో డి. బ్రహ్మానందరావు ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్.

(జి. వి. జి.)

సీరియల్

భారత మహాకవి

భాగవతుల సుబ్రహ్మణ్యం

ఇంతవరకూ సాగిన కథ-14 : చాళుక్య ప్రభువు రాజరాజనరేంద్రుల కులబ్రాహ్మణుడు నన్నయభట్టారకుడు. సోమేశ్వర త్రైలోక్య మల్లుడు రాజ్యబహిష్కరణ చేసిన నారాయణభట్టు - నన్నయద్వారా రాజాశ్రయం సంపాదించి అగ్రహారాలు దానంగా పొందుతాడు. నన్నయ రచించిన ఆంధ్రమహాభారతంలోని కొన్ని పర్వాలను రాజరాజనరేంద్రుడు విని సంతృప్తి చెందుతాడు. త్రైలోక్య సోమేశ్వరుడు- రాజరాజ నరేంద్రుల మధ్య జరిగిన పోరులో నన్నయ మరణిస్తాడు. ఆ వార్త రాజరాజును కృంగదీస్తుంది. నన్నయ మరణానంతరం మహాభారతాంధ్రీకరణ అవిచ్ఛిన్నంగా సాగేందుకు రాజరాజనరేంద్రుడు ఏర్పాట్లు చేస్తాడు.

(గత సంచిక తరువాయి)

నన్నయ భారతంలోని కొన్ని పద్యాలు నన్నెచోడుని చెంతకు వచ్చాయి...

అవి చూసిన నన్నెచోడుడు వాటి రసమాధుర్యాన్ని ఆస్వాదించినా, మిగిలిన భారతం పూరించాలన్న ఉత్సాహం కలగక ఉపేక్ష వహించాడతడు. కారణం- అది పూర్తిగా వైదిక సాంప్రదాయానుగుణంగా వుండడమే! ఈలోగా పట్టుదలతో తన కావ్య రచనా నిమగ్నుడయ్యాడు.

'కుమార సంభవా'నికి విశేషాదరణ తన కాలంలోనే లభిస్తుందని నన్నెచోడుడూహించ లేదు. అది కర్తృత్వ వైశిష్ట్యమే! ఆంధ్ర సాహితీ లోకానికి మహిమాన్వితంగా భాసించాడా రాజరాజు. 'ఒరయూరి' అధిపతిగా- 'కవిరాజ శిఖామణి'గా- తొలి రాజ కవిగా-ఆ టెంకణాదిత్యుడు విశేష ప్రాభవాన్ని గడించాడు.

తన కంత పేరు ప్రఖ్యాతులార్జించిన కుమారసంభవంలో ఆదికవి నన్నయ ఛాయలు ఎంత వద్దనుకున్నా కన్పించసాగాయి. అది తనకిష్టం లేకున్నా- ఆ ప్రభావం బలిమిన తనను అలుముకుంది.

ముఖ్యంగా ప్రాంతీయ ధోరణి.

ఆంధ్ర భారతంలో నన్నయ కావాలనే గోదావరీ తీరం- తత్పరిసర క్షేత్రాలు వర్ణించి తెనుగుదనం తెచ్చాడు. నిజానికి భారత కథ తెలుగునాట జరిగింది కాదు గదా!

అందులోని పాత్రలూ తెలుగువారివి కావు. అయినా "ఇదిక్కడే జరిగిందా? ఈ పాత్రలు ఇక్కడివేనా?" అన్పించేలా రచించాడా- లేదా?

తాను మాత్రం ఆ విధానమే ఎందుకవలంబించ కూడదు? అనుకున్నాడు నన్నెచోడుడు.

ఫలితం- కుమారసంభవం అచ్చ తెనుగుదనం నిండిన కావ్యమై పరిఢవిల్లింది. ముఖ్యంగా గౌరీ మహేశ్వర వివాహ ఘట్టంలో తెలుగుదనం విస్తృతమైంది.

అలాగే, నానా రుచిరార్థ సూక్తి నిధి అయిన నన్నయభట్టారకుడు ప్రయోగించినట్లు- రచనలో సూక్తులను ఎడనెడ తానూ ప్రయోగించ దల్చుకున్నాడు.

'మృదురీతి సూక్తు లింపాదరింప మేలిల్లు భావమ్ము నెలమి ప్రీత్యావహంగా' కథా కథనాలు సాగించాడు.

"చతురోక్తుల నుతపద బహు
గతుల నలంకార భావ కాంతి రసార్ద్రో
న్నతి గృతి నతి రసికులు వర
సతి గతి నెరిగింప వలదె సౌభాగ్యమునన్"

అని భావించిన నన్నెచోడుని వద్ద కొచ్చిన నన్నయ భారతాంధ్రీకృతి భాగం, అతడి రచనపై విశేష ప్రభావాన్ని చూపించింది.

కాని, వివిధ ప్రాంతాల్లో- పలు రీతుల కృతులు వెలయిస్తున్న కవుల చేతులు మారి వచ్చిన భారత పద్యాలు నన్నెచోడుని చెంత చేరినపుడు 'శైవ వైష్ణవ కవిత్వ భేదాభిప్రాయం' పెద్ద భిత్తికగా నిలబడింది.

నిజానికి నన్నయ అర్పించేది- దక్షారామ భీమేశుని....

మిత్రత్వం వున్నదేమో- కర్ణాట నారాయణభట్టుతో...

కృతి చూస్తే- శ్రీకృష్ణ సూత్ర ధారత్వం వున్న మహాభారతం...



తిక్కన
చిత్రకారుడు: శ్రీ అంకాల సుబ్బారావు

ద్వైత భావన నన్నయదని, అద్వైతి నన్నెచోడుని ఊహ...

విధానపరంగా నన్నయ తనకు వైరి అయినపుడు, అతని కవిత్వంతో నూ తనకు శతృత్వమే!

వైరి వ్రాసిన కవిత్వంతో తనకు పనేమిటి?

దానిని తానెందుకు పూరించాలని ఉపేక్షించాడు నన్నెచోడుడు.


★ ★ ★ ★ ★

'ఒరయూరు' నుంచి ఊళ్ళు తిరిగి మళ్ళీ చేతులు మారిన కొన్ని భారత పద్యాలు వేములవాడ భీమకవి కంట పడ్డాయి.

భారతాన్ని తెనిగించమని కోరిన రాజరాజనరేంద్రుడు, తన తండ్రి భీమేశుని భక్తుడు కావడం చేత తానే భారత రచన కొనసాగించ సమకట్టాడు భీమకవి.

"బిసరుహ గర్భు వ్రాతను, విష్ణుని
చక్రము, వజ్రి వజ్రమున్
దెసలను రామబాణము, యుధిష్ఠిరు
కోపము, మౌని శాపమున్
మసకపు బాము కాటును, కుమారుని
శక్తియు, గాలుదండమున్
బశుపతి కంటి మంటలును, బండిత
వాక్యము రిత్తవోవునే?"

అనే భావం వున్న భీమకవి మహా



రాజసంగా ఆరంభించి , విరాటపర్వంలో కొంత భాగం వెలయించారు. కాని తాను సహజంగా పండితుడే! కవిత్వం చెప్పింది తక్కువ. కవికి ఉపజ్ఞ ఎక్కువగా వుండాలి. ధారాశుద్ధి అవసరం. అదీగాక భారతం వంటి మహేతిహాస రచనపై సాధికారికత అందరికీ సిద్ధించదు. భీమకవి భారత రచన తుదముట్ట సాగలేదు.

ఇంతలో -

పులి మీద పుట్రలా జాను కవితా- దేశి కవితా వాదాలు దేశంలో చెలరేగసాగాయి.

నన్నయ ఉరుతర గద్య పద్యోక్తుల కంటి, సరసమైన జాను తెనుంగున ద్విపదలు బయల్దేరాయి.

భీమకవి కవిత్వం ఎవరికీ రుచించ లేదు. ప్రజలు మెచ్చని కవిత్వం ఎందుకని భీమకవి భారత రచన కొనసాగించే సాహసం చెయ్యలేకపోయాడు. తన భారతాంధ్రీకృతిని ఎవరూ మెచ్చకపోగా పైగా పరులు స్పృశించిన కావ్య రచన చేస్తున్నాడని ఎద్దేవా చేయడం భీమకవి సహించలేకపోయాడు.

దేశ దేశాలు తిరిగినా- భారతాంధ్రీకృతి రాజ రాజ నరేంద్రుని స్వప్నం ఫలించ కుండానే రాజమహేంద్రికి చేరుకుంది.

మొత్తంమీద ఈ సంచారంలో - ఆంధ్ర భారతం పూరించడం కోసం, రాజరాజు ప్రతులు తీయించి పంపిన పద్యాలు కొన్ని నెల్లూరు సీమకు- కొన్ని అద్దంకి సీమకు- కొన్ని ఒంటిమిట్టకు పయనించాయి. ఆ పద్యాల్లోని మాధుర్యానికి కొన్ని తాళ పత్రాలు చౌర్యానికి గురి య్యాయి. దాదాపు మూడు పర్వాల్లోంచి వందకుపైగా రాజరాజు పద్యాలు లిఖింపించి పంపితే, కేవలం పాతిక పద్యాలు తిరిగి రాజమహేంద్రికి చేరాయి. ఒక్క నెల్లూరిసీమలోనే నలభై పద్యాల ప్రతులు మాయం అయ్యాయి. ఆహా! పండితులలో నూ చోరులున్నారుగదా!

(అయితే ఒక్క సుగుణం- నాటి పండితుల్లో, కవిత్వాన్ని ఆస్వాదించే మక్కువకొద్దీ లిఖిత ప్రతిని స్వంతం చేసుకొనేంత వరకే ఈ చౌర్యం పరిమితం. అంతేతప్ప భావాన్ని చౌర్యంచేసే దౌర్భాగ్య స్థితి మాత్రం వారికి లేదు. భద్రంగా దాచుకుని, తృప్తి తీరేంతవరకూ మళ్లీ మళ్లీ చదువుకోడానికే చౌర్యం చేసే పండితులు వారు.)

అరణ్యపర్వంలో నన్నయ ఘంటం ఆగిపోయిన 'శారద రాత్రులు జ్వల' పద్యం చదలువాడ ప్రాంతంలో జారి పోగా, అది సభా పర్వాల్లోని రసవత్తర పద్యాలు ఓ పది వరకూ నెల్లూరులో నిలిచిపోయాయి.

* * * * *

48

జగద్బాంధవుడికి గీతికలతో అర్ఘ్యం ఇస్తూ, కలకూజితాలు కాంతార శాఖ ల్లోంచి రివ్వు రివ్వున ఎగసి వస్తున్నవేళ...

బాలార్క ప్రభాకలిత దిగ్వలయం ఎంతో సుందరంగా వుంది....

'వృత్తం యత్నేన సంరక్షేత్'



ధర్మ సందేహాలు

రచయిత సమాధానాలు

పులగం చిన నారాయణ, రాజమండ్రి.

ప్ర: మహా భారతానికి ముగింపు నిచ్చిన కవి అసలు ఎవరు?

జ: ఇది చాలా చిన్న ప్రశ్నే అయినా అర్థవంత మైన ప్రశ్న. వాస్తవానికి అరణ్యపర్వ శేషం పూర్తి చేసినందువల్ల ఎర్రననే ముగింపు నిచ్చిన కవిగా పేర్కొంటారు. కాని అనుశాసనిక పర్వం - స్వర్గారోహణపర్వం దాకా తుదముట్ట రచించిన తిక్కనయే అసలు సిసలు ముగింపు నిచ్చిన కవి- అని విజ్ఞుల అభిప్రాయం.

పి. శ్రీనివాసరావు పట్నాయక్, రాజాం.

ప్ర: నన్నయ నవల వ్రాస్తే... ఎలా వుండుంది? ఎలా వుండేదంటారు మీరు?

జ: ఈ ఊహ పేరడీల శ్రీరమణగారికి ఏనాడో వచ్చేసింది. ఆయన దీనిమీద సరదాగా ఓ స్కెచ్ కూడా రాసినట్టు గుర్తు. ఆయన మాటల్లోనే అక్కడక్కడా, చెప్పాలంటే..."అలా జరిగివుంటే భారతం తొట్ట తొలి తెలుగు నవల అయివుండేది. అంతేగాక రాస్తూ రాస్తూ మధ్యంతరంగా నవలని నిలిపేసి, పాఠకుల మనో మందిరాలలో వుత్కంఠల తుపాను రేపిన తొలి నవలా రచయిత నన్నయ అయి వుండేవాడు... ఇంకోమాట! అసలు ఇలాగ 'శ్రీమదాంధ్ర మహా భారతం' అని పేరెందుకు పెట్టేవాడు? పాఠకులకి నచ్చే విధంగా, ముఖ్యంగా లేడీస్‌కి పట్టే విధంగా 'ఓ అన్నదమ్ముల కథ' అనో 'ఓ పతివ్రత కథ' అనో పెట్టేవారు. ఇంకా [illegible] వుండాలనుకుంటే సంపుటిగా 'ఓ భార్య - ఐదుగురు భర్తలు' అని పెట్టేవారు.

...మహా [illegible] లోకి వస్తే, నన్నయ రాసిన రెండున్నర పర్వాల్లోనూ [illegible] వుంది. శకుంతలా దుష్యంతుల [illegible] వుంది. మయసభా పర్వాన్ని [illegible] అటు [illegible] కులూ - ఇటు పాఠకులూ ఆదరించేవారు. [illegible] నన్నయ్యా - [illegible] [illegible] ఉన్నాయి కనక [illegible] రచనగా గొప్పపేరు [illegible] పేది... [illegible] అదేం వుంది కనక, నన్నయ రాసిన నవలని కొంత మంది 'పరమ' వాళ్ళు [illegible] చేసివుండేవారు...

-ఇలా [illegible] సరదాగా సాగింది. గుర్తున్నంత వరకు పేర్కొన్నాను. మొత్తం అంతా చదివితే చాలా నవ్వొస్తుంది.

పక్కి గోపీనాథ్, హైదరాబాద్-29.

ప్ర: నన్నయకు లభించిన సంస్కృత భారతం, సాక్షాత్తు వ్యాస భగవానుడు లిఖించినదేనా?

జ: ఇది చాలా క్లిష్టమైన ప్రశ్న. భారతం ప్రతులు ఉత్తర-దక్షిణ భారత దేశంలో భిన్న రీతుల్లో వున్నాయి. శ్లోకాల సంఖ్యలోనూ తేడాలున్నాయి. నన్నయ ఏ ప్రతిని అనుసరించాడో స్పష్టంగా [illegible] సాధ్యంకాని పని. కాని ప్రచారంలో వున్న ప్రతులకంటే నన్నయ అనుసరించిన ప్రతి [illegible] డాక్టర్ దివాకర్ల వెంకటావధాని గారి వంటి పండితుల అభిప్రాయం.

పి. వి. నాగేంద్రకుమార్, కమలానగర్, హైదరాబాద్.

ప్ర: తెలుగు భారతంలో నన్నయ స్వతంత్రించి [illegible] ఏమైనా వున్నాయా?

జ: చాలా వున్నాయి. నన్నయకు ఆంధ్రాభిమానం [illegible]. [illegible] అర్జునుడి తీర్థయాత్ర [illegible] ఆంధ్రదేశపు నదుల ప్రస్తావన [illegible] 'దక్షిణ గంగ నాఁ [illegible] గోదావరియు జగదాధ్యమైన [illegible]' అని ప్రయోగించి వాడ్ని తెలుగు [illegible] ○

విత్త మేతి చ యాతి చ
అక్షీణో విత్తతః క్షీణో
వృత్తస్తు హతో హతః

(సదాచారాల్ని గొప్ప ప్రయత్నంచేసి అయినా సరే రక్షించాలి. సంపద వస్తుంటుంది. పోతుంటుంది. ధనం లేకపోయినా సరే! సద్వర్తనుడు ఐశ్వర్యవంతుడిగానే పరిగణించబడ తాడు. కాని ధనం వుండి కూడా సదాచారం లేకపోతే క్షీణుడే!)

విదురుడి ముఖతః వ్యాసుడు పలికించిన సూక్తిసుధను మననం చేసుకుంటూ, ఏనాకిని తీరం వెంట ఉదయ వ్యాహ్యాళికి బయలుదేరాడు. వెలనాటి చోళభూపతి మనుమసిద్ధి.

నెల్లూరు రాజధానిగా దక్షిణాపథాన్ని పరిపాలించిన ఈ చోళశాఖకు మధురాంతక పొత్తపిచోడ, గండ గోపాల బిరుదాంకిత కరికాల చోళుడు మూల పురుషుడు. కావేరీ నదికి మొట్ట మొదటిసారిగా ఆనకట్ట కట్టించింది ఇతడే!

మనుమసిద్ధి పూర్వీకులందరూ గొప్ప పరిపాలనా దక్షులు. మనుమసిద్ధి తండ్రి తిక్క నృపతి మహాపరాక్రమవంతుడు. శంభురాజు తదితరులను జయించి రాజ్యాన్ని విస్తరింప జేశాడు. కర్ణాట ప్రభువు త్రైలోక్య సోమేశ్వర మల్లుని సంపూర్తిగా జయించడంతో, చోళప్రభువు కులోత్తుంగుని పక్షం వహించాడు తిక్కనృపతి.

(తన పితృవ్యుడు విజయాదిత్యుడి మరణానంతరం కులోత్తుంగుడు తన రెండో కొడుకైన ముమ్మడి చోళునికి వేంగి రాజ్యాభిషేకం చేశాడు. శా. శ. 998లో జననాథపురంలో పింగళనామ సంవత్సర శ్రావణ బహుళ దశమి బుధవారం పట్టాభిషిక్తుడైన ఇతడు ఒక్క ఏడాది మాత్రం రాజ్యం చేసి వైరాగ్యం కొద్దీ తండ్రి దగ్గరకు వెళ్ళిపోయాడు. ఆ తర్వాత కులోత్తుంగుడి మూడో కొడుకు కుమార వీర చోళుడు వేంగిరాజుగా వెళ్ళాడు. ఈలోగా చోళ రాజ్యానికి కులోత్తుంగుని పెద్ద కొడుకు రాజరాజ చోడగంగడు రాజయ్యాడు. ఒక పక్క కర్ణాట సోమేశ్వరుడితో వైరం కొనసాగుతూనే వుంది. వెలనాటిచోళ విదురభూపతి పాండ్యరాజు కలిసి కుమార వీరచోళుని పరిమార్చారు. మధురాంతకి దేవి యందు ఏడుగురు కొడుకుల్ని కన్న కులోత్తుంగుడికి తొలిసారిగా పుత్రశోకం దెబ్బ ఎలాంటిదో తెలిసి వచ్చింది. చోడగంగ దేవుడే రెండు రాజ్యాలూ ఏడేళ్ళపాటు పరిపాలించాడు. కాని దక్షత లోపించడంతో అంతఃకలహాలు- దురాక్రమణలు అణచలేక పోయాడు. చోళ రాజ్యాన్నైనా పటిష్ఠంగా పరిపాలించాలన్న తండ్రి సూచన మేరకు తాను కంచిలోనే వుండి, తమ్ముడు వీరచోడుణ్ని పంపించాడు. అతడు చక్రకూటం వద్ద కర్ణాట సోమేశ్వరుడి సేనలతో పోరాడుతూ హతుడయ్యాడు. కర్ణాట సోమేశ్వరుణ్ని వధించాలన్న కులోత్తుంగుడి ఆశలు భగ్నమయ్యాయి. ఆ మనోవేదనతోనే కులోత్తుంగుడు కాలం చేశాడు.

తన తండ్రి మరణ సమయంలో తీరని

కోరికగా మిగిలిపోయిన 'కర్ణాట విజయం' తాను సాధించి తీరాలన్న పట్టుదలతో చోడగంగ దేవుడు. చిన్న చిన్న రాజుల సహాయాన్ని అర్థించడానికైనా వెనుకాడ లేదు. అప్పటికే దక్షిణాపథమంతా పెక్కు చిన్న రాజ్యాలుగా విడిపోయి వుంది. పాండ్యులు- హోయసలులు రాజ్యాలను స్థాపించి పటిష్ఠం చేసుకున్నారు. వెలనాటి చోళులు వేంగినాటి చాళుక్యులతో మైత్రి నెరపుతున్నారు.

శాలివాహన శకం 1008 నుండి తెలుగుచోళ (వెలనాటి చోళ) రాజ్యాన్ని, నెల్లూరు రాజధానిగా పరిపాలించిన తిక్కనృపతి చోడగంగ దేవునికి అపరిమితంగా సాయం చేశాడు. 'చోళ స్థాపనాచార్య' బిరుదు వహించిన ఈ తిరుక్కాళత్తి నాథుడు (వికృతి రూపం- తిక్కడు) కర్ణాట సోమేశ్వరుడిపై విజయం సాధించిన అనంతరం, తన నిర్వక్ర పరాక్రమ ప్రాభవాన్ని చాటి చెప్పే విజయ శాసనం కంచిలో ప్రతిష్ఠించాడు. ఆ సమయంలోనే- కంచిలో అలజడి లేవదీసిన హోయసల (కర్ణాట) సోమేశ్వరుడిపై పాండ్యులకు కూడా కన్నెర్రగా వుంది. ఆ తర్వాత కూడా హోయసలులకు - పాండ్యులకు మధ్య యుద్ధాలు సాగాయి. దాదాపు వందేళ్ల తర్వాత ఎప్పుడో కన్ననూరు దగ్గర జరిగిన యుద్ధంలో పాండ్యులు

భారత మహాకవిత్రయం

హోయసలులను పూర్తిగా జయించారు. వెలనాటి చోళులతో ముఖ్యంగా తిక్కనృపతి అధ్వర్యంలో ఎక్కువకాలం సాగిన ఇటువంటి యుద్ధాల వల్ల మనుమసిద్ధి రాజ్యాభిషిక్తుడయ్యే నాటికి నెల్లూరి ఖజానా ఖాళీ అయ్యే పరిస్థితి దాపురించింది కూడా!)

తిక్కనృపతికి ఈ యుద్ధాల్లో అపారమైన మంత్రాంగ సమాలోచనలతో కుడిభుజంగా నిలిచిన వాడూ, మహామాత్యుడూ కొట్టరువు కొమ్మన. అతడి ప్రభుభక్తి అగణితం. అది ఎంతటి పరాకాష్ఠకు చేరుకుందంటే, ప్రభువే సాక్షాత్తు ప్రత్యక్ష పరమేశ్వరుడని భావించేటంత. అందుకే తన కొడుకుక్కూడా ప్రభువు పేరే పెట్టుకున్నాడు. అతడే తిక్కన.

కొమ్మన సోదరుడూ, సమస్త సైన్యాధిపుడూ అయిన సిద్ధయామాత్యుడు కూడా ప్రభు భక్తి పరాయణుడే! అతడూ తన పుత్రుడికి 'తిక్కన' అనే నామకరణం చేశాడు. కరవాలాన్ని మెరుపు తీగలా ఝుళిపించి ఖడ్గతిక్కనగా చిన్ననాడే ఖ్యాతి గాంచిన ఖడ్గ విద్యా విశారదుడితడే!

"ఎప్పుడో పల్లవుల కాలంలో 'విక్రమ సింహపురం'గా భాసించినదీ నెల్లూరు?... ఈ సుప్రయోగానది మాత్రం (పెన్న) లేక పినాకిని)?.... తన తీరాన ఎందరో రాజులను, రాజవంశాలను చూసిన మౌనసాక్షి కాదా?...."

మనుమసిద్ధి గర్వంగా తన సీమ వైపు దృష్టి సారించి రోమాంచితుడయ్యాడు.

స్వస్థలౌన్నత్యాన్ని తలుచుకుంటే చాలు! ఎందుకో ఈ భౌతిక శరీరానికింత పులకింత?...

దేహధారులకి- ముఖ్యంగా ఆలోచనా, మనస్సూ వున్న మానవ మాత్రులకి భావం కలగ్గానే ఎంత మధురానుభూతి?...

భటవర్గం కూతవేటు దూరంలో, చారచక్షువై వెన్నంటి వస్తోంది.

అడుగులు క్రమబద్ధంగాను- గంభీరంగాను మహారాజుసంతో పడుతున్నాయి...

ప్రభాతపు ఆహ్లాద వీచికలు గిలిగింతలు పెడుతూన్నాయి... ఆ మహారాజు మానసం సూక్తిరత్నాలను అన్వేషిస్తోంది...

నదీతీరం వెంట సాగుతున్నా, ఊహలు కావ్యానురక్తాలై వున్నాయి. గ్రంథాసక్తి అపరిమితంగా వున్న మనుమసిద్ధి మహారాజుకు వ్యాస భారతం నిత్య పారాయణ గ్రంథమై, అందులోని నానారుచిరార్థ సూక్తులు నిరంతరం ఆచరణీయాలయ్యాయి.


మనుమసిద్ధి మనస్సంతలోనే అతని దాయాదుల మీదకు మరలింది.

అక్కన్న- బయ్యన్న లెంత గుండెలు దీసిన బంటులు? కాలిలో విరిగిన ముల్లు వుండై సలుపుతున్నట్టు, తనను బాధిస్తున్న వాళ్ళిద్దరూ తనకి నాడు శిరోవేదనగా తయారయ్యారు.

ఇటీవల అపారంగా సైనిక శక్తులను సమీకరిస్తున్నారట!...

నాడు రాజరాజ నరేంద్రునికీ ఈ జ్ఞాతి వైరం తప్పలేదు. సువిశాల వేంగి భూమిని స్వాస్థ్య చిత్తంతో పరిపాలించడానికి తగిన సావకాశం రాజరాజ నరేంద్రునికే పదేళ్ల తర్వాత కలిగింది. తనవంటి ఓ చిన్న రాజుకి ఇంకెన్నాళ్ళీ పక్కలో బల్లేల బాధ వుందో?...


తాను సింహాసన స్థితుడై నాలుగేళ్ళు గడుస్తున్నాయి. తనకి ఓ దశాబ్దం పాటు ఈ దాయాదుల పీడ వదలదా?...



మహాభారతంపై క్విజ్ ③

1. భీష్ముడికి స్వచ్ఛంద మరణం వరంగా ఇచ్చినదెవరు?
2. ఊర్వశి అర్జునుడికిచ్చిన శాపం ఏమిటి? ఆ శాపం ఎప్పుడు ఉపకరించింది?
3. అశ్వపాలకుడిగా విరటుని కొలువులో చేరిన నకులుడి మారుపేరు?
4. భారతంలో ఎవరి నీతులు సుప్రసిద్ధి చెందాయి?
5. కురుక్షేత్ర యుద్ధంలో పాల్గొనని ఇద్దరు వీరులెవరు?
6. శిఖండి ఎవరు?
7. అతిరథ మహారథులలో కర్ణుడు ఏ తరగతికి చెందినవాడు?
8. "చనుబొంకగ ప్రాణాత్యయమున, సర్వధనాపహరణమున..." అని రాసిందెవరు?
9. ఉపకీచకులు ఎంతమంది? వారిని ఎవరు చంపారు?
10. సింహబలుడు అంటే ఎవరు?

- డి. ఎస్. శాస్త్రి



సమాధానాలు:-

1. తండ్రియైన శంతనుడు. 2. నపుంసకుడివై నారీ జనానికి నృత్యం, గానం నేర్పుతూండమని శపించింది. అది విరాటుని కొలువులో వరమై బృహన్నలగా ఉపకరించింది. 3. తంత్రీపాలుడు. 4. విదుర నీతులు. 5. బలరాముడు రుక్మి. 6. ద్రుపదుని యింట స్త్రీగా పుట్టి పురుషత్వం పొందిన అంబ. 7. ఏ తరగతికీ చెందదు. అర్ధ రథుడు. 8. నన్నయ గారి పద్యం. శర్మిష్ఠ యయాతితో అంటుంది. 9. 105 మంది. ఈ కీచకుని సోదరుల్ని భీముడు చంపేశాడు. 10. కీచకుడు.

అలో చనకు అంతరాయం కలిగేలా–

ఇంతలో .....

"మామా!" అనే పిలుపు శ్రావ్యంగా విన్పించడంతో, మనుమ సిద్ధి మనస్సుంచారానికి అంతరాయం కలిగింది. పరి పరి విధాల క్షణక్షణానికీ పలురీతుల సాగుతున్న ఆలో చనలన్నీ ఆ పిలుపుతో ఆగిపోయాయి.

ఎంత కమనీయమైన పిలుపు అది?!....

ఆ పిలుపునకు మాధుర్యాన్ని కూర్చిన ఆ కంఠధ్వని ఎవరిది?....

అది తనకు సుపరిచితమే!

* * * * * *

49

"సుకవీంద్ర బృంద రక్షకు డెవ్వడనిన
వీడను నాలుకకు దొడవైన వాడు
చిత్త సత్యస్థిత శివుడెవ్వ డనిన
వీడను శబ్దమున కర్థమైన వాడు
దళదళా విక్రాంత యశు డెవ్వడనిన
వీడని చెప్పుటకుఁ బాత్రమైన వాడు
సకల విద్యాకళా చణు డెవ్వడనిన
వీడని చూపుటకు గురియైన వాడు
మనుమసిద్ధి మహీశ సమస్త రాజ్య
భార ధౌరేయు డభిరూప
భావభవుడు
కొట్టరువు కొమ్మనా మాత్యు
కూర్మిసుతుడు
దీన జనతా నిధానంబు తిక్కశౌరి."

–కేతన ఘంటం తిక్కనను వర్ణిస్తూ సాగిపోతోంది.

అర్ధరాత్రం...

తన లేఖనాగారంలో ఒక్కడే రచనా నిశ్చలైకాగ్ర చిత్తుడై 'దశ కుమార చరిత్ర' లిఖిస్తున్నాడు కేతన.

తిక్కనను ఊహించుకుంటే చాలు!... తనలో కవితా వేశం పెల్లుబుకుతోంది.

సరిగ్గా పక్షం రోజుల క్రితం, తిక్కన తనను ప్రత్యేకంగా సమ్మానించి, ఓ కావ్యానికి కృతిపతిత్వం కోరడం ఇంకా తన కళ్లకు కట్టినట్టు కన్పిస్తోంది.

ఆ అగర్భ శ్రీమంతుడు, నిత్య శివారాధనా పరుడు, కావ్యశిల్పానికి గీటురాయి అయిన తిక్కన ప్రేరణే లేకుంటే 'దశ కుమార చరిత్ర' తాను ప్రారంభించ లేక పోయేవాడే!

'అభ్యుదయ పరంపరాభి వృద్ధి'గా తాను చెప్పబూనిన కథా విధానం బిట్టిదని, కేతన తన మొదటి పద్యంలోనే తేట తెల్లం చేశాడు. సమాసాల సమాహారాలు గుచ్చి యాతన పెట్టకుండా, తేట తెనుగులో ఈ కావ్యం ప్రారంభించినట్టు చెప్పాడతడు.

కృతిభర్త కానున్న తిక్కన ఆలో చనా సరళి కూడా అదే!

తనను నోరారా పిలిచి, సముచిత రీతిన అర్ఘ్యం- పాద్యం ఇచ్చి, అంబరాభరణాదులతో సత్కరించి కృతిపతిని చెయ్యమని అడిగినందుకు తానెంత పొంగిపోయాడో మాటల్లో వర్ణించలేక పోతూన్నాడు.

సంస్కృతంలో దండి మహాకవి రచించిన 'దశకుమార చరిత్ర' కావ్యం అద్భుత వైవిధ్యం వున్న గాథా మాలిక. ఉత్సాహ, ఉద్వేగభరితంగా పదిమంది రాజ కుమారుల చరిత్రలున్న ఈ కథా కావ్యం తాను ప్రయోజనాత్మకంగా తీర్చిదిద్దాలి. వీలైతే ఇప్పటి ప్రజాజీవితాన్ని ప్రతిబింబించాలి.

కవిత చెప్పి తిక్కనను మెప్పించడం బ్రహ్మదేవుడికైనా అసాధ్యమే! అలాంటి



భారతమహాకవిత్రయం

కవిత్వం తాను చెప్పి తిక్కనను మెప్పించాలి.

అప్పటికే తిక్కన, కేతన రచించిన వ్యాకరణ గ్రంథం 'ఆంధ్రభాషా భూషణం' చూసి కొంత సంతృప్తి వెలిబుచ్చాడు. అనంతరం కేతన విరచితమైన ధర్మ శాస్త్ర గ్రంధం'విజ్ఞానేశ్వరీయం' చూపించిన మీదట తిక్కన తనకో కృతి నివ్వమని ఎంతో ఆప్యాయంగా అడిగాడు.

అడిగిన వాడు, తాను కోరే కావ్య కన్యక ఎంత సలక్షణంగా వుండాలో కూడా వివరించాడు.

తిక్కన నిర్దేశించిన మేరకే కాక, తన ధీ శక్తి నంతా వెచ్చించి దశకుమార చరిత్రకు వన్నెలు పెట్టాలని నిశ్చయించుకున్నాడు.

తెలుగున- సంస్కృతాన కవిత చెప్పి, 'ఉభయ కవి మిత్రుడు' అనే సార్థక బిరుదాంకితుడైన తిక్కన ఆశించిన కావ్య కన్యక రూపమే వేరు.

'వివేక చిత్తుల హృదయావర్జకంగా ఉండాలి'- ఇది మొదటి నిబంధన...

'ఇంపైన పదాల పొహళింపుతో కూడిన పూల మాలలా వుండి- అర్థం విరితావిలా గుప్పు మనాలి' ఇది రెండో నిబంధన...

'రస ధ్వన్యాలోక ముద్ర కలిగి వుండాలి' ఇది మూడో నిబంధన...

వీటన్నిటినీ మించింది తిక్కన అభ్యర్థన...

అదే తన కావ్యానికి ఊపిరి-

"సరస కవీంద్రుల సత్ ప్రబంధము లొప్పఁ
గొను ననుటధిక కీర్తనకుఁ దెరువు
లలిత నానా కావ్యములు చెప్పు నుభయ
భాషల యందు ననుట ప్రశంస త్రోవ
యర్థిమై బెక్కండ్ర నగ్రహారంబులఁ
గానిచ్చుననుట పొగడ్త పొలము
మహిత దక్షిణలైన బహువిధ యాగంబు
లొనరించుననుట వర్ణనము దారి
పరుని కొక్కని కిన్నియు బ్రకట వృత్తి
నిజములై పెంపు సొంపార నెగడునట్టి
కొమ్మనామాత్యు తిక్కన కొలది సచివు
లింక నొక్కరుఁ డెన్నంగ నెందు గలడు?

ఏరీ? ఇటువంటి దండాధీశులు, కవులు, చమూపతులు ఇంకొకరెవరైనా ఉన్నారా?...

అందుకే-

"అభినుతుడు మనుమ భూ విభు
సభ దెనుగున సంస్కృతమున జతురుండై తా
నుభయ కవి మిత్ర నామము
త్రిభువనముల నెగడ మంత్రి తిక్కడు దాల్చెన్"

అని ఘంటాపథంగా అక్షరబద్ధం చేశాడు కేతన.

తిక్కనతో సన్నిహిత సాహచర్యం తనకు కలగడం ఎంత అదృష్టం?

కేతన పరమానంద హృదయంతో, తిక్కనను మాటిమాటికీ స్మరించుకొ సాగాడు.

అతడి దృష్టిలో తిక్కన సాక్షాత్తు నారాయణుడు...

అందుకే అతడు 'తిక్కశౌరి' అని ఉపమించాడు.

కేతనకు తిక్కనపై వున్న గౌరవాభిమానమంతా ఈ పద ప్రయోగంలోనే స్పష్టమైంది.


అవును మరి!...

సంస్కృతంలో బాణుడి కెంత స్థానం వుందో, ఆంధ్ర వాఙ్మయంలో తన మిత్రుడు- గురువు- సచివుడు- తిక్కన కటువంటి స్థానం వుంది.

వెంటనే కేతన ఘంటం ఇలా సాగి,

"అగునన గొమ్మయ తిక్కడు
జగతిన పూర్వార్థ శబ్ద చారు కవితమై
నెగడిన 'బాణో చ్ఛిష్టం
జగత్త్రయం, బనిన పలుకు సఫలం బయ్యెన్"

అని వర్ణించింది. (ఇంకా వుంది)



ఆ నొప్పికి స్ట్రాంగ్ చికిత్స అత్యంతావశ్యం

విపరీతమైన తలనొప్పులు, వొళ్ళునొప్పులు, భరించలేని నరముల తీపులు మరియు బెణుకులు-- వీటన్నిటికీ అమృతాంజన్ స్ట్రాంగ్ పెయిన్‌బామ్ వుపశమనము చేకూర్చగలదు.

మీకు సుపరిచితమైన అమృతాంజన్‌లో యిమిడివున్న మూలపదార్థాములే మరింత శక్తివంతంగా సమ్మిళితం చేయబడినాయి అమృతాంజన్ స్ట్రాంగ్‌లో విపరీతమైన నొప్పులను, బాధలను త్వరితంగా వుపశమింప చేయగలందులకే స్ట్రాంగ్‌గా తయారుచేయబడింది అమృతాంజన్ స్ట్రాంగ్

అమృతాంజన్ స్ట్రాంగ్




మిక్కిలి బాధాకరమైన నొప్పులకు

అమృతాంజన్ లిమిటెడ్

OBM 831 TG

కోరి పిల్లనడిగితే!

అమృత



చిన్న చేతి సంచిలో రెండు చీరలు పెట్టుకుని పొద్దున్నే ఏ పదకొండు గంటల వేళ్ళా అన్నగారి యింటి ముందు రిక్షా దిగింది పంకజమ్మ.

అప్పుడే నిద్ర లేచి కాఫీ తాగుతూ, పేపరు చూస్తూ ముందు గదిలోనే కూర్చుని వున్న గోవిందరాజే మొదట చెల్లెల్ని చూశాడు.


వెంటనే పేపరు కాఫీ కప్పూ పక్కన పెట్టేసి, లేచి చెల్లెలికి సాదరంగా ఎదురు వస్తూ, "రామ్మా, అంతా కులాసా? యేనా?" అంటూ ఆప్యాయంగా ప్రశ్నించాడు.

గుమ్మంలో అడుగు పెట్టగానే ఎదురైన మొదటి కుశల ప్రశ్నకి, తొలి స్వాతి చినుకు పడిన ముత్యపు చిప్పలా తళతళ లాడింది పంకజమ్మ ముఖం. అంతా బాగున్నా మన్నయ్యా! నీ ఇంట్లో కులాసాగా వుంటోందా?"– అంది.

"ఓ, నాకేం? నిక్షేపరాయుడిలా వున్నాను! పద లోపలికి! అవునూ, బావగారు రాలేదేం?" ఎవరూ తోడు లేకుండా ఒక్కర్తివే వచ్చావు–"

అన్నగారి ప్రశ్న వినగానే పంకజమ్మ మొహం క్షణకాలం చిన్నబోయింది.

"నీ పిచ్చి గానీ. మీ వదిన నీ కోరికని సాగనిస్తుందన్న నమ్మకం నాకేం లేదే! మీ అన్న మంచివాడే కావచ్చు! కాని, యుక్తా యుక్త విచక్షణా జ్ఞానం లేనివాడు! అయినా నీకింకా ఆశ చావలేదు గాబట్టి ప్రయత్నానికి నువ్వొకర్తివీ వెళ్ళిరా! నేను మాత్రం రాను" అంటూ ఖచ్చితంగా భర్త చెప్పిన మాటలు గుర్తొచ్చాయి.



తెరుకుంటూ ఏదో చెప్ప బోయింది పంకజమ్మ. ఇంతలో అలికిడి విని "అత్త వచ్చింది" "అత్త వచ్చింది" అంటూ మేనగోడళ్ళు సునీతా, కవితా, మేనల్లుడు వెంకటేష్ చుట్టు ముట్టటంతో తేలిగ్గా వూపిరి పీల్చుకుని, వాళ్ళని పలకరిస్తూ, తను చేసి తెచ్చిన పాలకోవా తీసి యిచ్చింది!

ఈ లోగా లోపల్నించి సీతమ్మ కూడా వచ్చి ఆడబడుచుని పలకరించి కాఫీ తెస్తానంటూ వెళ్ళింది.

పిల్లలు ఎవరి పనిమీద వాళ్ళు వెళ్ళేరు! లోపలికి నడవ బోయిన పంకజమ్మ వంటింట్లోంచి వినబడుతున్న మాటలు విని చప్పున ఆగిపోయింది.

"ఏమిటీ, చెల్లెలికి హఠాత్తుగా అన్నగారి మీద ప్రేమ పుట్టుకొచ్చినట్టుంది?" వెటకారంగా అంటూంది సీతమ్మ.

"ష్... నెమ్మది! ఏమిటా మాటలు? పంకజానికి నేనంటే ఎప్పుడూ అభిమానమే..." గోవిందరాజు ఆప్యాయంగా అంటున్నాడు.

"మీ అన్నా చెల్లెళ్ళిద్దరూ ఎంతటి ప్రేమల్లైనా ఒలక బోసుకోండి. నాకేం గాని, నా పిల్లల జోలికి మాత్రం రావద్దు!" ఖచ్చితంగా వుంది సీతమ్మ స్వరం.

"అబ్బ, ఎన్ని సార్లు చెబుతావే ఆ మాట? నీ పిల్లల విషయంలో నీ యిష్టం లేనిదే ఏమీ చెయ్యనని యిప్పటికి లక్ష సార్లు చెప్పాను! ఇంకో లక్ష సార్లు కావాలంటే చెబుతాను! ముందు వెళ్ళి దానికి కాస్త కాఫీ యియ్యి!" గోవిందరాజు పెరట్లోకి వెళుతున్న సవ్వడి వినిపించింది.

"ఇప్పుడిలాగే అంటారు! తీరా చెల్లెలు నాలుగు కమ్మని మాటలు చెప్పేసరికి జావ కారిపోతారు! మీ మెతక తనం నాకు తెలీదూ?" సీతమ్మ గొణుక్కుంది.

బైట నించి వింటున్న పంకజమ్మ తను వచ్చిన పని సగం అయిపోయినట్టుగా గాఢంగా నిట్టూర్చింది! మళ్ళీ క్షణంలో తనని తనే కూడ గట్టుకుంది! వదినగారి సంగతి తనకి తెలియనిదేముంది? పైపై భేషజాలకి, ఆడంబరాలకి విలువ నిచ్చే మనిషి! పల్లెటూరి జీవితం అంటే నరక ప్రాయంగా చూస్తుంది! వండుకుంటే గ్యాస్ స్టౌ మీద కుక్కరు పెట్టి వండాలి లేకపోతే పస్తులు పడుకుని చావాలి అనే రకం! ఈవిడ యిష్టాయిష్టాలకి, నిర్ణయాలకి సంసారాన్ని వదిలేస్తే, అన్నయ్య జీవితం కీకారణ్యంలో దారి తప్పిన పసివాడి చంద మవుతుంది! ఆవిడ ఏమన్నా సరే, తను చెప్పదల్చుకున్న దేదో అన్నయ్యకి చెప్పే వెళ్ళాలి! ఆ పైన అంతా భగవదేచ్ఛ!

ఇలా నిర్ణయించుకున్న పంకజమ్మ స్థిరంగా వంటింట్లోకి అడుగు పెట్టి, చిరునవ్వుతో వదినగారి చేతుల్లోని కాఫీ కప్పు అందుకుంది.

ఆ రోజు ఆదివారం కావటం చేత స్పెషల్గా గారెలూ, సేమ్యా చేసింది సీతమ్మ. పంకజమ్మ కూడా వదినగారి కూడా కూడా తిరుగుతూ సాయపడింది!

అందరి భోజనాలూ అయేటప్పటికి పన్నెండు దాటింది!

భోజనాలయాక, మధ్య హాల్లో తాంబూలపు సరంజామా పెట్టుకుని, పెద్ద వాళ్ళు ముగ్గురూ తాపీగా కబుర్లలోకి దిగారు.

కాసేపు ఏదో లోకాభి రామాయణం అయాక. "అన్నయ్యా, నీతో ఒక చిన్న పనుండి వచ్చాన్రా!" అంది పంకజమ్మ.

ఆ మాట వింటూనే సీతమ్మ కనుబొమలు ముడి పడ్డాయి!

గోవిందరాజు మాత్రం మామూలుగానే, "ఏమిటమ్మా?" అని ప్రశ్నించాడు.

"మరేం లేదు! మన వాసుకి ఈ ఏడాది పెళ్ళి చేసెయ్యాలని నేనూ మీ బావగారూ అనుకుంటున్నాం! వాడూ పెళ్ళికి సుముఖంగానే వున్నాడు! వాడికి సునీత నిచ్చి చేస్తే బావుంటుందని మా కోరిక! ఎవరో పై పిల్లని కోడలిగా తెచ్చుకునే కంటె నీ పిల్లే అయితే అరమరిక లేకుండా కలిసి పోతుంది! మేనత్తని, నీ కూతుర్ని కడుపులో పెట్టుకుని కాపాడుకుంటాను! ఏమంటావ్?"

గోవిందరాజు చప్పున ఏమి చెప్పలేనట్టుగా భార్య వైపు చూశాడు!

సీతమ్మ ముఖం అప్పటికే ధుమధుమ లాడుతోంది!

భర్త తనవైపు చూడగానే, "ఎలా యిస్తామండీ, ఇంటర్మీడియట్ మెట్లు కూడా ఎక్కలేక, ఆ పల్లెటూళ్ళో వున్న కాస్త పత్రనీ పట్టుకుని గొర్రె తోక బెత్తెడే నన్నట్టు బతుకుతున్నాడా కుర్రాడు! అలాంటి వాడికి పిల్లనిస్తే అది మన ప్రాణానికి ఉసూరు మంటూ బతకాలి!" అంది.

వదినగారు అంత డైరెక్ట్గా మాట్లాడు తుందని ఊహించని పంకజమ్మ, ఒక్క

క్షణం సీతమ్మ మాటలకి చిన్నబుచ్చుకుంది!

వెంటనే తేరుకుంటూ, హాస్యంగా, "నా కొడుక్కి చదువు లేదు, నిజమే! కాని అర్హతానర్హతలు చూసుకోకుండా రాలేదమ్మా వదినా, నేను! నీ కూతురు పదో క్లాసు ఎన్నిసార్లో గుంజీలు తీసి పేస్తే, చివరికి చదువుకో దండం పెట్టేసి యింటి పట్టున కూర్చున్న మాట మర్చిపోయావా, ఏం?" అంది.

కూతురి చదువు ప్రసక్తి రాగానే సీతమ్మ ముఖం క్షణకాలం నల్లబడింది!

వెంటనే, "లేదులేవమ్మా! కాని అది ఆడది! మొగుడు వీధిలో కెళ్ళి సంపాదించి తెచ్చి పోస్తుంటే పిల్లల్ని కని, సంసారం నడపటానికి దానికి ఆ మాత్రం చదువు చాలు! కాని నీ కొడుకు సంగతో? అతగాడికి వచ్చిన విద్యతో పెళ్ళాన్ని పిల్లల్నీ ఏ అందలం ఎక్కిస్తాడూ అంట?" అంది.

సీతమ్మ మాటలకి పంకజమ్మ బాధ పడలేదు! "వదినా, అన్ని జీవితాలూ అందలాలే ఎక్కవమ్మా! నేల బారు జీవితాలూ వుంటాయి! సృష్టిలో ప్రతి మనిషీ అందగాడూ, విజ్ఞానీ, ధనవంతుడూ అయివుంటే యిక యిన్ని చరిత్ర లెందుకు, యిన్ని రక్తపాతా లెందుకు? అవేమీ లేనంత మాత్రాన జీవితం వ్యర్థమే నంటావా? నా కొడుకు అనాకారి కాడు! వాడికి ఒంట్లో చేవ

కోరి పిల్ల నడిగితే...

వుంది, రోగిష్టి మనిషేమీ కాడు! వున్న కండల్ని కరిగిస్తాడు. తానింత తింటాడు పెళ్ళాం పిల్లల కింత పెడతాడు! అన్నయ్యకి మాత్రం ఆస్తి పాస్తులు ఏం వున్నాయని? ఇన్నాళ్ళయింది, ఉండటానికి ఓ కొంప నిలబెట్టుకో లేక పోయారు! ఇప్పుడు లేని పరుగులకి పోయి, ఉన్నదేదో ఆడపిల్లల కింద పెట్టేసి తర్వాత దిక్కూ దివాణం లేకుండా బతుకుతారా? నీ మంచీ అన్నయ్య మంచీ కోరి యింతదూరం చెబుతున్నాను-- విను! సునీతని మా వాడికిచ్చి చెయ్యండి! మాకు పైసా కట్నం, కానుకలు అక్కర్లేదు! కవితకి అయినంతలో మంచి సంబంధం చూసి చెయ్యండి! మీకున్న కొద్దో గొప్పో డబ్బు పెట్టి కాస్త స్థలం ఎక్కడైనా కొనుక్కుని యిల్లు కట్టుకోండి! అందని ఎత్తుకి ఎగరటానికి ప్రయత్నించి నడవటానికి కూడా లేకుండా ఉన్న కాళ్ళు విరక్కొట్టుకోకండి!"

ఆడబడుచు మాటలకి మూతి తిప్పింది సీతమ్మ. పిల్లల బతుకులు అధ్వాన్నం చేసి మేమేమీ యిల్లు కట్టుకుని వూరేగక్కర్లేదు లేమ్మా! మాకున్న దాంతో మా పిల్లల జీవితాలు చక్కదిద్ద గలిగితే మాకదే పదివేలు! చూస్తూ చూస్తూ మా సౌఖ్యం కోసమని పిల్లల నోట్లో మట్టి కొట్టలేం!" అంది.

పంకజమ్మకి యీ సారి నిజంగా చాలా బాధని పించింది! తను అంత ఓర్పు తెచ్చుకుని నచ్చచెబుతున్నా, మగపిల్ల వాడి తల్లి అయి వుండీ వాళ్ళ మంచి కోరి మీ పిల్లని యివ్వండి అని యింతలా బ్రతిమాలుతున్నా వదినగారు ఇంకా అంత మూర్ఖంగా మాట్లాడటం చూస్తే అసహ్యం కూడా వేసింది! "ఛీ వీళ్ళిలా పోతే నాకేం?!" అని పించింది.

అయినా ఆఖరి ప్రయత్నంగా మౌనంగా తమ మాటల్ని వింటున్న అన్నగారి వైపు తిరిగి, "ఏరా, అన్నయ్యా! నీ నిర్ణయమూ అంతేనా?" అంది.

గోవిందరాజు ఏదో చెప్ప బోయేడు!

ఈ లోగా సీతమ్మే మళ్ళీ రయ్యమని అందుకుంటూ, "నా పిల్లల జీవితాలు నా యిష్టం! నాకిష్టం లేకుండా దాన్ని ఎవడికైనా యిచ్చి దాని గొంతు కొయ్యాలని చూశారో, తక్షణం నుయ్యో గొయ్యో చూసుకుంటాను! అంతే!" అంది ఖరాఖండిగా.


పంకజమ్మ ఆ మాటలు వింటూనే చేతులు జోడిస్తూ, "అంత మాటెందుకులే వదినా! ఏదో అన్న పిల్లలని ఆశపడి వచ్చాను! నీ యిష్టప్రకారమే నీ పిల్లల్ని సుఖపడనీ!" అంది.

అక్కడితో ఆ సంభాషణ ముగిసింది! ఆ రాత్రికి ఎలాగో ముళ్ళ మీద వున్నట్టు గడిపిన పంకజమ్మ మర్నాడు పొద్దున్నే తిరిగి పల్లెకు వెళ్ళి పోయింది!

ఆ తర్వాత రోజులూ, సంఘటనలూ చాలా తొందరగా గడిచి పోయాయి!

పంకజమ్మ తమ పల్లెలో నే కాస్త పేద కుటుంబంలోంచి నెమ్మదస్తురాలూ, పనిపాటలు చాకచక్యంగా చెయ్యగలదీ అయిన లక్ష్మిని తన పెద్దకొడుకు శ్రీనివాస్ కి చేసుకుంది.

గోవిందరాజు, సీతమ్మ ఏభై ఐదు వేల కట్నం యితర లాంఛనాలతో సునీతని ఒక బ్యాంక్ గుమాస్తా కిచ్చి పెళ్ళి చేసేరు. వాళ్ళకి తాతలనాటి ఆస్తి పాస్తులు కూడా వున్నాయని పెళ్ళి అయిన మరుక్షణం నించి నలుగురితోనూ



చెప్పుకుని మురిసి పోయింది సీతమ్మ. పెళ్ళికి వచ్చిన పంకజమ్మకి వియ్యపురాల్ని. కూతురి ఆడబడుచుల్ని పరిచయం చేసి పొంగి పోయింది!

కొన్నాళ్ళు గడిచాయి! సునీత కాపురం మేడిపండు చందంగా తయారవసాగింది! సునీత అత్త గారికి, సునీత భర్త రఘుకి ఆశ ఎక్కువే! పండగలకి పిలిచినా పిలవక పోయినా అత్తవారింటికి రావటం, ఖరీదైన బట్టలతో బాటు ఖరీదైన కోరికలు కూడా కోరి సాధించు కోవటం సాగించాడు రఘు!

సునీతకి ఏడాది తిరిగే సరికల్లా ఆడపిల్ల పుట్టింది! బాలసారె పీటలమీద వియ్యపురాలి హోదాలో పట్టు చీర పెట్టించు కోవటమే గాక, మనవరాలికి రెండు తులాల బంగారం పెట్టేదాకా వూరుకోలేదు, సునీత అత్తగారు.

పెట్టు పోతల్లో ఏమాత్రం లోపం కనిపించినా, "గొప్ప సంబంధం కావాలనుకుంటే సరా?! వియ్యమందే అర్హత వుందో లేదో చూసుకోవద్దూ!" అంటూ దెప్పి పొడిచేది.

"నన్నూ యింతేనమ్మా! మా ఆడబడుచులకి, తోటి కోడళ్ళకి నెక్లెసులు, ఉంగరాలు, గాజులు అన్నీ వున్నాయి! నాన్న నాకు కట్నం యిచ్చి, పెళ్ళయితే చేశారు గాని భారీగా నగలేం పెట్టలేదు గదా! మూసి వాయినం ముత్తైదువులా వాళ్ళింట్లో అడుగు పెట్టానని మా అత్తగారు దెప్పుతూనే వుంటుంది... మా తోటి కోడళ్ళ ముందు ఎంత చిన్నతనంగా వుంటుందో?! పైగా వాళ్ళంతా బి. ఎ. లూ, ఎమ్మేలూ పాసైన వాళ్ళు! నేనేమో చదువురాని మొద్దునని మా ఆయన కూడా హేళన చేస్తారు నన్ను!" చాటుగా తల్లితో చెప్పుకుని ఏడ్చేది సునీత.

ఇవన్నీ చూసీ చూసీ, వినీ వినీ, సీతమ్మ కళ్ళు తెరిపిన పడటం ప్రారంభించాయి! కూతురి అత్తవారి కోరికలు తీర్చీ తీర్చీ దిగజారి పోయిన ఆర్థిక పరిస్థితి ఒకనాడు ఆడబడుచు చెప్పిన మాటల్లో నిజాయితీని, మంచితనాన్ని ఎత్తి చూపించ సాగింది!

మరి కొన్నాళ్ళు గడిచే సరికి రఘుకి తాగటం అలవాటైందన్న వార్త తెలిసింది!

పుట్టింటికి వచ్చిన సునీత, "నేనంటే ఆయనకి ఇష్టం లేదుట! నేనేదో కాస్త ఎర్రగా బుర్రగా వున్నాననీ, నాన్న వాళ్ళడిగిన కట్నం యిస్తానన్నారనీ ఒప్పుకున్నారట గానీ ఆయనకి చదువుకుని, ఉద్యోగం చేసే అమ్మాయిని చేసుకోవాలని వుండేదిట, మొదటినించీ! నన్ను ఆయన కెందుకిచ్చి పెళ్ళి చేశారమ్మా? హాయిగా బావకిచ్చి చేసి వుంటే నిశ్చింతగా వుండేదాన్ని!" అంటూ ఏడ్చింది.

సీతమ్మ తెల్లబోయింది! కూతురు సుఖపడుతుందని అనుకుంది గానీ, పెళ్ళైన నాలుగేళ్ళకి ఒక బిడ్డ పుట్టి, యింకో బిడ్డ పుట్టబోతున్న తరుణంలో అల్లుడికి యిలాంటి ఆలోచనలు వస్తాయని అనుకుందా?!

ఏమైనా తనదే తప్పు. సమానవియ్యం, సమాన కయ్యం అన్నారు! తమ స్థాయి మనుషులతో సంబంధం కలుపుకుని వుంటే కట్న కానుకల కోసం అంత పేచీలు వుండేవి కావు! అనుభవించే వాళ్ళ అదృష్టమని, తన కూతురు అదృష్ట వంతురాలైతే అది అడుగు పెట్టిన యింట లక్ష్మి తాండవించి వుండేది!

సీతమ్మ ఆలోచనలు ఒక్కసారి మేనల్లుడు వాసువైపు మళ్ళాయి! ఉన్న వ్యవసాయంతో తృప్తి చెందక మరో యిద్దరు స్నేహితులతో కలిసి సిటీలో చిన్న వ్యాపారం మొదలు పెట్టాడు వాసు! అది మూడు పువ్వులు ఆరు కాయలుగా నడుస్తోంది! ఆ నాడు వాసు



గోవా బాలిక వర్ష

టీ.వి. మహాభారత్‌లో ఉత్తర పాత్ర ధారిణి వర్ష ఉస్‌గావ్‌కర్ సెక్సీ రాణి కిమీకట్కార్‌కు ఏమీ తీసిపోవటం లేదట. ఆ విషయం ఫొటో చూస్తుంటేనే అర్థమై పోతోందికదూ! ఇలాంటి అందగత్తెను పెట్టి ఎన్ని చిత్రాలైనా నిర్మించవచ్చు నంటున్నారు సినీ ప్రముఖులు. అవి విజయవంతం కావటం, కాకపోవటం తర్వాత సంగతి మహారాష్ట్రకు చెందిన స్మితా పాటిల్ కూడా కలుగ జేయని ప్రభావాన్ని పరిశ్రమలో ఈ గోవా బాలిక కలుగ జేసిందంటే వింతే! మరి కిమీకి పోటీ వస్తుందేమో!

చదువే తనకి కనిపించింది గాని, సంపాదించాలనే తపనా, సమర్థతా **అతడిలో** వున్నట్టు గుడ్డిదై పోయిన తన మనో నేత్రానికి తెలియలేదు!

సునీత కాపురం మరి నాలుగు రోజులు గడిస్తే చక్కబడవచ్చు! ఇద్దరు పిల్లల తల్లి అని అల్లుడు భార్యని సరిగా చూసుకోవచ్చు! కాని, మొదట్లో పడుతున్న యీ బాధలు బాధలే! యివి తన వల్లనే వచ్చాయి! తన మనశ్శాంతిని తనే పోగొట్టుకుంది! ఆలోచనలతో తల బద్దలై పోతున్నట్టు అనిపించింది సీతమ్మకి.

ఎన్నో సంవత్సరాల తర్వాత, తన ఇంటి ముందు ప్రత్యక్షమైన అన్నా వదినల్ని చూసి, ఆనందంతో పొంగిపోతూ ఆహ్వానించింది పంకజమ్మ.

మామూలు కబుర్లూ, కాఫీలూ అయిన తర్వాత, "పంకజం! యింత హఠాత్తుగా మేం ఎందుకొచ్చామా అని ఆశ్చర్య పోతున్నావా?!" అంది సీతమ్మ.

పంకజమ్మ నవ్వేస్తూ, "మీరు హఠాత్తుగా రావటం ఆశ్చర్యాన్నే కాదు, ఆనందాన్ని కూడా కలిగించింది వదినా!" అంది.

ఆడబడుచు అభిమానానికి సీతమ్మ కళ్లల్లో నీళ్లు తిరిగాయి!

కోరి పిల్లనడిగితే...

"పంకజం! ఒకనాడు మా మంచి కోరుతున్నానని నువ్వు ఏవేవో చెబితే తీసి పారేశాను గుర్తుందా..." అంది.

"ఇప్పుడవన్నీ ఎందుకులే వదినా..." పంకజమ్మ మృదువుగా వారించ బోయింది.

"అదికాదు, నన్ను చెప్పనీ! ఆ నాటి నీ మాటల్లో నగ్నసత్యాన్ని యివేళ గ్రహించాను! కోరి వచ్చిన నిన్ను కాదని అందని ఎత్తులకి ఎగిరాను! ఈ నాడు నాకు గాని నా కూతురికి గాని సుఖమన్నది లేదంటే నమ్ము! వాళ్లంతా హై సొసైటీ! సునీత అందులో యిమడలేక పోతోంది! వాళ్లు కూడా దాన్ని నానా మాటలూ అంటున్నారు! నాకు నిజంగా తెలిసి వచ్చింది పంకజం! ఇప్పుడు నాకు అందలం ఎక్కాలని, నా పిల్లల్ని అందలాలు ఎక్కించాలనీ లేదు! నాకున్నదల్లా ఒకటే కోరిక! ఇప్పుడు పెళ్లి చెయ్యబోయే కవితైనా భర్తతో కలిసి ఆనందంగా గడపాలి! అందుకనే నీ దగ్గరికి వచ్చాను! ఒకనాడు మగపిల్లవాడి తల్లివై వుండీ నన్ను అడగటానికి సంకోచించలేదు నువ్వు! ఈ రోజు ఆడపిల్ల తల్లిగా నిన్ను ప్రార్థిస్తున్నాను! నీ చిన్న కొడుకు మధుకి కవితని చేసుకో! అదైనా సుఖంగా వుంటే "నా కంతే చాలు..." చివరి మాటలు చెబుతుండగా సీతమ్మ కళ్ల వెంట నీళ్లు జలజలా రాలాయి!

చప్పున వదినగారి భుజం మీద చెయ్యి వేసి, ఓదార్పుగా నిమిరింది పంకజమ్మ.

"తప్పు వదినా, అలా బాధపడకు! నీ బాధ ఒకటీ నా బాధ ఒకటీనా?! అలాగే, నువ్వన్నట్టే చేద్దాం! ఎల్లలిద్దరూ ఒకరినొకరు యిష్టపడితే మాకు మాత్రం అంతకంటె కావలసిందేముంది? వాళ్లని ఒక మాట అడిగి, అలాగే చేద్దాం!" అంది.

పంకజమ్మ మాటలు వినగానే సీతమ్మ ముఖం తేటపడింది! అవసర సమయంలో ఆత్మీయురాలైన మనిషి అందించిన ఓదార్పు, గ్రీష్మం తరువాతి తొలకరి జల్లులా ఆమె మనసుని చల్లబరిచింది! ఆ తొలకరి జల్లులో, భవిష్యత్తు పట్ల ఆశలనే విత్తనాలు ఆమె మనసులో నాటుకున్నాయి! ఆ ఆశల విత్తులు మొలకెత్తి పూలు పూచి కాయలు కాచే తరుణం కోసం, ఆమె మనో నేత్రం, సుదూరానికి దృష్టి సారించింది. ○

నిలబడితేనే వొంట బడుతుంది!

సోవియట్ దేశంలో వ్లదీవనోక్, పాఠశాల అధ్యాపకులైన వ్లదిమిర్ సిగలోవ్, నికొలాయ్ దుబినిన్‌లు పాఠశాల విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా కొన్ని కొత్త పద్ధతులను ప్రవేశ పెట్టారు. తరగతిలో బోధన జరుగుతున్నప్పుడు విద్యార్థులు ప్రత్యేక తరహా డెస్కుల ముందు విశిష్టమైన రబ్బరు చాపలపై నుంచుని వింటారు. అందువల్ల వారు తమ మోచేతులను డెస్కులపై ఆనించాల్సిన పని ఉండదు. అవసరమైనప్పుడు డెస్కుకు తమ గుండెల నానించి నిలబడవచ్చు. 'పాఠశాలలో చదివే పదేళ్ల కాలంలోను 26 శాతం నుండి పిల్లలలో శరీర ఆకృతికి సంబంధించిన సమస్యలు 24 శాతం మందిలో హ్రస్వదృష్టి, 14 శాతంలో గుండె-రక్తనాళ వ్యాధులు వ్యాపిస్తున్నట్లుగా పిల్లలపై జరిపిన పరిశీలనలు వెల్లడించాయి. బోధనా సమయంలో పిల్లలు దాదాపు నిశ్శబ్దంగా కూర్చుని ఉండడంవల్ల యీ లోపాలు ప్రబలుతున్నాయని భావిస్తున్నారు. వీటి నివారణకే యీ కొత్త పద్ధతిని ప్రవేశ పెట్టాం. ఇందువల్ల విద్యార్థులలో చురుకుదనం, ప్రతిస్పందన, జ్ఞాపకశక్తి గణనీయంగా పెరుగుతాయని దుబినిన్ చెప్పారు. ఈ కొత్త పద్ధతిని వ్లదీవనోక్ లోని ఒక బోర్డింగ్ పాఠశాల, మాస్కో, కీవ్‌ఖబరోవ్స్క్‌లకు చెందిన మరికొన్ని పాఠశాలలు ప్రయోగంలోకి తెచ్చాయి. జపాన్, చైనా నిపుణులు కూడా యీ పద్ధతి యెడ తమ ఆసక్తిని ప్రదర్శిస్తున్నారు.


అలనాటి మేటి చిత్రాలు-14

డాక్టర్ ఎన్.టి.ఆర్.

డాక్టర్ ఏ.ఎన్.ఆర్.

నటించిన

పరివర్తన



[కళాకారులు: సావిత్రి, ఎన్. టి. రామారావు, ఎ. నాగేశ్వరరావు తదితరులు. డైరెక్షన్: తాతినేని ప్రకాశరావు. స్టూడియో - వాహిని.]

జనతా వారి 'పరివర్తన' 1954 సెప్టెంబరు 1వ తేదీన విడుదలైంది.

వినోదానికి వినోదం - కథలో పటుత్వం వున్న కొద్ది చిత్రాల్లోనూ ఇది ఒకటి. ఎక్కడా మొదట సూచించకుండా, అన్నదాన సమాజంలో జరిగిన ఆనందరావు, సుందరమ్మల పెళ్లి మాత్రమే యీ చిత్రంలో పరివర్తనను సూచిస్తుంది.

ధనంపై మానవులకున్న మమకారమే మానవత్వానికన్నా, ధనానికే విలువ పెరిగేటట్టు చేస్తుంది. ఈ ధనమే మంచి చెడూ విచక్షణను మరిపించి, అమాయకులను బాధపెట్టడమే కాకుండా చివరకు వ్యక్తి పతనానికి కూడా కారణమవుతుంది.

ఇన్నాళ్లూ- చిత్రరంగంలో నాయకుల పాత్ర ధరిస్తూ, ప్రసిద్ధి కెక్కినవారు- నాగేశ్వరరావు-రామారావు. ప్రేక్షకుల్లో- వారిద్దరిలో ఎవరు బాగా నటించగలరోనని వాదించుకుంటూ వచ్చారు. వారి వాదనకు సమాధానంగా జనతా వారి 'పరివర్తన' విడుదలైంది. ఇద్దరివీ-వేరు వేరు పాత్రలు. ఒకరిది కష్టసుఖాలు తెలిసి, సమయోచితంగా, సహనం గలిగి నటించవలసిన పాత్ర. మరొకరిలో ధనగర్వం- అధికారం, అహంభావం వుట్టిపడాలి. ఇద్దరివీ చిత్రంలో ఉత్తమంగా పోషించబడవలసిన పాత్రలే! నాగేశ్వరరావు-రామారావు- తమ తమ పాత్రలను ఎంతో నేర్పుతో చక్కగా పోషించారు.

వీరితోపాటు శ్రీ తాతినేని ప్రకాశరావుగారి దర్శకత్వం కూడా అఖండ విజయాన్నందుకుంది.

పిని సెట్టిగారి మాటలు సందర్భోచితంగా, ప్రేక్షకులను ఉత్తేజపరుస్తున్నాయి. అనిసెట్టిగారి పాటలు- లోకవు పోకడలను తమాషాగా పరిచయం చేస్తాయి. రమణారెడ్డి, కుటుంబరావుల నటన ఉత్తమంగా వుంది.

"మానవునికి ధనం కాదు ముఖ్యం. మానవత్వం ముఖ్యం" అనే సిద్ధాంతం మీద కేంద్రీకరించబడింది కథ.

'నందారే... ' అన్నపాట- 'హైడ్రోజన్ బాంబు' మొదలు ఊరి మధ్య మర్రి వరకు ప్రపంచపు పోకడల్ని ఏకరువు పెట్టింది. నిర్లక్ష్యం- అసహ్యం వ్యక్తపరచడానికి బూయికాళ్ల క్లోజప్పు- సుందరమ్మ చేతివిళ్ల గ్లాసులోంచి ఆనందరావు ముఖ క్లోజప్పూ- డైరెక్టర్- ఫోటోగ్రాఫర్ నైపుణ్యానికి నిదర్శనాలు.

డిస్ట్రిబ్యూటర్సు: ఆంధ్ర: జనతా పిక్చర్సు, విజయవాడ, సీడెడ్: విజయా, గుంతకల్లు- మైసూరు- విజయాటాకీ, బెంగుళూరు.

[పై సమీక్ష ది 15-9-1954 ఆంధ్ర పత్రిక సచిత్రవారపత్రికలో ప్రచురింపబడింది.]

సేకరణ: ధీశెట్టి



సీరియల్

ప్రణయవల్లరి

యర్రసంట్ల వరలక్ష్మీదేవి

ఇంతవరకూ సాగిన కథ-19 : నాటకాల పిచ్చివున్న రామకృష్ణ - గణపతి స్నేహితులు. లా చదివేందుకు అలహాబాద్ వెళ్లిన రామకృష్ణకు సిన్హా - రబీన్ స్నేహితులవుతారు. టి.బి. సోకిన నవనీతను రామకృష్ణ వైద్యం చేయిస్తూ ఆ కుటుంబానికి సన్నిహితుడవుతాడు. రామకృష్ణ నవనీతను పెండ్లి చేసుకోవాలనుకుంటాడు. నవనీత టి.బి. నుంచి కోలుకుంటున్నదని తెలిసిన రామకృష్ణ ఆనందిస్తాడు. రామకృష్ణ యింటికి వచ్చిన సిన్హా చెల్లెలు నీల-రామకృష్ణతో శారీరకంగా కలుస్తుంది. నీలను పెండ్లి చేసుకుంటానని రామకృష్ణ మాట యిస్తాడు.

(గత సంచిక తరువాయి)

శాంతాదేవి వారు బయలుదేరుతుంటే తన అయిష్టతను తన మనస్సులోనే ఉంచుకుని, రమాదేవికి, నీలకు బొట్టుపెట్టి తను తెచ్చిన పట్టుచీరలను అందించింది. వారు సంతోషంతో స్వీకరించేరు.

తల్లి రమాదేవి సంజ్ఞ చెయగ నీల వంగి పాదాలను తాకి ముందు శాంతాదేవికి, రామకృష్ణ మేనత్తకు, నరసింహంకు నమస్కారాలు చేసింది.

శాంతాదేవి మనస్సు కాస్త శాంతించి కాబోయే కోడలి తలను తాకి నూరేళ్ళు పసుపు కుంకుమలతో హాయిగ జీవించమని, మనస్ఫూర్తిగ దీవించింది. నరసింహం, అతడి భార్య తగు విధంగ దీవించేరు.

"మీకేమి ఇబ్బంది కల్గకుండ మా అమ్మాయిని వీలైనంత త్వరలో తెలుగు భాషను చదువను నేర్చుకోమంటాను. మా పిల్ల మీ అందరితో అన్నివిధాల కలసిపోవాలనే మా కాంక్ష. వేష, భాషలలో నైతేనేమి, భోజన ఆచారాలలో నైతేనేమి మీకే ఇబ్బంది కల్గనివ్వదు," అని రమాదేవి మాటిచ్చింది.

ఒక విధంగ వారంతా హాయిగ నిట్టూర్చి ప్రయాణమయ్యేరు. రైల్వే స్టేషనులో సత్యాజిత్ సిన్హా, నరసింహం ఆ ఫస్ట్ క్లాసు కంపార్టుమెంటులో కూర్చుని పెండ్లి ఏ నెలలో చేసేది ఏవిధంగ చేసేది మాట్లాడుకున్నారు.

"మీ తృప్తికి మీ పురోహితుణ్ణి తెచ్చుకోండి. మా పురోహితుడు ఉంటాడు. మంత్రాలలో తేడా ఏమి ఉండదని నా ఉద్దేశం. పెండ్లి జరిపించే విధానంలో ఉండొచ్చు. రెండు విధానాలలో ముఖ్యమైనవి ఎంచుకుని ఇరుపక్షాలకు తృప్తి కల్గేటట్టు జరిపిద్దాం," అన్నాడు సత్యాజిత్‌సిన్హా.

టైమయింది- గార్డు విజిల్ వినిపించింది. నరసింహం, రామకృష్ణ లేచి కదిలేరు. ముందు నరసింహం వెళ్ళేడు. రామకృష్ణ వెళ్ళబోతుంటే నీల నించుని చటుక్కున రామకృష్ణ చేతిని తన రెండు చేతులతో పట్టుకుంది. రామకృష్ణ తలెత్తి నీల ముఖంలోకి చూచేడు. నీల కండ్లు చెమ్మగిల్లి ఉన్నాయి. తనింత వరకు నీలతో సరదాగా మాట్లాడలేదని ఆమె మనస్సు నొచ్చుకుందని రామకృష్ణ గ్రహించేడు.

వెంటనే తన జేబు నుండి రుమాలుని తీసి, నీల కండ్లను ఒత్తి-

"డార్లింగ్- బి హాపీ", అన్నాడు చిరునవ్వుతో. ఆ చర్యకు, ఆ మాటకు, అతడి ఆప్యాయతకు ఉల్లాసపడి, నవ్వి అతడి చేతుల్ని వదిలేసింది. రామకృష్ణ త్వరగ బండి దిగిపోయేడు. ట్రెయిను కదలి వెళ్ళిపోయింది.


తను తరువాత ఇంటికివస్తానని చెప్పి రామకృష్ణ ఫియట్ కారుని తీసుకుని బీచికి పోయేడు. నరసింహం మేనల్లుడివైపు ఆలోచనగ చూసి, నిట్టూర్చి తను ఎంబాసిడర్ కారులో ఇంటికి బయలుదేరేడు.

రామకృష్ణ చిరునవ్వు మాయమైంది. ఆ ముఖంలో విచార ఛాయలు అలుముకున్నాయి. బుర్ర నిండ ఆలోచనలే- గజిబిజిగ అల్లుకుంటున్నాయి. బీచికి చేరిం తరువాత కారుని రోడ్డుకు ఓ ప్రక్కగ పార్కింగ్ చేసి, దూరంగ నిర్జన స్థలాన్ని చూసి వెళ్ళి కూర్చున్నాడు.

ఎంతపని జరిగిపోయింది! తనెందుకలా ప్రవర్తించేడు? ఆ మత్తులో తను

తన నవనీత వచ్చిందనుకున్నాడు. ఆ భావనతోనే ఆమెను దగ్గరకు తీసుకున్నాడు. ఒకసారి బాహువుల్లోకి ఆమెను చేర్చగానే ఒకదాని వెంబడి మరొకటి జరిగిపోయింది. ఏదో ఆ ఆనందం లీలా మాత్రంగ జ్ఞప్తికి వస్తూంది. ఇంతకీ ఆ నీలం కాంతిలో నీల తన ఆరాధ దేవత నవనీతలా తోచింది. తను నవనీత అనే పిలిచేడు. నీల ఆదంత ఏదో ముద్దు పేరనుకుంటుంది. నవనీత ఫోటో తన వద్ద లేదంటే అదే అర్థం తీసింది.

ఆ రాత్రి సంఘటనంత ఏదో కలలో జరిగినట్లు జరిగిపోయింది. ఆలోచనలు మరుగుపడి పోయి, కాంక్ష ఉద్రేకం చోటు చేసుకున్నాయి. నీలకు తనమీద ప్రేముంది. ఎన్నోసార్లు నవ్వుతూనే తన మనస్సును వెలిబుచ్చింది. అందుకే తను భ్రమలో నీలను కౌగిలించుకున్న ఏమి అనలేకపోయింది.





నీలను తను తప్పు పట్టలేదు. ఆమె తన్న వయస్సులోను, ప్రపంచజ్ఞానంలోను అధికుడైన తను వివేకం లేకుండ ప్రవర్తించడం తనదే తప్పు. నీలకు అన్యాయం జరగకూడదు. తను నీలను వివాహం ఆడి ఆమెనే ఏ సంశయాలు పెట్టుకోకుండ భార్యగ స్వీకరించాలి.

మరి నవనీత సంగతి? ఆమెలో ఆశలు రగిల్చి, ఆమె తనకు కాబోయే భార్యని నవనీతకే కాదు, తన స్నేహితుడు గణపతికి, ఆమె కుటుంబ సభ్యులందరికి మనస్సులో నాటి ఇప్పుడు తను ఏ మొహం పెట్టుకుని దూరంగ జరిగిపోగలడు. తను చేస్తున్న ద్రోహానికి నవనీత తట్టుకోగలదా? తను ఆమె ముందుకు వెళ్ళగలడా? వారందరికి ఏమని సంజాయిషి చెప్పుకోగలడు.

వారంత తన సహాయాన్ని, తన డబ్బును స్వీకరించేరంటే వారు ముష్టివాళ్ళు కాదు. ఆ మనస్తత్వమే లేదు వాళ్ళకు. తను నవనీతను భార్యగ తరువాత స్వీకరిస్తాడన్న నమ్మకంతోనే-తను బంధువన్న అపేక్షతోనే. వారంతా కట్టుకున్న ఆశల తోరణాలన్నిట్ని ఏ కర్కశ హస్తాలతో తను తృంచి పారేయగలడు?

రామకృష్ణ బాధతో, మనోవేదనతో, గజిబిజిగ తన చుట్టు భయంకరంగ అల్లుకుంటున్న ఆలోచనలతో ఉక్కిరి బిక్కిరవుతున్నాడు. నవనీతను, ఆమె అనురాగపు చూపుల్ని, ఆమె ప్రేమ పూరిత వాక్కుల్ని తలచుకుంటుంటే రామకృష్ణ కంటి నుండి బాధతో వెచ్చని నీరు చిమ్మనారంభించింది.

తను ఏ పాపం చేసేడని తన బ్రతుకిట్లా చిందరవందరైంది, అని రోదించేడు. అలా నిశిత తాపంతో చాలసేపు కూర్చుండి పోయేడు. ఆఖరికి ఓ నిర్ణయానికి వచ్చి లేచి ఇంటి ముఖమయ్యేడు.

జరిగిందంతా గణపతికి చెప్పి, తను నీలను త్వరలో వివాహం చేసుకొంటున్నట్టు తెలియజేసి, వెంటనే కాశ తన వివాహం జరిగిపోయిన వెల్లాళ్లకు సావధానంగ నవనీతకు నచ్చచెప్పి తనని క్షమించమని స్నేహితుడు గణపతి ద్వారా కోరుదామనుకున్నాడు.

నవనీతకు తను ఎదురుపడి తను చేసిన ద్రోహాన్ని క్షమించమని కోరడానికి తనకు ధైర్యం లేదు. ఆమె కండ్లలోని నిరాశను, దైన్యాన్ని తను చూడలేడు- అంత గుండె దిటవు లేదు తనకి.

ఇంటికి చేరిం తరువాత తనకు ఆకలి లేదని చెప్పి మేడ మీద తన గదిలోకి పోయి, త్రోవలో తను కొని తెచ్చుకున్న రెండు నిద్ర మాత్రలను వేసుకుని పడుకున్నాడు.

రెండు రోజుల తరువాత గణపతి వచ్చేడు. అవి ఇవి అన్నీ మాట్లాడుకున్నారు. రామకృష్ణలో మునుపున్న ఉత్సాహం లేకపోవడం గమనించేడు.

"రామకృష్ణా! నీ అతిధులు వెళ్ళిపోయేరులా ఉంది. నువ్వేం అలా ఉన్నావు?" అందోళనగ అడిగేడు.

రామకృష్ణ వెంటనే జవాబివ్వలేకపోయేడు. లేచి గదిలో పచార్లుచేయ నారంభించేడు. గణపతి ఆతురత ఎక్కువైంది. కాని మళ్ళీ అడగడానికి జంకిపోయేడు. రామకృష్ణ చెప్పదల్చుకుంటే

ప్రణయపల్లరి

తప్పక చెప్తాడు. లేకుంటే తను అడిగే ప్రయోజన ముండదు. కాస్సేపటికి రామకృష్ణ నిర్ణయానికి వచ్చి ఎదురుగ ఉన్న కుర్చీలో కూర్చున్నాడు.

"గణపతి! నేను నవనీతను పెండ్లి చేసుకోవడం లేదు.

"ఆ! ఏమలా?" చాల ఆశ్చర్యపోయేడు గణపతి.

"నా స్నేహితులు మా ఇంటికి రాయపూరు నుండి వచ్చేరే, నువ్వు గూడ చూసేవు వాళ్లందర్నీ, వాళ్ల అమ్మాయి నీలను పెండ్లి చేసుకోబోతున్నాను. వారు రాయపూరు చేరగానే త్వరలో ముహూర్తం నిర్ణయించి తెలియజేస్తామన్నారు", అని తలవంచుకుని కూర్చున్నాడు.

గణపతి కోపంగ- "మరి నవనీత గతేం కాను?" అని అడిగేడు.

"నాకు తెలీదు", అని వణుకుతున్న కంఠంతో జవాబిచ్చేడు.

"ఇది చాల అన్యాయం! రామకృష్ణ నువ్వింత ద్రోహం తలపెడ్తావనుకోలేదు", అని చాల వేదనతో అన్నాడు. తరువాత ఏదో అనుమానం కల్గి, అనునయంగ-

"రామకృష్ణ! ఇంతకి జరిగిందేమిటి? నా ప్రాణస్నేహితుడివి కద నాతో చెప్పవా?" అని వేడుకున్నాడు.

రామకృష్ణ మరుండబట్టలేక జరిగిందంతా చెప్పేసేడు. అంతా చెప్పేసేక అతడి నేత్రాలు అశ్రుపూరితాలైనాయి.

"ఇది నా క్లిష్ట పరిస్థితి- ఒక వైపు నాచే అపవిత్రమైన నీల, వేరొక వైపు నేను మనసార ప్రేమిస్తున్న నవనీత. నేను నీలకు న్యాయం చేస్తే, నవనీతకు ద్రోహం చేసిన వాడినౌతున్నాను. నీల, నవనీత ఇద్దరు నన్ను గాఢంగ ప్రేమిస్తున్నారు. నన్నేం చెయ్యమన్నావు చెప్పు?" అని ఎంతో వేదనతో చెప్పేడు.


గణపతి వెంటనే జవాబు చెప్పలేకపోయేడు. కొంతసేపు ఆలోచించేక-

"రామకృష్ణా! ఇట్టాంటి క్లిష్టమైన సమస్యకు నువ్వు తీసుకున్న నిర్ణయమే, సరైన పరిష్కారం. నువ్వు నీలను పెండ్లి చేసుకోడమే సబబు. ఆమె జీవితం నీవల్ల కలుషితం కాకూడదు".

రామకృష్ణకు గణపతి మాటలు కాల్తున్న హృదయానికి చల్లని వెన్న రాసినట్లైంది.

"వచ్చే నెల బహుశా నా పెండ్లి ముహూర్తమవొచ్చు. ఈ స్థితిలో నేను నవనీతకు ఎదురుపడలేను. నేను స్నేహితుడు పెండ్లికి రాయపూరు ఆ సమయానికి వెళ్లవల్సి వచ్చిందని నువ్వు నవనీతకు చెప్పాలి. ఈ సంగతేమి ఆమెకు చెప్పొద్దు. వెంటనే ఆమె దుఃఖపడితే మళ్ళీ ఆమె ఆరోగ్యం పాడవొచ్చు. ఆమె కొన్నాళ్ళు ఉల్లాసంగ ఉండని. నా తరఫున నువ్వు మదనపల్లికి డబ్బు తీసుకుని వెళ్లి-అక్కడ కట్టవల్సిన డబ్బును చెల్లించి, అక్కడున్న వారికి ఇవ్వవల్సింది ఇచ్చి, నవనీతను హాస్పిటల్ నుండి డిస్చార్జి చేయించి , తీసుకునిరా. ఇక్కడకొచ్చిం తరువాత నేను నా బి. ఎల్. రిజల్టు కోసం అలహాబాదు వెళ్లేనని, ఓసారి, లాయరుగ ప్రాక్టీసు చేయడానికి వసతి కోసం హైదరాబాదు వెళ్లేనని కొన్నాళ్ళు నువ్వు ఆ కుటుంబ సభ్యులతో అబద్ధమాడాలి".

"ఈలోగా నవనీతకు నువ్వు తనని



తప్పించుకుని తిరుగుతున్నావని అనుమానం కల్గదనుకుంటున్నావా?"

"కల్గుతుంది. అలా కల్గడమే మంచిది. నువ్వు నెల్లాళ్ల తరువాత ఈ చేదు నిజం చెప్పేసరికి ఆమె కొంత సమాధానపడే ఉంటుంది".

"తరువాత?"

"తరువాత ఆమె దారి ఆమెది- నా దారి నాది".

"అంత సులువుగ దారులు వేరవుతాయా?"

"అవాలి- నీలను వివాహం చేసుకున్నాక, నేను మనస్సు ఒక చోట మనువొక చోట ఉంచి ప్రవర్తించడం ద్రోహ చర్య అవుతుంది. నా మనస్సు నుండి నవనీతను త్రోసివెయ్యాలి. అప్పుడే నేను నీలతో సఖ్యంగ ఉండగలను. నావలన నీల కంట తడిపెట్టే అవకాశాన్ని నేను కల్పించకూడదు.

"నీ భావాలు చాల ఉదాత్తంగ ఉన్నాయి గాని, జీవితాలు అంత సాఫీగా సాగిపోతాయన్న నమ్మకం నాకు కల్గడం లేదు. సరే- నువ్వు చెప్పినట్లే చేస్తాను. వచ్చే నెలాఖరు వారంలో కదా నేను మదనపల్లి వెళ్లాలి. ఈలోగా నీ వివాహం నిశ్చయమైతే నేను నీ పెండ్లికి రావచ్చు?"

"దానికేం- నాకు విశాఖలో ఉన్న ముఖ్య స్నేహితుడివి నీవే కదా, నువ్వు రాకుండ ఎలా? తప్పక నువ్వు మాతోనే వద్దువుగాని".

మరో వారం రోజులకు రాయపూరు నుండి ఉత్తరం వచ్చింది- పెండ్లి ముహూర్తం ఆ మరుసటి నెల 22వ తారీఖున నిశ్చయించడమైందని, అందర్ని 20వ తారీఖున రాయపూర్ పాసింజరులో బయలుదేరి రమ్మని.

రామకృష్ణ పెండ్లి శుభలేఖల్ని ఎంతో ఆప్తులైన వారికి, ఎంతో ముఖ్యులైన నరసింహగారి పరిచయస్తులకు, క్లయింట్లకు తన స్నేహితులకు మాత్రమే పంపించేరు. శాంతాదేవి కోడలుకి పెట్టడానికి నలభై వేల రూపాయల నగల్ని కొని తీసుకొని వెళ్ళింది.

సత్యజిత్‌సిన్హా తన కూతురు నీల పెండ్లిని అత్యంత వైభవంగ జరిపించేరు. పెండ్లికొడుకు తరఫువారు కొద్దిపాటే వచ్చిన ఆడ పెండ్లివారు చాలమంది వచ్చేరు. పెండ్లిలో కట్నంగ ఒక లక్ష రూపాయలకు చెక్కును రామకృష్ణ చేతుల్లో పెడితే రామకృష్ణ నవ్వుతూ "మీ అమ్మాయి కన్న విలువైన కానుక మరేం కావాలి? నాకు వద్దండి", అని త్రోసిపుచ్చేరు.

"అలా వీలు కాదు- మా అందరి సంతృప్తికి తీసుకో బాబు", అని సత్యజిత్‌సిన్హా, రమాదేవి బ్రతిమాలగ రామకృష్ణ పెన్ను తీసి ఆ చెక్కు వెనుక తన భార్య నీల పేరును ఎండోర్సుమెంటు వ్రాసి నీలకు ఆ చెక్కును ఇచ్చేసేరు నవ్వుతూ.

"థాంక్యూ- మా నాన్నగారి డబ్బు మనదగ్గరుండడం తప్పుకాదు. ఉండనీండి, మన కొత్త కాపురానికి పనికొస్తుంది", అని ఉత్సాహంగ తీసుకుంది.

24వ తారీఖు సాయంత్రంకు అందరు విశాఖపట్నం వచ్చేరు. పెండ్లి కూతురుతో తల్లి, నీల అక్క వచ్చేరు. 25వ తారీఖు ప్రొద్దున్న గృహ ప్రవేశం. సాయంత్రం రిసెప్షను జరిగింది. 27వ తారీఖున నీలను తీసుకుని రామకృష్ణ హనీమూన్‌కని మద్రాసు మెయిల్లో బయలుదేరి ఊటీకి వెళ్ళిపోయేరు, ఫస్టుక్లాసు ఎయిర్‌కండిషన్డు కోచిలో రెండు బెర్తులున్న కుపె రిజర్వేషన్ చేయించి.

అదే రోజు సాయంత్రం తిరుపతి ఎక్స్‌ప్రెస్‌లో సెకెండ్ క్లాసులో ఒక బెర్తు తీసుకుని గణపతి బయలుదేరేడు మదనపల్లికి, నవనీతను అక్కడున్న శానిటోరియం నుండి తేవడానికి. గణపతి మనస్సంతా చాల దిగులుగనుంది.

నీల చాల ఉల్లాసంగ ఉంది-రామకృష్ణ మనస్సులో ఏమున్నదో తెలియదు గాని పైకి ఉత్సాహంగానే ఉన్నాడు. ఉన్నత కుటుంబం నుండి వచ్చినది, సౌందర్యవతి అయిన నీలను భార్యగ పొందినందుకు ఆనందం కాకపోతే మరేమిటి అనుకున్నాడు గణపతి.

(28)

గణపతిని చూడగానే నవనీత గది బయటకు ఆతురతగ వచ్చి కనుచూపు మేరలో రామకృష్ణను గానక గణపతిని అడిగింది- "రామకృష్ణగారేరి?"

అప్పటికే త్రోవ పొడవున ఎన్నోసార్లు మననం చేసుకున్నది అనేసేరు గణపతి-

"హఠాత్తుగ అతని స్నేహితుడికి రాయపూర్‌లో వివాహం కుదిరింది. రామకృష్ణ ఆ స్నేహితుడు అలహాబాదులో కలసి మూడేళ్లు



గాభరా మనిషి

గజపతికి గాభరా ఎక్కువ. కొత్తగా కాపురానికొచ్చిన అతని భార్య కడుపు నొప్పిగా ఉందంటే లేడీ డాక్టర్‌కు కబురు చేశాడు. ఆమె అతని భార్య ఉన్న గదిలోకి వెళ్ళింది. కాస్సేపయ్యాక గది తలుపును ఓరగా తీస్తూ, "మీ ఇంట్లో స్క్రూ డ్రయివర్ ఉందా?" అందా డాక్టరు.

గజపతి హడావిడిగా వెతికి ఓ స్క్రూడ్రయివర్ తీసుకొచ్చి, ఆమె కిచ్చాడు. కాస్సేపయ్యాక ఆమె మళ్ళీ గది తలుపు తెరిచి, "ఒక సుత్తి కూడా కావాలి... అర్జంటుగా," అంది.

గజపతి గుడ్లు తేలవేస్తూ, "తల్లీ! నా భార్యకు ఏమైంది?" అని ఆదుర్దాతో అడిగాడు.

"ఇంకా పరీక్ష చేయందే ఏమని చెప్పేది? నా బ్యాగ్ తాళం చెవి తీసుకురావడం మరిచా. ఇప్పుడీ బ్యాగ్ తెరవడానికే ఇన్ని అవస్థలూ," అంది డాక్టర్.

అప్పటికి గాని గజపతి తేరుకోలేదు.

జి.బి.జి

చదువుకున్నారు. ఎంతో సన్నిహితులు. అందుకే కాదనలేక తను ఇలా రాయపూర్‌కి వెళ్ళి నన్నిలా పంపించేడు. ఈ శానిటోరియం వ్యవహారం చూసుకుని మిమ్మల్ని డిశ్చార్జి చేయించి విశాఖపట్నం తీసుకు రమ్మని. మనం విశాఖ చేరిం తరువాత రామకృష్ణ వచ్చి మిమ్మల్ని తప్పక కలుస్తానని చెప్పమన్నాడు.

నవనీత ముఖంలో సన్నటి చాయ కమ్మింది. గణపతి జవాబు ఆమెకు తృప్తిని కలుగజేయలేదు. నవనీత ఏవేవో కలల్ని కన్నది. రామకృష్ణతో తిరుగు ప్రయాణంలో తిరుమల, తిరుచానూర్, కాళహస్తి వెళ్ళి రామకృష్ణ సమేత నించుని ఆ వెంకటేశ్వరుని, అలివేలుమంగమ్మని, ఆ ఈశ్వరుని, ఆ జ్ఞానప్రసూనాంబని పూజించి వారి దీవనలను అందుకుని ఇంటిముఖమవాలని. కాని అదంత వట్టి కలగానే పోయింది. మరి యాత్రలు వద్దనుకుంది. నవనీత తండ్రికి రామకృష్ణ రాకపోవడం నిరుత్సాహం కలిగించింది. అతడి మనస్సులో లీలగ సంశయం కల్గి దిగులు కల్గింది.

గణపతి అక్కడొక రోజుండి డాక్టర్లను, ఆ శానిటోరియం సూపరింటెండెంటుని కలసి వారికి చెల్లించవల్సిన ఫీజులను చెల్లించి నవనీతను శానిటోరియం నుండి డిశ్చార్జి చేయించి తిరుగు ప్రయాణమయ్యేడు వారితో.

"చూడమ్మా- నౌ యు ఆర్ పెర్ఫెక్ట్లీ ఆల్‌రైటు. మరే మందులు, టానిక్కులు తీసుకోనవసరం లేదు. మీరెప్పుడు మీ ఇంట్లో తీసుకుంటుండే భోజనమే చేయొచ్చు. అన్నిటి కన్న ముఖ్యం, మీకీ వ్యాధి వచ్చిందని మీరు పూర్తిగ మరచిపోవాలి. మీ సహజ జీవితాన్ని మరే కాన్‌స్ట్రైయిన్సు లేకుండ గడపొచ్చు." అని అక్కడున్న చీఫ్ చెప్పి సాగనంపేడు.

విశాఖపట్నం చేరగానే కుటుంబ సభ్యులందర్ని కలసి ఆనందంగ మరే ఆలోచనలు లేకుండ నాల్గు రోజులు గడిపింది. ఆ తల్లి ఎంతో మురిసిపోయి భర్తతో రహస్యంగ అంది- "అమ్మాయికి

ప్రణయవల్లరి

కొత్త ఒళ్ళొచ్చి, సంపూర్ణ ఆరోగ్యంతో నిగారింపు కల్గి, మేలైన ఛాయతో మునుపటి కన్న చాల అందంగ ఉంది కదండి?"

"అవునుగాని అమ్మాయి ముందరనేవు సుమా. దిష్టి తగలగలదు." అని హెచ్చరించేడు.

నాల్గు రోజుల తరువాత గణపతి వస్తే అడిగింది రామకృష్ణ గురించి. అంతకు ముందే తయారు చేసుకున్న జవాబు చెప్పేసేడు.

"నాకు నిన్ననే ఉత్తరం వచ్చింది. రామకృష్ణ రాయపూరు నుండి అహమదాబాదు వెళ్ళేడట తన లా పరీక్ష రిజల్ట్సు గురించి. ఓ వారం రోజులలో తిరిగి వస్తానన్నాడు." నవనీత మనస్సంతా అదోలా అయిపోయింది. తను అన్ని బాధలుపడి, విముక్తురాలై తిరిగి వచ్చేక తనకీ ప్రపంచంలో అన్నిటి కన్న విలువైన స్నేహితుడు రామకృష్ణ దూరంగ ఉండిపోవడం బాధగ తోస్తుంది. కాని గణపతి అబద్ధమాడుతున్నాడన్న అనుమానం ఏ కోశాన నవనీతకు గాని ఆ కుటుంబ సభ్యులకు గాని కలుగలేదు.

ఈలోగా నేషనలైస్డు బ్యాంకుల ప్రొబేషనరీ ఆఫీసర్ల పరీక్షల డేట్సు తెలిసేయి. మరే ఆలోచన లేక చాల శ్రమపడి రాత్రి పగలు శ్రమించి పరీక్షలు వ్రాసింది నవనీత. బాగానే పాసవచ్చుని ఆశించింది. మీ పరీక్షలు అయిపోనీండి వచ్చి కలుస్తాను అని చెప్పి గణపతి ఆ పదిహేను రోజులు కనిపించలేదు.

పరీక్షలైనాక మరి మనసుండ బట్టక తమ్ముడు రవిని రామకృష్ణ ఇంటి యడ్రసు ఇచ్చి పంపించింది.

"నువ్వు మరే వివరాలు చెప్పక రామకృష్ణ గారున్నారా? ఎక్కడకు వెళ్ళేరు? ఎప్పుడొస్తారు? అని అడిగి రా." అని నవనీత చెప్పింది.

రవి వెళ్ళేసరికి ముందు గదిలో ప్లీడరు గుమస్తా రామలింగం యేదో రాసుకుంటున్నాడు. ప్రక్కగదిలో నరసింహం క్లయింట్లతో మాట్లాడుతున్నాడు. రవి ప్లీడరు గుమస్తాను వేసిన మూడు ప్రశ్నలకు మూడు జవాబులను ముక్తసరిగ చెప్పేడు- "రామకృష్ణగారు లేరు- ఊటీ వెళ్ళేరు- మరో నెల్లాళ్ళు పడుతుంది."

రవి తిరిగొచ్చి అక్కకు చెప్పేడు. నవనీత నిర్ఘాంతపోయింది. రామకృష్ణ ఇంట్లో వాళ్ళు చెప్పిన దానికి, గణపతి చెప్పిన దానికి ఏమి పొంతన కుదరడం లేదు. మనసంతా దిగులై తండ్రికి, తల్లికి ఆ విషయం చెప్పింది.

"ఏమోనమ్మా- అతడిని చూస్తే మాట తప్పే మనిషిలా తోచలేదు. నువ్వు కష్టంలో ఉన్నప్పుడు అంత అనురాగం చూపి మాతో బాటు తను ఎంతో వ్యథను పొంది ఆదుకున్న వ్యక్తి, ఇప్పుడిలా దూరంగ పోవడానికి కారణమేదైన ఉండొచ్చు. మనం ఓపికతో అతని రాక కోసం నిరీక్షించడం తప్ప మరేం చేయగలము. అనవసరపు సందేహాలు పెట్టుకుని బాధపడకు," అని తల్లి జానకమ్మ సర్ది చెప్పింది కూతురికి. కాని నవనీత మనస్సు తృప్తి చెందలేదు. వ్యాకుల పడజొచ్చింది.

రంజిత్ కొత్త చిత్రం

విలన్ పాత్రల నుంచి చిత్ర దర్శకుడిగా మారిన రంజిత్ నిర్మించిన 'కర్‌నామా' చిత్రం ఫ్లాప్ అయినప్పటికీ మరో చిత్రాన్ని నిర్మించే ప్రయత్నంలో వున్నాడు. కొత్త చిత్రంలో మిథున్ చక్రవర్తి హీరోగా నటిస్తున్నాడట. హీరోయిన్‌గా మీనాక్షి శేషాద్రిని ఎన్నుకోవాలని రంజిత అనుకుంటు న్నాడు. కాని డింపుల్‌ను ఎన్నుకోమని సలహా యిస్తున్నారు. మరి చివరికి హీరోయిన్‌గా రంజిత్ ఎవరిని ఎంపిక చేస్తాడన్నది సస్పెన్స్‌గా మిగిలిపోయింది.

మాధురి ఫ్రెండ్స్



మాధురీదీక్షిత్‌కు వున్న స్నేహితుల్లో ఎక్కువమంది మగవారేనట. తనతో నటించే నటులనే ఆమె నమ్ముతుంది, స్నేహితులుగా స్వీకరిస్తుంది. నటీమణులు ఎవ్వరినీ నమ్మదట. కారణం అడిగితే వెనుకన గోతులు తీస్తుంటారని అందుకే వాళ్లను నమ్మనని ఖచ్చితంగా చెప్తోంది. మరి మగాళ్లని నమ్ముతున్న మాధురి నీటమునుగుతుందో... పాల మునుగుతుందో...?

నవనీత వ్యాధిగ్రస్తురాలైనప్పుడు నవనీత అన్న ఒకసారి భిలాయి నుండి వచ్చి చూచిపోయేడు మొదట్లో. తరువాత తనకు కల్గినప్పుడు వంద ఎబ్టై మనిఆర్డరు చేసి ఇంటికి పంపడమే గాని మరి రాలేదు సెలవు దొరక్క. పెద్దకొడుకు ఏమైన ఆక్షేపిస్తాడేమోనని పరంధామయ్య రామకృష్ణ అనే ధనికుడు తమకు సహాయం చేస్తున్నాడని తెలియజేయలేదు. నవనీతను మదనపల్లి శానిటోరియంలో చేర్పించేడని మాత్రం తెలియజేసేడు. తరువాత నవనీత ఆరోగ్యవంతురాలై తిరిగి వచ్చిందని ఇప్పుడు వ్రాసేడు.

నవనీత అన్న సెలవు దొరకి చెల్లెల్ని చూసిపోదామని తనొక్కడే వచ్చేడు. అన్నను చూసి నవనీత సంతోషించింది. ఇరుప్రక్కల కుటుంబ సంక్షేమాలు ఒకర్ని ఒకరు అడిగి తెల్సుకున్నాక ఏవేవో కబుర్లలో పడ్డారు.

"నాన్నా! నవనీతకు ఒక మంచి సంబంధాన్ని మా ఊరిలోని డాక్టరుగారు చెప్పేరు. ఆ మధ్యన నేను మా చిన్నవాడికి జ్వరమొస్తే డాక్టరుగారి దగ్గరకెళ్లేను. అతని బావమరిది కొడుకు నాగపూరులో ఇంజినీరింగు పని చేస్తున్నాడట. వారికి పిల్ల అందంగా ఉండి, గ్రాడ్యుయేటు అయితే కట్న కానుకల్ని మనమేమిస్తే వాట్ని పుచ్చుకోడమే గాని బేరాలు చేయరట. ఆ పెండ్లి కొడుకు తండ్రి అడ్రసిచ్చేరు. మా డాక్టరుగారు చాల నిజాయితీపరులు. అతను పెండ్లి కొడుకు చాల మంచివాడు, వాళ్ల కుటుంబంవారు చాల నెమ్మదస్తులు, డబ్బు మనుష్యులు కారని సర్టిఫికేట్ ఇచ్చేరంటే మనకి మరే అనుమానముండకూడదు", అని చెప్పి తన సూటుకేసు నుండి ఓ తెల్లటి కార్డును తెచ్చిచ్చేడు.

"ఇదేమిటిరా ఇదేదో పెండ్లి శుభలేఖలా ఉంది. ఇది తెచ్చేవు", అన్నాడు తండ్రి పరంధామయ్య.

"డాక్టరుగారి టేబిలు మీద ఈ శుభలేఖ ఉంది. అతనే సరైన కాగితం వెంటనే దొరక్క ఈ శుభలేను తిప్పి వెనుక వైపు ఆ యడ్రసు వ్రాసిచ్చేరు".

పరంధామయ్య కండ్లజోడు లేకుండ చదవలేడు గనుక తరువాత చూడొచ్చని ఆ కార్డుని మధ్యకు మడతపెట్టి జేబులో పెట్టుకున్నాడు. రెండు రోజులుండి పరంధామయ్య పెద్దకొడుకు భిలాయ్ వెళ్లిపోయేడు. వారందరికి రామకృష్ణ మీద దృష్టుండబట్టి ఆ నాగపూరు పెండ్లి కొడుకు గురించి ఆలోచనే చేయలేదు.

రెండు రోజుల తరువాత చాకలికి బట్టలు వేస్తూ నవనీత తండ్రి చొక్కా జేబు నుండి ఆ కార్డును తీసింది. మడతలో నున్న కార్డుపైన కనిపిస్తున్న శుభలేఖను • కుతూహలానికి తీసి చదివింది.

శ్రీ సత్యజిత్‌సిన్హా ద్వితీయ కుమార్తె నీలను విశాఖపట్నం వాస్తవ్యులైన లేటు శ్రీనివాసరావుగారి ఏకైక పుత్రుడు రామకృష్ణకు ఇచ్చి 22న రాయపూరులో వివాహం జరిపించబడును- అదే సారాంశం.

అంతే నవనీత అలా కొయ్యబారిపోయింది. గత నెల 22వ తారీఖున వివాహం కనుక రామకృష్ణ తనని తేవడానికి ఆ నెలాఖరున రాలేదు. పైగ తమ్ముడు రవి ఇంటికి వెళ్తే ఊటీ వెళ్లారని చెప్పేరు. ఈ నిజాన్ని చెప్పలేక గణపతి అన్ని అబద్ధాలాడవల్సి వచ్చింది. ఆలోచనలన్ని తుఫానులా వీచి ఆమెను ఉక్కిరిబిక్కిరి చేసేయి. ఆఖరికి ఊపిరి సరిగ సలపక మెదడు మొద్దుబారి నవనీత తెలివితప్పి నేలకు ఒరిగి పోయింది.

చాకలి వేసిన కేకకు లోపలనుండి పరంధామయ్య, జానకమ్మ పరుగెత్తుకుని వచ్చి నవనీతను చూచి భయంతో కంపించిపోయేరు.

పరంధామయ్య నాడి చూసి అమ్మాయికి ప్రాణ భయం లేదని తెల్సి భార్యకు చెప్పేడు. జానకమ్మ నీళ్ళు తెచ్చి నవనీత ముఖం మీద జల్లింది. కాస్సేపటి నవనీతకు తెలివి వచ్చి కండ్లు విప్పింది. తల్లి, తండ్రి ఆమెను మెల్లగ లేవనెత్తి గదిలోనికి తీసుకుని పోయి మంచం మీద పడుకోబెట్టేరు.

ఈ సందడంత చూచి చాకలిది గాభరాపడిపోయి మరునాడు బట్టలకొస్తానని జారుకుంది. నవనీత చెల్లెలు వనజ ఏదో దుర్ఘటనను శంకించి వీధి తలుపుల్ని మూసేసి గడియపెట్టి గదిలోకి వెళ్లింది.

"ఏమమ్మ నవనీ! ఏమయిందమ్మా?"

నిత్య జీవితంలో కెమిస్ట్రీ

జీవకణానికి ఎంజైమ్సు అనబడే రసాయనిక ఉత్ప్రేరకాలను తయారుచేసే ప్రత్యేక లక్షణం ఉంది. కాని డెన్వర్‌లోని 'కొలరాడొ హెల్త్ సైన్సు సెంటర్'కు చెందిన జీవరసాయన వేత్తలు, మిలియన్ల సంవత్సరాల పరిణామక్రమం యొక్క ఆవశ్యకత లేకుండ, కృత్రిమంగా ఎంజైమును తయారుచేసి జీవకణంతో పోటీపడ్డారు. కార్ల్ డబ్ల్యు. హాన్, జాన్ యం. స్టివార్ట్ అనే శాస్త్రవేత్తలు, నిర్దిష్టమైన రసాయనిక స్థానాల్లో ప్రొటీన్స్‌ను ఖండించే 'కిమోట్రిప్సిన్' అనే ఎంజైమును అనుకరించగల అణు నిర్మాణానికి పూనుకున్నారు. కిమోట్రిప్సిన్‌లోని ప్రొటీన్స్‌ను ఖండించే స్వభావానికి కారణమైన ఎమినో ఏసిడ్స్‌గురించి ఈ పరిశోధకులకు తెలుసు. ప్రొటీన్స్ నమూనాతో కూడిన కంప్యూటర్ ప్రోగ్రామ్‌ నుపయోగించి, ఈ ఎమినో ఏసిడ్స్ చర్యలకు తోడ్పడగల ఒక అణువును వీరు రూపొందించారు. ఈ అణువుకు, ఒక చివర కలపబడి సమాంతరంగా ఉన్న నాలుగు ప్రొటీన్ సిలిండర్స్ ఉన్నాయి. రెండవచివర ఎమినో ఏసిడ్స్ ఉన్నాయి. ఖండించబడవలసిన ప్రొటీన్ ఉండటానికి, 'పాకెట్' అనే స్థానం ఏర్పరచబడింది. ఈ పరిస్థితుల మధ్య పరిశోధకులు అణువును కృత్రిమంగా తయారుచేసారు. యిది కిమోట్రిప్సిన్ ఖండించే ప్రొటీన్స్‌నే ఖండించి, కిమోట్రిప్సిన్‌లాగే ప్రవర్తించింది. అయితే దీనికి సహజ ఎంజైముకున్నంత వేగం లేనప్పటికి, అధిక ఉష్ణోగ్రతలను ఎక్కువగా తట్టుకోగలదు. దీనికి 'కిమోహెలిజెమ్-1' అని పేరు పెట్టారు. దీనికి ప్రత్యేకమైన ఉపయోగాలేమీ లేనప్పటికి, యితర కృత్రిమ ఎంజైముల తయారీకి యిది దారితీస్తున్నది. స్టివార్ట్‌బృందం, సర్పాలు, పురుగుమందుల వల్ల ఏర్పడే విషప్రమాదానికి చికిత్స చెయ్యగల ఎంజైము తయారీకి ప్రయత్నాలు చేస్తున్నారు.

కృత్రిమ ఎంజైము

-మహావాది రాయలు

ప్రణయవల్లరి

అని దగ్గుత్తికతో అడిగింది జానకమ్మ.

చేతిలో నున్న శుభలేఖను తండ్రికి అందించి, తలగడలో ముఖాన్ని అన్చి వెక్కి వెక్కి ఏడ్వనారంభించింది. పరంధామయ్య సావిడిలో కొచ్చి కళ్ళజోడు తీసి వాలు కుర్చీలో కూర్చుని ఆ శుభలేఖను చదివేడు. సంగతి అర్థమై నిశ్చేష్టుడై అలా ఉండిపోయేడు. జానకమ్మ సావిడిలోకొచ్చి సంగతేమిటని భర్తను గట్టిగ అడిగింది.

"ఏం చెప్పమన్నావ్- మన కాళ్ళ క్రింద భూమి కూలి మనమంతా గోతిలో పడ్డామే. రామకృష్ణ రాయపూరులోని ఓ హిందీపిల్లను గత నెల 22వ తారీఖున పెండ్లి చేసుకున్నాడే. అందుకే ముఖం చెల్లక మనముందుకు రావటంలేదే. ఎంత మోసగాడు!" అని సగం దుఃఖంతోను, సగం కోపంతోను అని తలమీద చేతులు పెట్టుకుని అలా నిరసంగ కుర్చీలో వాలిపోయేడు.

'ఆ! ఎంత అన్యాయం! మనందరి మనస్సులలో అన్ని ఆశలు కల్పించి ఆఖరికిలా చేస్తాడా- మన అమ్మాయి గతేం కాను?" అని ఆశ్చర్యంతో దిగులుతో అలా అక్కడే కూర్చుని కంట తడిపెట్టింది.

ఆ రోజంత నవనీత ఏమి తినలేదు. మాటి మాటికి ఏమేమిటో తల్చుకుని ఏడుస్తూనే ఉంది. తల్లి, తండ్రి ఊరడించ డానికి ఎంత ప్రయత్నించిన ఆమె అశ్రుధార ఆగలేదు.

ఆ మరునాడు నవనీత మామూలుగ లేచి తన విధుల్ని యాంత్రికంగ చేసుకుని పోయింది. తల్లి బలవంతం మీద భోజనం చేసింది. ఆ రోజంత నిస్తేజంగ చరించింది.

ఆఖరికి ఆ తల్లి దండ్రులు మనస్సు జోడ చేసుకుని స్థిమిత పడ్డారు. రామకృష్ణ ఏనాడు నవనీతను పెండ్లి చేసుకుంటానని వారి ముందర అనలేదు. అతడు సన్నిహితంగ, ఆదరణతో ప్రవర్తిస్తే తామే అట్లాంటి పరిణామాన్ని ఊహించు కున్నారు. ఇప్పుడు రామకృష్ణ వేరే గొప్పింటి అమ్మాయిని చేసుకుంటే ఏమలా చేసేవని అడగడానికి హక్కు తమకేముంది- ఇంతవరకు అతడు చేసిన సహాయానికి కృతజ్ఞతలు చెప్పుకోడం తప్ప.

నవనీత చాల ఆలోచించింది. తల బ్రద్దలవు తుందన్న వరకు. నవనీతకు తెల్సు ఆనాడు ముసనపల్లెలో [illegible] అన్న మాటలు- "నవనీత [illegible] నువ్వు నా దానివే. నా హృదయంలో శాశ్వత స్థాన మేనాడో ఇచ్చేను. ఇంకొద్ది నెలల్లో నా శరీరంలో భాగంగ నిన్ను చేసుకుంటాను."

మరి ఆ మాటలుకి అర్థ మేమిటి. తనని విశాఖపట్నం వచ్చిం తరువాత వివాహ మాడతాననేకదా? మరి ఇంత హఠాత్తుగ ఇంకొక పిల్లతో, అదీను ఓ హిందీ పిల్లతో వివాహ మెలా సంభవమైంది? తనని మోసం చెయడాని కన్న మాటలనుకుందా మంటే తన నుండి ఏమాశించి? తనేమివ్వ గలదని? అతని చూపుల్లో మోహమేనాడు గోచరించ లేదే- దయ, నిర్మలత్వం తప్ప. కాదు ఇందులో తనకు తెలియని సంఘటన ఏదైన ఉండొచ్చు. ఈ హఠాత్ పరిణామానికి అనూహ్యమైన కారణ మేదో ఉండి ఉంటుంది.

ఏది ఏమైన తన ఆశలు, తన కోరికలు, తన కలలు ధ్వంసమయ్యేయి. తన జీవితము మోడుగ పోవల్సిందే. తను రామకృష్ణను అంత గాఢంగ ప్రేమించిన తరువాత మరెవ్వరికి తన మనస్సులో స్థానమివ్వలేదు. తన ఆరాధనను తన మనస్సులోనే ఉంచుకుని జీవితాన్ని గడపాలి- అని ఓ నిర్ణయాని కొచ్చింది నవనీత.

(ఇంకావుంది)

ఈ వారంలో మీ యోగం

8-2-1991 శుక్రవారం మొదలు 14-2-1991 గురువారం వరకు

మేషం: ఏ వ్యవహారమైన సుఖదాయకం, శుభదాయకం. వారాంతాన ఉద్యోగులకు చెప్పతగిన అనుకూల మార్పులున్నాయి. రాజకీయంగా కొందరకు మేలుండుట గమనింపదగిన అంశం. స్త్రీలకు: ఉద్యోగ యత్నాలు సానుకూలం, ధనలబ్ధి.

వృషభం: సభామర్యాద యున్నది. మాటకు అధిక గౌరవం. కొందరు మిత్రులు మీ వ్యాపారాన సహాయ పడనున్నారు. బంధుమిత్ర సహాయమున్నది. పంపిణీ దారులకు మేలున్నది. కలసి రాదనుకున్న వ్యవహారం సానుకూలం కానున్నది. స్త్రీలకు: ధనలబ్ధి.

మిధునం: ఆశయసిద్ధి, ఆదాయవృద్ధి రాజకీయంగా అనుకూలత, విదేశీయానం కొందరకు, పత్రికారంగాభివృద్ధి కొందర కు, రచనా వ్యాసంగాన అభివృద్ధి కొంద ర కు, సుఖశాంతులు కొందరకు, స్త్రీలకు: నూతనోత్సాహం, ఉద్యోగరీత్యా చెప్పతగిన మార్పులు రావచ్చు.

కర్కాటకం: బహుదూరం వెళ్లవలసిన అగత్యమున్నది. వస్తుసేకరణకు ఆస్కారం. రాజకీయంగా మేలున్నది. చిత్ర రంగాన శ్రమించువారికి , దర్శకులకు, గాయకులకు, నిర్మాతలకు యోగ్యమైన వారం. స్త్రీలకు: కార్యసిద్ధి, ధనలబ్ధి.

సింహం: మాటకు అధిక గౌరవమున్న, గౌరవించేవారు తగ్గుతారు, చికాకు ఏర్పడవచ్చు. రాజకీయ వాదులకు యోగదాయకమైన వారం. కానీ కార్యరంగాన దిగినవారు వెనుతిరిగి రావద్దు. అపూర్వ వస్తు సేకరణకు కొందరకు ఆస్కారం. స్త్రీలకు: శుభదాయకవారం. విలువగల వస్తువులు సేకరించగలరు.

కన్య: అందవలసిన పైకం అందకపోవటంతో చికాకు అధిక మవుతుంది. చాలా కాలంగా ఇళ్లు వదలిన వారు, గృహోన్ముఖులవుతారు. వారం మధ్య భాగం లాభదాయకం, ఇంట జరగవలసిన శుభకార్యం దూరానికి వెళ్లటం. కూడా గమనింపగలరు. చిత్రరంగాన కొందరకు సదవకాశాలున్నాయి. ఉత్తముల సాహచర్యం ఉంటుంది. స్త్రీలకు: శుభదాయకం, కార్యానుకూలత, ఇకనేం? అన్ని విధాల మేలే.

తుల: పత్రికారంగాన శ్రమించువారికి, అధిపతులకు యోగదాయకం, పాత్రికేయులకు, చిత్రరంగాన పంపిణీ దారులకు అధిక యోగదాయకమైన సమయం. చిత్రాలను నిర్మించు వారికే యోగాధ్యం, స్త్రీలకు: కార్యసిద్ధి, ధన లబ్ధి.

వృశ్చికం: అప్రయత్న ధనలబ్ధి . కార్యసిద్ధి. ప్రయాణారంగాభివృద్ధి, శుభదాయక వారం. అయినవారి సంబంధం నిశ్చయింపబడుట గమనించదగిన అంశం. ఇరుగు పొరుగు వారితో జాగ్రత్త అవసరం. ప్రతిభకు తగిన గౌరవాధిక్యత, ఆశయసిద్ధి. స్త్రీలకు: సభామర్యాద, ధనలబ్ధి.

ధనుస్సు: ఆదరాభిమానాలున్నాయి. సాహిత్యరంగాన అనుకూల మార్పు రానున్నది. పత్రికా రంగాన ప్రసిద్ధి యున్నది. 'శని' అనుకూలుడు కానున్నాడు. అప్రయత్న ధనలబ్ధి. 'స్పెక్యులేషన్' లాభప్రదం. బంధుమిత్ర సమాగమం. కార్యసిద్ధి. స్త్రీలకు: ధనయోగం, కార్యసిద్ధి.

మకరం: పదిమందిలో, సభలందు ప్ర. ప్ర. ఒకవేళ వ్యాపారం చేయువారికి సర్వానుకూలత. యోగదాయకమైన సమయం. వృత్తి యందు పెంపు చేకూరుట గమనింపదగిన అంశం. కళాసాహిత్యరంగానుకూలత కొందరకు. స్త్రీలకు: అన్ని రంగాలలో యోగదాయకం.

కుంభం: దూరబంధువులు రానున్నారు, వారిని గౌరవించాలి! అలానే అతిథి అభ్యాగతులను ఆదరించవలసిన వారం. సభామర్యాద కొందరకు, ఆదాయవృద్ధి, కార్యాచరణ మందు అనుకూలత కొందరకు చెప్ప తగిన అంశం. శుభదాయకం. ఆరోగ్యదాయకం, స్త్రీలకు: కార్యానుకూలత.

మీనం: అయినవారితో,కాని వారితో తగాదాలు రాకుండా చూచుకోవాలి. చుట్టుప్రక్కల వారితో జాగరూకత అవసరం. సభామర్యాద కొందరకు, ఆదాయవృద్ధి కొందరకు, యత్నకార్యసిద్ధి, నూతన మిత్రుల వలన ఏదో మేలు జరుగుట కొందరి విషయంలో చెప్పవచ్చు. స్త్రీలకు: శుభకార్యాలోచనలకు ఆస్కారం, వారాంతాన మేలే.

—విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

వైజయంతిపై వదంతులు

మద్రాసు పార్లమెంటు సభ్యురాలు, మాజీ సినీనటి వైజయంతిమాల తమిళనాడు కాంగ్రెస్ కమిటీ (టి.ఎన్.సి.సి.) అధ్యక్షురాలు కాగలదన్న వదంతులు వ్యాపిస్తున్నాయట.

ఈమె ప్రతిరోజూ పార్టీ అధ్యక్షుడు శ్రీ రాజీవ్‌గాంధీని కలుసుకుంటూ వుండటంతో చాలా మందిలో అపోహలు బయలు దేరాయి. ఈ విషయం తెలిసి టి.ఎన్.సి.సి. అధ్యక్షుడు రామమూర్తి రాష్ట్రపతిని ఆశ్రయించారట, ఈ విషయంలో జోక్యం కలుగజేసుకోమని. మరి యీ వదంతులు ఎంతవరకు నిజమో?!

అందమైన భార్య

శాంతి కృష్ణమూర్తి



"అందమైన వస్తువు నిత్యానంద కరం" అన్నాడు కీట్స్. అందంగా పుట్టడం ఒక వరం. సౌందర్యోపాసన కోసమే జీవిస్తారు కొందరు కళాహృదయులు. కళారాధనే వాళ్ల జీవితాశయం.

అందాన్ని పూర్తిగా నిర్వచించడం కష్టమే. దానివల్ల కలిగే ఆనందం కూడా అనుభవైకవేద్యమే కాని మాటల్లో చెప్ప వీలినది కాదు.

రోడ్డు మీద ఒక సౌందర్యవతి పోతుంటే మన దృక్కులు వాటంతటవే నిల్చిపోతాయి. దాన్నే 'అరెస్టింగ్ బ్యూటీ' అంటాం. "అబ్బ! ఏం సౌందర్యం?" అని నివ్వెరపోతూ కళ్లతోనే అప్రయత్నంగా ఏదో ఆనందాన్ని గ్రోలడానికి ప్రయత్నిస్తాం! ఇది సాధారణమైన విషయమే.

అలాగే ఒక అందగాడు పోతుంటే స్త్రీలు చూస్తారు. కాని మగవాడు చూసినట్లు చూసేంత పూర్తి ధైర్యం యుగయుగాల్నుండి అణగద్రొక్కబడిన వాళ్లకుండదు. సిగ్గనే పరదాలో తరతరాలుగా వాళ్లు దాచబడి ఉండడం వల్ల కనుకొలుకుల్లోంచే చూచి ఆనందిస్తారంతే! ఎందువల్ల జరుగుతుందిది? వాళ్లేమనుకుంటారు? చూచే వాళ్లెలా భావిస్తారు? అనే ఆలోచనే తోచదు.

నగ్నసత్యంలానే నగ్నచిత్రాలన్నా భయపడే మనుష్యులకీ కాలంలో ఈ లోకంలో కొరత లేదు.

ఇంతో అంతో చిన్నప్పట్నించి చిత్రకళమీద అభిమానం ఉండటం వల్ల అందమైన బొమ్మలన్నీ చిత్రించడం నేర్చుకొన్నాను. వాటివల్లే సౌందర్యోపాసకున్నవగలిగానని అనుకుంటానిప్పటికీ. చిత్రాల్ని చూసి ఆనందించడం వేరు! అందమైన చిత్రాల్ని, శిల్పాలనీ సృష్టించి ఆనందించడం వేరు! ఒక ఉత్తమమైన కథని సృష్టించినప్పుడు కలిగే అనిర్వచనీయానందం వంటిదే చిత్రకారులకి కూడా కలుగుతుంది.

అందమైన భార్యని పెళ్లి చేసుకోవాలి, జీవితాన్ని ఆనందదాయకం చేసుకోవాలి! ఆమెనే 'మోడల్'గా చేసుకొని ప్రపంచప్రఖ్యాతి పొందే చిత్రాల్ని చిత్రించగలగాలి. అదే నా కనీసపు కోర్కె, ఆశయమూనూ !

ఆ ఆశయాల సాధనకి మామూలు కుటుంబాల నుండి వచ్చే సాధారణపు పెళ్లికూతుళ్లు పనికిరారు. వాళ్లు వాళ్ల చాదస్తాలతో మన ఆశయాల్ని అర్థం చేసుకోకపోవడమే కాకుండా, మన్నికూడా అధఃపతనానికి లాగుతారు. అందుకని చదువుకుని, సంస్కారం కలిగి, మన ఆశయాల్తో ఏకీభవించే అమ్మాయే ఉండాలి.



అన్ని హంగుల్నీ కలిగి కాలేజీ వైఖరినే ఆ రెండు మూడేళ్ల మధ్య మార్చిన "మిస్ కాలేజ్" అనదగిన విద్యార్థిని మా క్లాస్‌మేట్ రుక్మిణి ! వివిధ కార్యక్రమాల్లో ముందుకొచ్చే చొరవ కలిగిందీ, విద్యార్థులతో చనువుగా మాట్లాడే సామర్థ్యం, సంస్కారం కలదీ అవడం వల్ల రుక్మిణి నా స్వప్న లోకాలలో విహరించే ప్రేయసి అని అనుకున్నాను.

ఆ రోజుల్లో మా కాలేజీలో వైజ్ఞానికి సభలు జరుగుతున్నాయి. ఆ వేళ సాయంత్రం కవి సమ్మేళనం జరిగింది. దేశంలోని మహాకవులు, అభ్యుదయ కవులు, ప్రజాకవులు, ప్రచార కవులు, గేయ కవులు, గద్య పద్య కవులు, పాటలు వ్రాసే కవులు, సినిమా కవులు, శ్రీ శ్రీ మార్క్ కవులు అనేకరకాల వాళ్లొచ్చారు. వాళ్లని చూడ్డానికి, కావ్య శ్రవణానికి చాలామంది జనం గుమిగూడారు. చాలామంది కుర్ర కవులకు అవకాశమివ్వకపోయినా సమావేశం ముగిసేటప్పటికి రాత్రి ఏ రెండో అయ్యే సూచనలు కనబడ్డాయి.

పది గంటలప్పుడు రుక్మిణి కొంత మంది చెలికత్తెలతో బయలుదేరింది. దానితో కొందరు సౌందర్యోపాసకుల సంఖ్య తగ్గి సభ చాలా పల్చబడింది.

సైకిల్ రిక్షా మీద ఇంటికి బయలుదేరింది. నేను సైకిల్ మీద వెంబడించాను. రిక్షావాణ్ణి సాగనంపి గుమ్మంలో అడుగు పెట్టిందో లేదో, నేను చప్పున వెళ్లి "రుక్మిణీ" అన్నాను యేదో ఒకటి మాట్లాడి ఆ రాత్రే నిర్ణయించుకోవాలనే ఉద్దేశంతో.

"ఎవరు?" అంది వెంటనే వెనుదిరిగి.

నేను ప్రత్యక్షమయ్యాను. నాకీ జన్మలో ఇవ్వబడిన చిరునవ్వునూ, సంతోషాన్నంతనూ ఒకేసారి మొహం మీదికి తెచ్చుకొంటూ.

"ఏం కావాలి?" అంది.

"నీ ప్రేమ" అన్నాను, రెడీమేడ్ జవాబిస్తూ.

ఒక్కక్షణం ఆలోచించింది. నా మనసు సంతోషంతో గెంతింది. ఒప్పుకోక మానదు.

"రుక్మిణీ!" అని దగ్గరకు సమీపించాను. దవడ పగిలింది.

"ఇటువంటి వేషాలెప్పుడూ వెయ్యకు".

తర్వాత తలుపు మూసిన చప్పుడు ఎనబడింది.

* * * *

"ఇంటర్ పాసయ్యాను. పెళ్లి చెయ్యాల్సిందే !- ఎన్నో సంబంధాలు వస్తున్నాయి" అని అమ్మ గొడవ చెయ్య



సాగింది.

అంతవరకూ "అప్పుడే పెళ్ళేమిటే?" అంటూ దాటుకుంటూ వచ్చాను.

నాన్న "అవును నిజమే!" అన్నాడు.

మా గుండెల్లో రాయి పడింది. 'ఈసురో'మనే పిల్లనెవర్నో అంటగడతార్రా భగవంతుడా అని.

నాన్న అంటే చాలా భయం. కాని అమ్మదగ్గర అంతులేని గారాబం. అందుకని అమ్మ చెవుల్లో వూదాను.

"వాళ్ళుట్రా! వాళ్ళు మనకి కావల్సినవాళ్ళు కూడాను. మనం చేసుకుంటామంటే కళ్ళకద్దుకొని యిస్తారు. అయినా... పెళ్లికూతుళ్లు కరువైనట్లు వాళ్లని మనం ప్రాధేయపడి అడగటం ఏమిటి?" అంది.

మర్నాడు స్నేహపు చూపులకని వెళ్లినట్లు వెళ్లింది. వాళ్లెంతో మర్యాద చేశారుట. మాటల సందర్భంలోనే పెళ్లి మాటలు కలిశాయట. తర్వాత వాళ్ల నాన్న వచ్చి పెళ్లిచూపుల కాహ్వానించడం, తాంబూలాలు పుచ్చుకోవడం అన్నీ కలలో వలే జరిగాయి.

రాత్రి పదకొండు అయింది. పెళ్లికూతురు జడలోని మల్లెపూల వాసన ప్రాణాలకు స్వర్గపుటంచుల చవి చూపిస్తోంది.

గుమ్మాన్ని ఘట్టుకు నుంచుంది. అందరూ వెళ్లాక వెనకాలే వెళ్లి భుజాలు పట్టుకున్నాను. విదిలించుకోబోయిన రెండు చేతులూ దొరికాయి. అదోలా మెలితిరిగి, నావైపు తలొంచుకునే తిరిగింది. చేతుల గాజుల గలగల కిలకిల నవ్వినట్లు ధ్వనించింది. మల్లెపూల వాలు జడ తెల్లని చీరపై పడి వింత శోభని కలిగిస్తోంది.

"ఎందుకీ ప్రణయకోపం? ఇంకా నీ అయిదువేళ్ల గుర్తు మాయలేదు చూడు" అని చెంప చూపాను.

అందమైన భార్య

రుక్మిణి చిరునవ్వు నవ్వుతూ ఓరగా కనుకొలుకుల్లోంచి చూసింది. అందులో ఆ వ్యక్తి పశ్చాత్తాపం ప్రకటితమవసాగింది. చుట్టూ చెయ్యివేసి టేబిల్ వైపు నడిపించాను. ఎదుటి అద్దంలో మా ప్రతిబింబాలు చూసుకుంటూంటే నాకు అదే లోకమో ననిపించింది. ఏ అప్సరసగాని శాపం వల్ల భూలోకంలో పుట్టి రుక్మిణి కాలేదు కదా !

తర్వాత చెప్పింది. ఎంతోమంది విద్యార్థులూ, అధ్యాపకులూ విజ్ఞాపనల దగ్గరనుండి ప్రేమలేఖల వరకూ ఎన్నో తావత్రయాలు పడి తనని మోసగించాలనుకునేవారని.

"వాళ్ల ఉద్దేశాల ప్రకారం స్త్రీకి హృదయం లేదు. స్త్రీ కూడా తమలానే ఎవరినో ఒకరినే ప్రేమించి వైవాహిక జీవితాన్ని అభిలషించే మనిషి కాదు. ఆదిమజాతి అనాగరిక ప్రజల్లా స్త్రీని ఒక క్రీడావస్తువుగానో, లేక తక్కిన నిత్యావసర సామగ్రిలోని భాగంగానో భావిస్తారనుకుంటాను.

"మీరు అదేరోజుల్లో నన్ను వెంబడించారు. అందరికీ యివ్వబడిన సమాధానమే మీకూ వచ్చింది. ఎంతగా హృదయంలో బాధపడకపోతే ఆ క్షణిక నిర్ణయానికి వచ్చి మిమ్మల్ని ఎదుర్కో కలిగాననుకుంటారు?"

"నన్ను క్షమించండి! కాని...మీరు వేరు విధంగా నా ప్రేమని పొందదలిచినట్లయితే ఆ దుస్సంఘటన జరక్కపోయేది. ఆ నా చర్యకు తర్వాత రోజుల్లోని, మీ మౌనాన్ని చూశాక-నాలో నేను ఎంత పశ్చాత్తాపాగ్నితో వేగాననుకున్నారు?"

"ఆయన ఎంత ప్రేమతో నన్ను వెంటాడారో, ఎంతగా నిరాశ కలిగించానో? అని ఎంతో విచారించి ఆయనే నావాడయ్యేలా చూడమని ఎన్ని దేవుళ్లకి మొక్కుకున్నానో?"

రుక్మిణి కళ్లు చెమ్మగిల్లాయి.

"అవును. నీ ప్రేమకోసమే నేను జన్మమెత్తింది. కష్టించి పొందిన ప్రేమే ఎక్కువ విలువైంది."

* * * *

నాన్న ప్రమోషన్‌మీద మరో వూరు ట్రాన్స్‌ఫర్ అయ్యాడు. నన్ను చదువునుండి కదపడం ఇష్టంలేక మమ్మల్ని ఇక్కడే వుంచి వొంటరిగా వెళ్లి పనిలో చేరాడు.

నేను బి. ఏ. చదవసాగాను. రుక్మిణి చదువు చాలించింది. మొదటి ఏడు కనుక అంత శ్రద్ధ తీసుకోకపోయినా పర్వాలేదనే ధైర్యం, హాజరీ వేయించుకుని ఎప్పుడూ యింటిదగ్గరే వుండేవాణ్ణి.

అమ్మకి అస్తమానూ పనే. కొత్తకోడలు కదా అని రుక్మిణిని పనిచెయ్యనిచ్చేది కాదు. అమ్మ యిచ్చిన స్వాతంత్ర్యం వల్ల రుక్మిణి ఎప్పుడూ నా సాన్నిధ్యంలోనే ఉండేది. ఉండాలని నేనో శాసనం కూడా ప్రకటించాను.

"అదేం బాగుంటుందండీ ! మీ అమ్మగారు ఊరుకున్నా, పైవాళ్లేమనుకుంటారు?" అంది.

"వాళ్ల మొహం !" అన్నాను.

పేకాట, క్యారమ్స్‌తో కాలం గడిచేది. మధ్యలో దెబ్బలాటలు, మళ్లీ వాళ్లకి జన్మలో సంబంధముంటుందా అనుకునేటట్లు. అమ్మ తీర్పు చెప్పాలి. అమ్మ ఎలా చెబితే వాళ్లదే ఆనాటి గెలుపు. నేను సాయంత్రం పూట చిత్రకళాభ్యాసం మానలేదు. ప్రస్తుతం నూనె రంగులతో కాన్వాస్‌ల మీద చిత్రాలు గీయటం మొదలుపెట్టాను. రుక్మిణి అవి వేస్తున్నంతసేపూ, ఏమీ తోచక బ్రష్‌లూ, అవీ దాచి గోల చేసేది. ఒకనాడు ఎంత అడిగినా ఇవ్వలేదు, నాకు కోపం వచ్చింది.

"నువ్వింత కళాహృదయం లేనిదానివనుకోలేదు. అసలీ చిత్రకళారాధనే లేకపోతే నీ సౌందర్యానికి ముగ్ధుడనై, నీ ప్రేమకోసం తపించకపోదునేమో? నీ భావాలిలా నాకు వ్యతిరేక మవుతాయని కలలో కూడా తలవలేదు" అని కొంచెం కఠినత్వం తెచ్చిపెట్టుకొని అన్నాను.

రుక్మిణి కళ్లు నిండు గర్భిణీలైన

మేఘాల్ని చవి చూశాయి. మౌనంగా అన్నింటినీ తిరిగి ఇచ్చివేసింది. మళ్లీ వాటి జోలికి రాలేదు.

ఒక రోజున, మనసులో అన్నాళ్లు దాచుకున్న మాట అన్నాను. "రుక్మిణీ! నీ చిత్రాలు చిత్రించాలని ఉంది" అని.

"ఎందుకు ?"

"నీ సౌందర్యం విలువ నీవు తెలుసుకోగలగడానికి"

"అది తెలుసుకున్నవారు మీరు ఉన్నారుగా - చాల్లెండి."

మొత్తం మీద ఎట్లయితేనేమి రుక్మిణిది ఓ చిత్రం చిత్రించాను, మా దొడ్డిలోనున్న మామిడి చెట్టునానుకోబెట్టి. రుక్మిణి ఆ చిత్రంలో ఓ వనలక్ష్మిలా తయారైంది. నా మనసు సంతోషంతో ఉప్పొంగిపోయింది నా చిరకాల వాంఛ ఈడేరినందుకు.

కాని.... రుక్మిణి ఈ చిత్రం యొక్క గొప్పతనాన్ని గుర్తించకపోవడంతో నా హృదయానికి దెబ్బతగిలినట్లయింది. పది రోజుల శ్రమ వృధా అయిందనుకున్నాను.

నా కోరిక ఎరుక పర్చాను. నా చిత్రాలకి ఏ విధంగా మోడల్‌గా ఉండి, నా కళోపాసనకి తోడ్పడవలసిందీ - నా జీవితాశయమంతా వివరిస్తూ.

వింటున్న కొద్దీ రుక్మిణి మొదలంటూ కొణికిపోసాగింది. నేను ఆశ్చర్యంలో మునిగాను. ఆశాభంగం మనసున కలిసించసాగింది.

మర్నాడు ఆవిడే చెప్పింది. "మీ కళోపాసనకి నా సంపూర్ణ సహకారం, అభినందన వుంది. నేను ఎప్పటికీ మీదాన్నే. నా సౌందర్యం నా భర్తకి ఆనందాన్నిచ్చి, ఆయనకు అమితమైన ఆత్మీయురాలిగా అవడానికి నాకు తోడ్పడకలిగితే నా జీవితానికి అంతకంటే కావలసిందేమీ లేదు. అదే నా జీవితాదర్శమూను."

"కానీ ఒక్క విషయంలోనే మీతో నేను ఏకీభవించలేకపోతున్నాను. మీ కళారాధనలో నేను సహాయకురాల్ని కాగలను గాని సాధనాన్ని కాలేను. మీరు అతిరూపవతి ననుకుంటున్నా నన్ను మీ చిత్రాల్లో చిత్రించి, తద్వారా ప్రజలకు సంతోషాన్నిచ్చి పేరుప్రఖ్యాతులు పొందదల్చి వుండవచ్చు."

"భారత దేశంలో పుట్టిన మూలాన్నేమి, లేక పెంపకం వల్లనేమి నేను చవకబారు స్త్రీలలా మగజాతినంతనీ ఆకర్షించి, పాదాక్రాంతులుగా చేసుకుందామనుకునే తత్వం కలదాన్నిగా తయారుకాలేదు. నాకు జీవితంలో ఈయబడిన గొప్పధనం సౌందర్యమని తెలుసు. దాని ద్వారా మీకానందాన్ని చేకూర్చి, నేను సుఖం పొందాలనే నా అభిలాష. అందుకనే నేను మోడల్‌గా పనిచెయ్యలేను. క్షమించండి !"

ఒక మూల ఆశాసౌధం కూలిపోతున్నా, రుక్మిణి నా మనోనేత్రాన్ని తెరచి జ్ఞానోదయం కలిగిస్తున్నట్లనిపించింది. అయితే ఈ చలనచిత్రాల ద్వారానూ, ఇతర విధాలా ప్రచారాన్ని ఆకాంక్షించే సౌందర్యవతులంతా చౌకబారు స్త్రీలేనా అనే భావన నాలో మొలకెత్తింది.

అవును, నిజమే ! రుక్మిణి నా పాలిట జగన్మోహనమణి అనుకున్నాను నాలో నేను.

* * * *

రోజులు ఎల్లకాలం ఒకరీతిగా దొర్లిపోవు. జీవితంలో పొడిదుడుకులు సముద్రపు ఆటు పోటుల్లా వుంటాయి. అసలు జీవితమనే నాణానికి సుఖ దుఃఖాలు బొమ్మా బొరుసూను.

నాన్న ఆకస్మిక మరణం పొందడం, అమ్మ వైరాగ్యంలోకి దిగి పుణ్యక్షేత్ర దర్శనాల కోసం దేశ పర్యటన మొదలెట్టడం క్రమంగా జరిగాయి.

నాకెప్పుడూ ఇన్సూరెన్స్ కంపెనీ వాళ్లు చెల్లించాల్సిన డబ్బు, పొలాల మీద శిస్తు వసూలు, ఇళ్ల అద్దెలూ, నాన్నకి రావల్సిన ఇతర బాకీలు చూడ్డం మొదలైన వాటితో సరిపోయేది. రుక్మిణి మీద అనంతమైన బాధ్యత (గృహసామ్రాజ్య మహాచక్రవర్తిత్వం) పడింది.

ఓ రోజున యిదరం తీరుబడిగా కూర్చున్నాం. మాటలుగా మారలేని ఆలోచనలేవో మా మనసుల్ని పాలన చేస్తున్నాయి.

పక్కింటివాళ్ల రేడియోలోనుంచి "అందమె ఆనందం...." అని పాట వస్తోంది. ఏదో జీవితాన్ని భారంగా గడుపుతున్నామన్నమాటేగాని మనసుల్లో ఆశించిన ఆనందపు ఛాయల దరిదాపుల్లోకైనా చేరినట్లుగా తోచలేదు.

రుక్మిణిని సాంఘిక మర్యాదలు తెలిసిన స్త్రీగా తయారుచేసి విందులకూ, టీపార్టీలకూ, సినిమాలకూ తీసుకుపోవాలని కుతూహలం ఎండిపోయి, అణగిపోయిన భావాల అట్టడుగున నుండి తిరిగి చిగిర్చసాగింది.

పై ఆశయాన్ని సాధించడానికి నాకు ఆకస్మికంగా దొరికిన స్వేచ్ఛా, ధనం కూడా ప్రోద్బలాన్నివ్వసాగాయి.

ఒక సంవత్సరం గడిచింది. అప్పుడు మా జీవితాల్ని చూసినవాళ్లు మొదట మేము ఏ విధంగా వున్నదీ కూడా కనుక్కోలేరు.

ప్రొద్దున్న ఏ మాత్రం విశ్రాంతి ఉంటుందో, ఏమో! మిగతా కాలమంతా ఎవరో మిత్రులు వస్తూనే ఉంటారు. సాయంత్రం రెండు మూడు బ్రిడ్జి టేబిల్స్ తక్కువ కాకుండా సాగుతాయి. డాక్టర్ రామారావు, డాక్టర్ సుమతి (వాళ్లిద్దరూ భార్యాభర్తలు) రామరాజు అనే రేడియో వ్యాపారస్థుడు, ప్రతిభావతనే ఓ స్కూలు మిస్ట్రెస్, మరో ఇద్దరు, ముగ్గురు నిరుద్యోగ శిఖామణులూ భాగస్వాములుగా వుండేవారు. సుమతి పగలు చూస్తే రాత్రి దుస్స్వప్నం కలిగించేంత అనాకారిగా వుంటుంది.

ఇంక ఆదివారాలు, మిగతా సెలవు



దినాలు వొస్తే రోజస్తమానూ చీట్లాట ఎడతెగక సాగేది. అప్పుడప్పుడు పిక్‌నిక్‌లూ, సినిమాలకు పోడాలు అనివార్యంగా సాగేవి. ఆ భోజనాలు, ఆ హాస్య ప్రయోగపు ఛలోక్తులూ, ఆ ఆనందం వర్ణించడం తరం కాదు.

రోజూ అలాగే దొర్లుబాటైతే బాగుండేది. కాని రుక్మిణికి అకస్మాత్తుగా టైఫాయిడ్ వచ్చింది.

రామారావు దంపతులు వైద్యం చెయ్యసాగారు. తక్కిన మిత్రులు కూడా వచ్చి చూచిపోయేవారు. నేను చాలా గంటల వరకూ రుక్మిణికి సపర్యలు చేస్తూనే కూచునే వాణ్ణి.

ఒకనాడు అలసట వల్ల విపరీతమైన తలనొప్పి వచ్చింది. నౌకరుతో అమ్మగారికి సపర్యలు చేస్తోండమని చెప్పి, గాలి తాగేందుకు బయటకు పోయాను.

దారిలో మిత్రులు కలవడం వల్ల తిరిగి వచ్చేటప్పటికి రాత్రి 10 దాటింది. రుక్మిణి మంచం మీద పడుకుని ఉంది. పక్కన ఎవరో వ్యక్తి కుర్చీలో కూచున్నట్లు కనబడింది. వాళ్లమధ్య సంభాషణ జరుగుతున్నట్లు కూడా పొడగట్టింది. కాని చీకట్లో ఎవరో తెలీలేదు. నా గుండె కొట్టుకోసాగింది. పక్క గోడవద్ద దాగి మాటలు వినసాగాను. ఎప్పుడూ లేని దుర్బుద్ధి కలిగిందెందువల్లో !

"కొందరి జీవితాలిలాగే ఉంటాయి."

"....ఊ!"

"ఒక్కొక్కప్పుడు సృష్టిలో అనేక వస్తువులు తమ నిజమైన ప్రయోజనాన్ని నెరవేర్చకుండానే అడవిగాసిన వెన్నెలలా, మూడిదలో పోసిన పన్నీరులా వృధా అవుతాయి."

".......!"

"ఇదే ఇంకొకళ్లయితేనా?"

"........!"

"నెత్తిమీద పెట్టుకొని ఆరాధించేవారు. ఇలా తన స్త్రీ కానట్టూ, సంబంధం లేనిదానిలా....."

ఒక నిట్టూర్పు.

"మీరు ఎప్పుడన్నా అయన్నసలు మనస్ఫూర్తిగా ప్రేమించారా?"

ఈ ప్రశ్న వినేటప్పటికి నా వొళ్లు మండిపోయింది. వెంటనే లేచివెళ్లి ఆ వ్యక్తి దవడ పగలగొడదామనిపించింది. గబగబా అడుగులేసుకుంటూ వెళ్లాను.

ఎవరది? నిశ్చేష్టుడ్నయ్యాను. నా ఆలోచనలు అకస్మాత్తుగా కట్టుబడిపోయాయి ! ఎవరు?

డాక్టర్ సుమతి !

ఏం చెయ్యాలో తెలీలేదు. రుక్మిణి వైపు చూశాను. కన్నీళ్లు చెంపల మీంచి ముత్యాల్లా దొర్లుతున్నాయి. నా నోట మాటలేదు.

"ఉష్!.... అటు నడవండి !" సుమతి ఆజ్ఞాపించింది. హాలులోకి వచ్చాం.

"ఇక్కడ కాదు, బయట."

తోటలోకి వెళ్లాం. సిమెంట్ బెంచీ మీద కూచున్నాం. వీధిలో విద్యుద్దీపపు కాంతి చెట్ల ఆకుల మీద పడి, విరజిమ్మబడి మామీద పడుతోంది.

సుమతి అనసాగింది. "నేను వచ్చేటప్పటికే ఏడుస్తూ పడివుంది. ఎంత అడిగినా చెప్పలేదు. ఆవిడ సైకలాజికల్‌గా నెర్వస్. మీరు ఆవిడ్ని సరిగా చదివినట్లు తోచదు. ఈ పేకాటలూ, పార్టీలూ అవీ నచ్చనట్లుంది. అందుకే ఆరోగ్యం కూడా దెబ్బతిన్నట్లుంది. రైలు పట్టాల మీదే నడవాలి కాని, దారి తప్పిపోరాదు. అలాగే కొంతమంది మనుషులు కూడా వారికి స్వభావసిద్ధమైన మార్గాల్లోనే జీవిస్తే సుఖించగలరు గాని, కృత్రిమ వాతావరణాన్ని చిరకాలం భరించలేరు. కొంతకాలం భరించినా, మానసికారోగ్యాన్ని, శారీరక సౌఖ్యాన్ని కూడా కోల్పోతారు."

"మీరు గమనించలేదు గాని, ఆవిడ ఎప్పుడో గుర్తించింది. ఈ స్నేహితులూ, తక్కు మనుష్యులూ తన సౌందర్యారాధన కోసం, ఆస్వాదన కోసమే ఇక్కడ చేరుతున్నారు కాని, మీ స్నేహం మీద మోజు వల్ల కాదని. ఏమీ అనుమానం లేకుండా నిర్మలంగా వుండే మీకు ఈ విషయాలన్నీ చెప్పి ఈర్ష్యాసూయలు కలుగజెయ్యడ మిష్టం లేక మనసులోనే బాధపడుతూ, సహించిందిన్నాళ్లు."

"ఇప్పట్నించైనా ఆ వేషాలన్నీ మాని, యథార్థాన్ని గ్రహించి మీ ఇద్దరి జీవితాల్ని సుఖతరం చేసుకోండి."

నేను నిశ్చేష్టుడ్నై నిలిచాను. నా కళ్లని కప్పి, అన్నాళ్లూ నన్ను అజ్ఞానాంధకారంలో ఉంచిన నీలిమేఘాలన్నీ అకస్మాత్తుగా విడిపోయినట్టయింది.

"భార్యా రూపవతీ...." అనే విషయం గుర్తుకొచ్చింది.

అందమైన భార్యలు అందరి విషయాల్లోను శత్రువులు కాదు - కాని వాళ్ల హృదయాలర్థం చేసుకోకుండా, భ్రమించి మట్టూ చేరే 'మిత్రబృందమే' నిజమైన శత్రువులు అనుకున్నాను.


రుక్మిణి జ్వరం తగ్గడానికి మరో పక్షం పట్టింది. తర్వాత ఆ వూరు వదిలేశాను. శాశ్వతంగా కొత్త వూళ్లో బూజుపట్టిన బ్రష్షుల్ని దులుపుతూ, మళ్లీ కొత్త జీవితాన్ని ప్రారంభించసాగాను నా అందమైన భార్య రుక్మిణితో.

(ఆంధ్రసచిత్రవారపత్రిక *1-12-54* సంచిక నుంచి)



భోజ - కాళిదాసు చమత్కారాలు

దరిద్ర పండితులు



లక్ష్మీసరస్వతు లిద్దరునూ అత్తా కోడండ్రు అగుటచే ఒకరున్నచోట రెండవవారు సహజ విరోధభావం చేత సామాన్యంగా రెండవవారు కాలూనకున్నారు. సర్వసామాన్యంగా విద్యాగంధానికి నోచుకోనివారు లక్ష్మీపుత్రులు కావటం, పండితులు, కవులు అయినవారు పేదవారై ఉండటం నిత్యం మన నయనాలకు గోచరిస్తున్న విషయమే. పై సామాన్య విధికి అపవాదము కాని పండితులిద్దరూ మిక్కిలి బీదవారై ధనసంపాదనకు భోజమహారాజును దర్శింప దలుస్తారు. మరునాడే వారిద్దరు బయలుదేరి ధారా నగరానికి ప్రయాణాన్ని సాగిస్తారు. భోజమహారాజు కవితాప్రియుడు. కవులను తప్ప వేరెవ్వరిని గౌరవింపడని తెలిసి ధారా నగర ప్రయాణంలో శ్లోక రచనకు ప్రయత్నిస్తారు. కాని ఒక శ్లోకంలోని పాదార్థమైనా స్ఫురింపక విసిగి వేసారి మార్గమధ్యంలో గల ఒక చెరువు ఒడ్డున గల బాగా పండిన పండ్లు గల నేరేడుచెట్టు నీడన కూర్చుంటారు. అప్పుడు ఆ పండిన పండ్లు ఒక్కొక్కటే ఆ చెరువులో పడుతూ ఉండటం చూచి ఒక పండితుడు -

"జంబూఫలాని పక్వాని" (పండిన నేరేడుపండ్లు) అని అర్థపాదం చెప్పి తరువాత స్ఫురించక ఆలోచిస్తూ ఉంటాడు. ఇంతలో రెండవ పండితుడు-

"పతంతి విమలే జలే" (స్వచ్ఛమైన నీటియందు పడుతున్నాయి) అని ఈ అర్థపాదాన్ని పూర్తిచేస్తాడు.

ఇంతలో సంతోషిస్తూ ఆ అర్ధపాదాన్నే వల్లెవేసుకుంటూ మళ్లీ ప్రయాణం సాగించి, ధారా నగరాన్ని సమీపించారు. ఇంతలో వీరి అదృష్టవశాత్తు కాళిదాస మహాకవి వారికి మార్గ మధ్యంలో తటస్థపడి వారి గోడు విని ఆ అర్థపాదంలో కవిత్వ పదార్థం లేదని తెలిసి, వారియందు కనికరించి-

"తానిమత్స్యానఖాదంతే

జాలగోళక శంకయా"

(ఆ పండ్లు జాలరి పన్నిన వలలోని ఇనుపగుండ్లేమో అనే శంకతో చేపలు వాటిని సమీపించి తినకున్నవి) అనే భావం గల కవిత్వ పదార్థం గల శ్లోకార్థాన్ని వారికి చెప్పి వెళ్లిపోతాడు.

ఈ పండితులిద్దరు-

శ్లో. జంబూఫలాని పక్వాని, పతంతి విమలే జలే

తానిమత్స్య నఖాదంతే జాలగోళక శంకయా

అనే శ్లోకాన్ని వల్లెవేసుకుంటూ రాజాస్థానానికి వెళ్లి రాజునాశీర్వదించి ఆ శ్లోకాన్ని ఏకరువు పెట్టారు. అందులోని ఉత్తరపాదంలోని కవిత్వ పదార్థానికి రాజు ముచ్చటపడి అది కాళిదాసు మహాకవి పూరణే అని వూహించి కూడా ఆ పండితుల్ని బహూకరించి లక్ష్మీప్రసన్నులుగా చేస్తాడు.

- విద్వాన్ వేమూరి వెంకటరామయ్య



మణికంఠుడు

ప్రయాగ రామకృష్ణ

ఇంతవరకూ సాగిన కథ-10 : మహోన్నతమైన దాంపత్య జీవితం గురించి, ధర్మార్థ కామ మోక్షాలను అనుభవించడం గురించి ప్రజలకు తెలియజేయవలసిన బాధ్యతను బ్రహ్మ తన మానసపుత్రుడైన అత్రి మహర్షిపై ఉంచుతాడు. అత్రి భార్య అనసూయ పాతివ్రత్యానికి మెచ్చి త్రిమూర్తులు దత్తాత్రేయుణ్ణి ప్రసాదిస్తారు. గాలవ మహర్షి కూతురు లీలాదేవిని వివాహం చేసుకున్న దత్తాత్రేయుడు మహిషివి కమ్మని లీలను శపిస్తాడు. నారదుడి సలహాపై త్రిమూర్తులు సృష్టించిన మహిషం అదృశ్యం కావటంతో మహిషి బ్రహ్మ గురించి తపస్సుచేసి వరాలు పొందుతుంది. జగన్మోహినిని చూసి పరమశివుడు కామోద్రేకానికి గురవుతాడు. హరిహరుల కలయికతో మగశిశువు జన్మిస్తాడు. ఆ శిశువును పార్వతి కైలాసానికి తీసుకు పోతుంది. పెరిగి పెద్దవాడవుతున్న ఆ పిల్లవాడ్ని లోక కళ్యాణార్థం భూలోకానికి పంపమని నారదుడు సలహాయిస్తాడు.

[గత సంచిక తరువాయి]

పసివాణ్ణి గుండెలకు హత్తుకోబోయి మహారాజు ఆగిపోయాడు. ఆయన కళ్లల్లో సందేహం, అనుమానం! రకరకాల ఆలోచనలు ఆయనను భయపెట్టాయి. చేతుల్లోకి తీసుకున్న బిడ్డను మళ్ళీ నేల మీద విడిచిపెట్టాడు. ఆ చిన్నారి పెద్దగా ఏడ్చాడు. ఆ ఏడుపు రాజుగారి గుండెల్లో ప్రతిధ్వనించింది.

రాజశేఖరుడికేం చేయాలో అర్థం కాలేదు.

మోకాళ్లమీద కూర్చుని పసివాడి మొహం లోకి మొహం పెట్టి 'కన్నా! ఏం చెయ్యను? ఎవరికో అక్కర్లేని బిడ్డ, ఎవరో కోరుకోని బిడ్డ నట్టడివిలో దొరికితే తెచ్చుకున్నావా అని నలుగురూ అడిగితే ఏం చెప్పను? మహారాజును కాకపోయినా బాగుండేదిరా! నిన్ను నిర్భయంగా పెంచుకునేవాణ్ణి. నువ్వూ నేనూ ఇద్దరం దురదృష్టవంతులమే. నిన్ను నేనిప్పుడు నా వెంట తీసుకువెళ్లినా పాపిష్టిలోకం సూటి పోటీ మాటలనకుండా ఊరుకోదు. రాణి నేను భరించలేనిది. ఒద్దు. నేను పెంపుడు తండ్రిని కాలేను. నేనిలా బిడ్డలు లేనివాడిగానే చస్తాను' అన్నాడు.

అలా అంటున్నప్పుడు ఆయన కంఠం గద్గదమైంది.

ఇంతలో వెనకనుంచి 'సందేహించకు. ఈ పిల్లవాడు ఎవరిచేత పరిత్యజించబడినవాడు కాదు. ఆ శివకేశవుల సమిష్టి రూపమే నీకు బిడ్డగా లభించే భాగ్యం కలిగింది. దైవ ప్రసాదంగా భావించి కళ్ళకద్దుకో. ఈ పిల్లవాడు నీ రాజ్యానికే కాక భూలోకానికంతటికీ వన్నె తెస్తాడు. సృష్టి చరిత్రలోనే ఇంతటి విలక్షణమైన బిడ్డ పుట్టి వుండడు' అని వినిపించడంతో రాజశేఖరుడు ఆశ్చర్యపోయి చూశాడు.

ఎదురుగా అగస్త్య మహర్షి!

రాజశేఖరుడు విస్మయంతో, సంభ్రమంతో, ఆనందంతో మంత్రముగ్ధుడై ఆయన పాదాలకు ప్రణమిల్లాడు.

'చిరంజీవ...' అని దీవించి 'ఈ పసివాడి మెడలో మణిహారం వుంది కాబట్టి ఈ చిన్నారికి మణికంఠుడు అని నామకరణం చేస్తున్నాను. సర్వ చరాచర జీవకోటికి ఇతని వల్ల శుభమగుగాక' అని పలికి అగస్త్యుడు వెళ్లిపోయాడు.

మహారాజు మణికంఠుణ్ణి ముద్దులతో ముంచెత్తాడు.

* * *

భర్త చేతుల్లో వున్న పసిపిల్లవాణ్ణి చూసి మహారాణి సంతోషంతో కేకలు కొట్టబోయి అంతలోనే గంభీరంగా మారి ఎవరీ పసివాడన్నట్టు కళ్లతోనే ప్రశ్నించింది.

మహారాజు జరిగినదంతా చెప్పాడు.

రాణి ఆనందాతిరేకంతో బిడ్డని గుండెలలో పొదువుకుంది.

క్షణంలో ఈ వార్త అంతఃపురమంతా వ్యాపించింది.

పసివాణ్ణి పన్నీట స్నానం చేయించి అగరు ధూపం వేశారు. బంగారురంగు పట్టు బట్టల్లో చుట్టపెట్టారు.

మహారాజుకు అడవిలో ఓ పసిపిల్లవాడు దైవప్రసాదంగా దొరికాడనీ, అన్ని అధికార లాంఛనాలతో ఆ పిల్లవాణ్ణి దత్తత తీసుకుంటున్నారనీ పందళ రాజ్యంలో చాటింపు వేయించారు. వాడవాడలా మిఠాయిలు పంచి పెట్టారు. వీధివీధుల్లో అన్నదానాలు, వస్త్ర దానాలు జరిపించారు. విప్రులకు రాజు బహుమానాలు పంచాడు. పురోహితులకు, ఆస్థాన పండితులకు సువర్ణదానం, గోదానం చేశాడు.

'మణికంఠుడని అగస్త్యమహర్షి పెట్టిన పేరు చాలా శ్రేష్ఠంగా ఉంది.' ఈ బిడ్డకు చక్రవర్తి అయ్యే శుభలక్షణాలన్నీ వున్నాయి. ఈ చిరంజీవి తల్లిదండ్రులు కిద్దరికీ మంచి పేరు తెస్తాడు' అని రాజపురోహితులు దీవించారు.

రాజకుమార దత్తత మహోత్సవాన్ని రాజ్యమంతా పండగ్గా చేసుకుంది.

మహారాణికి ఆ పిల్లవాడు పక్కనుంటే చాలు పుష్టాన్న భోజనం కూడా అక్కర్లేదనిపించేది. ఎన్నిసార్లు చూసినా, ఎంత ఎత్తుకున్నా తనివి తీరేది కాదు. వాడు మేలుకుని వున్నంతసేపు ముద్దులాడేది. ఆటపాటలతో అలసి ఎప్పుడో ఒక క్షణం వాడు నిద్రలోకి జారుకుంటే ఉయ్యాల చుట్టూ తిరుగుతుండేది.

మహారాజు కూడా అంతే. పుత్రోత్సాహంతో పట్టపగ్గాలు లేకుండా వుండేవాడు.

కాలచక్రం తిరుగుతోంది.

రాజప్రాసాదం మణికంఠుడి ఆటపాటలతో దేదీప్యమానంగా వెలిగిపోతోంది.

ఐదవ ఏట అక్షరాభ్యాసం చేశారు.

వెంటనే గురుకులానికి పంపారు. దేశ కాల వయో ధర్మాలేవీ వర్తించలేదతనికి. పన్నెండవయేట కల్లా సకల విద్యా పరిపూర్ణుడయ్యాడు. ఆ తెలివితేటలు, ఆ జ్ఞానం, ఆ సంస్కారం, ఆ సౌందర్యం, ఆ రూపురేఖలు, ఆ ఠీవి చూసి అందరూ అతను అత్యద్భుత వ్యక్తే అయి వుంటాలని నిర్ణయాని కొచ్చారు.

ఆ రోజు ఆశ్రమంలో చివరి రోజు.

విద్యలు నేర్పిన ఉపాధ్యాయుల వారికి గురుదక్షిణ ఏమివ్వాలా? ఏ విధంగా కృతజ్ఞత చూపాలా? అని ఆలోచనలో పడ్డాడు మణికంఠుడు.

'ఏమిటి మణికంఠా ఆలోచన?'

మణికంఠుడు తడబడ్డాడు. 'మీరు ప్రేమతో నాకు విద్యాదానం చేశారు. తమకు ఏ గురు







దక్షిణ చెల్లించుకుంటే మీ ఋణం తీరుతుందో తెలీడం లేదు' అన్నాడు.

'సన్మార్గంలో సంచరిస్తూ గురువును మెప్పించుకునే వాడే శిష్యుడు. నేను నీ వినయ విధేయతలతోనే సంతృప్తి చెందాను. నాకు మరే గురుదక్షిణా అక్కర్లేదు నాయనా' అన్నాడు.

అలా అంటున్నప్పుడు ఆయన కంఠం బరువైంది. శిష్యుణ్ణి కౌగలించుకుని కళ్ల నీళ్లు పెట్టుకున్నాడు. ఇంతలో గురువుగారి కొడుకొచ్చాడక్కడికి. మణికంఠుడు ఆశ్రమం వదిలి వెళ్ళిపోతున్నాడని తెలిసినట్టుంది మిత్రుడి కాళ్లను గట్టిగా చుట్టేసుకుని వెళ్ళొద్దని కళ్లతోనే ప్రార్థించాడు. 'ఇన్నేళ్ళుగా ఆశ్రమంలో కలిసి వున్నాం. ఇప్పుడు ఒక్కణ్ణే ఎలా వుండనా నని ఏడుస్తున్నాడు' అని గురువుగారు ఉత్తరీయంతో కళ్లొత్తుకున్నారు.

మణికంఠుడు మనసు ద్రవించింది. వెంటనే అక్కడే పద్మాసనం వేసుకుని కూర్చుని పెద్ద స్వరంతో శివపంచాక్షరి జపించాడు.

చిత్రం. అలా ఎంతసేపు గడిచిందో తెలియదు.

ధ్యానమగ్నమై వున్న మణికంఠుడు ఓమ్ శివ ఓమ్ శివ ఓమ్ శివ అని ప్రార్థన చేస్తుంటే గురువుగారికి పవిత్రమైన ఆనందానుభూతి కలిగింది. తన ఆశ్రమమంతా ఒక దేవాలయంలా, మణికంఠుడు నీలకంఠుడిలా, మెడ నిండా పాములు ధరించి నంది వాహనమెక్కి రయ్ రయ్‌న వచ్చే పరమ శివుడిలా, పినాకపాణిలా, పన్నగభూషణుడిలా, పశుపతిలా, అజ్ఞానపు దొంతరలలోనించి దూసుకుపోయే స్వయం ప్రకాశకమైన జ్ఞానమూర్తిలా కనిపిస్తున్నాడు. తన అంతరంగమంతా శివుడి నీల కాంతితో నిండిపోయినట్లనిపించింది గురువుగా



అయ్యప్ప మహిమలు

స్వామి అయ్యప్ప దీక్షలో వున్నవారు అనారోగ్యానికి దూరంగా వుంటారన్న నిజాన్ని స్వానుభవంలో నేను తెలుసుకున్నాను. అంతేకాదు అయ్యప్ప దర్శనార్థమై 45 మందితో కలిసి బయలుదేరిన నాకు తుఫాను తాకిడి ఎదురైంది. కాని ధైర్యంతో ముందుకు సాగాము. మాకు త్రోవలో అడ్డు పడిన చెట్లను తప్పించుకుంటూ అలాగే ప్రయాణమై వెళ్ళి స్వామి దర్శనం



చేసుకున్నాము. అయ్యప్ప కరుణా కటాక్షాల వల్లే మా ప్రయాణం ఎన్ని అవరోధాలు ఎదురైనా నిరాటంకంగా కొనసాగింది. స్వామిని నమ్ముకున్న వారికి ఏ ఇబ్బందులు రావని ఈ సంఘటన మాకు రుజువు చేసింది. అందుకే స్వామి మహిమలు అనంతం అంటారు.

–సి. పి. ప్రభాకరరావు
(చింతలూరు)

స్వామి అయ్యప్పకు భక్తులు చేసే వ్రతాలు, పూజలు చూసి స్ఫూర్తిపొందిన నేను గత యేడాది అయ్యప్ప దీక్షబూని శబరిమల వెళ్ళి వచ్చాను. స్వామి కరుణా కటాక్షాలవల్ల పరీక్ష ప్యాసు అవటమే కాకుండా, ఒక మగ బిడ్డకు తండ్రిని కూడా అయ్యాను. అనారోగ్యముతో బాధపడే నన్ను స్వామి కలలో కనిపించి వూరడించారు. ఇప్పుడు స్వస్థత చేకూరి ఆనందంగా గడుపుతున్నాను. మా తల్లికి చేయించిన అపరేషన్ విజయవంతమై ఆమె కోలుకుంది. స్వామి దయ మా మీద వుండబట్టే మా కుటుంబమంతా ఆనందంగా కాలం గడుపుతున్నాము.

-ఆర్.డి. మల్లిఖార్జున్,
రాజమండ్రి.

గత ఎనిమిది సంవత్సరాలుగా నేను శబరిమల వెళ్ళి స్వామి దర్శనం చేసుకువస్తున్నాను. అలాగే గత నెలలో స్వామిని సేవించేందుకు వెళ్లాలనుకున్న సమయంలో అస్వస్థతకు లోనై డాక్టరు దగ్గర వైద్యం చేయించుకుంటున్నా. శబరిమలకు బయల్దేరే రోజు సమీపిస్తున్నకొద్దీ నాలో ఆందోళన మొదలైంది. అసలు నేను వెళ్లగలనా, లేదా అనే అనుమానం నాలో ప్రబలింది. కాని



స్వామి కరుణాకటాక్షాలవల్ల నాకు స్వస్థత చేకూరి నా యాత్ర సుఖప్రదమైంది. స్వామి చల్లని దయ నన్ను శబరిమలకు నడిపించింది. అందుకే స్వామియే శరణమని మనసా వాచా నమ్మేవాళ్లలో నేనొకడినయిపోయాను.

- పి.ఎస్.ఆర్. అంజనేయశర్మ,
విజయవాడ.

○

రికి. పార్వతీపతి దర్శనంతో ఆయన నేత్రాలు సంతుష్టమయ్యాయి.

'పరమేశ్వరా! మహా ప్రభూ! నీ దయ ఎంత చిత్రమైనది. ఏ జన్మలోనో చేసిన రవ్వంత పుణ్యానికి పరమాత్ముడినే శిష్యుడిగా పొందే భాగ్యం కలిగించావు. నా జన్మ ధన్యమైంది. నా బ్రతుకు పావనమైంది'అంటూ మణికంఠుడు ముందు వెలుగుతున్న శివమూర్తి పాదారవిందాలకు మోకరిల్లాడు. అది చూసి గురుపుత్రుడు కూడా స్నేహితుణ్ణి సమీపించి అతని చరణ సరోజాల ముందు సాష్టాంగ నమస్కారం చేశాడు. మణికంఠుడు కళ్లు విప్పి మిత్రుడ్ని దగ్గరకు తీసుకుని అతని చేతుల్ని చెంపలకు అద్దుకున్నాడు. తరువాత ఒళ్లంతా తాకాడు. శిరస్సు, ముఖం, కళ్లు, కంఠం....

-అంతే. గొంతు రెక్కలు విదిల్చింది. కంఠం కమనీయమైంది.

ఒక్కసారిగా మౌన సమాధిలోంచి మేల్కొన్నట్టు మెల్లగా గొంతు కదిలించి 'అమ్మా' అన్నాడు. తండ్రి సంభ్రమానందాలలో ముగ్ధుడై చూస్తూ మణికంఠుడికి చేతులు జోడించి నమస్కరించాడు. కొడుక్కి మాట దానం చేసిన కరుణామూర్తి పాదాలు పట్టుకుని వెర్రి ఆనందంతో స్తోత్రాలు చేశాడు. జయ జయ ధ్వానాలు చేశాడు. నవ్వాడు, ఏడ్చాడు.

'తండ్రీ! నువ్వు మానవ మాత్రుడివి కాదు. నువ్వు అనంతానివి. నువ్వు పరమ సత్యానివి. నువ్వు పరమాత్ముడివి. ఆది మధ్యాంత రహితుడవి. నన్నూ, నా బిడ్డనీ నువ్వు నీ రక్షణలోకి తీసుకున్నావు. ఇంతకంటే అదృష్టం లేదు. గుండెలోని మాట గొంతులోకి వచ్చేటట్టు చేశావు నా బిడ్డకు. నీ మేలు జన్మజన్మలకీ మరచిపోను' అన్నాడు.

శిష్యుడు నవ్వి 'గురువర్యా! గుప్తదానం చెయ్యడమూ, తాను చేసిన మేలెవరికీ చెప్పుకోకపోడమూ ఉత్తముల లక్షణమని

గతంలో మీరే చెప్పారు. మీరనుకుంటున్నట్టు నేనే గురుపుత్రుడికి మాట దానం చేసివు న్నట్టయితే దాన్ని గోప్యంగానే వుంచండి. తమ్ముడికి అన్న మేలు చేయడం వూరికి ఉపకారం కాదు' అన్నాడు.

'నిజమే! తాను చేసిన మేలు చెప్పుకోకూ డదు. తనకు మాత్రం యెవరైనా ఉపకారం చేస్తే అది పదిమందికీ చెప్పుకోవాలి. అలా చెప్పకపోతే పాపం.'

'గురువుగారూ! మీ సుజన పద్ధతికి దండాలు. అయినా ఈ ఉపకారం నా వల్ల జరిగిందని ఎవరికీ ఇప్పుడిప్పుడే తెలియకూ డదు. అలా అని మాటివ్వండి' అని చెయ్యి చాపాడు మణికంఠుడు.

చేసేదిలేక తండ్రీ కొడుకులిద్దరూ అలా గేనని అతనికి మాట ఇచ్చారు.

★ ★ ★

'మహారాజా! ఉపాధ్యాయులవారు రాకు మారుణ్ణి గురుకులం నుంచి తోడ్కొని వచ్చారు' అని ద్వారపాలకు డొకడు లోపలికి పరిగెత్తిపోయి రాజశేఖరుడికి వార్త అందిం చాడు.

'మహామహోపాధ్యాయుల్నిసకల మర్యా దలతో ఆహ్వానించండి' మహారాజు ఆజ్ఞా పించాడు.

మంత్రులూ, రాజోద్యోగులూ ఎదు

మణికంఠుడు

రువెళ్లి ఉపాధ్యాయులవారిని తీసుకొచ్చారు. రాజశేఖరుడు చేతులు జోడించి ఆయనకు నమస్కరించి పద్మసింహాసనంలో ఆయనను కూర్చోబెట్టి బంగారు పళ్లెంలో ఆయన కాళ్లు కడిగి పట్టు పీతాంబరాలు సమర్పించి సత్క రించారు.

ఉపాధ్యాయులవారు వినయంతో ఉచిత రీతిన కృతజ్ఞతలు తెలియజేశారు.

ఆ తరువాత రాజశేఖరుడు ఉపాధ్యా యుల వారితో కాసేపు ఇష్టాగోష్ఠి సంభాషణ జరిపాక 'మణికంఠుడి విద్యాభ్యాసం ఎప్పుడు పూర్తవుతుంది?' అని అడిగారు. 'విద్యకు ఆది, అంతం అనేదేముంది ప్రభూ! విద్య పరదేవత. ఉపాసించిన కొద్దీ ఫలం అధికమ వుతుంటుంది. మణికంఠుడు రత్నం లాంటి వాడు. సానబట్టిన కొద్దీ శోభిస్తున్నాడు. త్రిక రణయా నాకు తెలిసిన విద్యలన్నీ నేర్పాను. శాస్త్ర చర్చలలో అగ్రగణ్యుణ్ణి చేశాను. చిన్నారి మణికంఠుడు గురువును మించిన శిష్యుడైనందుకు మహదానందంగా వుంది కాని, ఆత్మసాధనకు అనుకూలమైన వైరాగ్యపథం వైపు మొగ్గుచూపుతున్నాడేమో అనిపిస్తోంది. లోకోపకారం చేస్తూ సుఖసౌఖ్యాలతో జీవించే మీ మార్గంలోనే మీ బిడ్డ వుండాలని మీరు కోరుకోవడం సహజం. ప్రజా తంతువును తెంపకుండా సంతాన పరంపర ద్వారా జీవన ధారను మీ కుమారుడు నిలబెట్టాలని మీరను కోవచ్చు. అందుకే మీ బిడ్డను మీకు అప్పగి స్తున్నాను. ఐశ్వర్యం వున్నందుకు మణికంఠు డికి మంచితనం వుంది. శౌర్యం వున్నందుకు మాట మిగలకపోవడం వుంది. జ్ఞానం వున్నం దుకు కోరికలు తెంచేసుకోవాలనే విరాగిత్వం వుంది. చదువు వున్నందుకు వినయ విధే యతలు వున్నాయి. సిరిసంపదలున్నందుకు మంచి వాళ్లకూ, మంచి పనులకూ సాయం చెయ్యాలనే సద్బుద్ధి వుంది. దానధర్మాలు చేసినందుకు నిష్కపటంగా వుండాలనే సహృ దయం వుంది. ఇంతకంటే ఏం కావాలి?' అన్నాడు.

రాజు ఆనందంతో తలమునకలయ్యాడు.

'గురుదేవా! రాకుమారుడ్ని విద్యావి నయ సంపన్నుడిగా తీర్చిదిద్దినందుకు మీకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. మణి కంఠుడి విద్యా వ్యాసంగం పూర్తయిందని సెలవిచ్చారు కనుక యువరాజుగా పట్టాభిషి క్తుడ్ని చేయాలనుకుంటున్నాం, మీ అభి ప్రాయం......'

'తథాస్తు'

[ఇంకా వుంది]

రచయితలకి సూచనలు

ఆంధ్ర సచిత్రవారపత్రికకి పరిశీలనార్థం తమ రచనలని పంపే వారు ఈ కింది సూచనలని గమనించ కోరుతున్నాము.

రచనలు కాగితానికి ఒక వైపె సిరాతో లేదా బాల్‌పెన్‌తో రాయాలి. కాగితానికి రెండు వైపులా రాసి ఉన్న రచనలని పరిశీలించటం జరగదు.

పరిశీలనకి పంపే రచనలు కథలైతే 10 అరఠావు పేజీలకి మించకుండా ఉంటే మంచిది. వ్యాసాలు 3 అరఠావు పేజీలు మించరాదు. వ్యాసాలు పంపేవారు వాటికి సంబంధించిన బొమ్మలు లేదా ఫొటోలు జతపరిచి పంపటం అవసరం.

రచనలు స్వంత రచనలై ఉండాలి. అనువాదాలు, అనుసరణలు, కాపి రచనలు పంపరాదు ఆ మేరకి రచయిత(త్రి) హామీ పత్రం రాసి సంతకం చేసి రచనతో పాటె పంపాలి.

రచనలు పూర్తిగా తెలుగు లిపిలోనే రాసి ఉండాలి. వ్రాత ప్రతి మీద రచయిత(త్రి) పూర్తి చిరునామా స్పష్టంగా పిన్‌కోడ్‌తో సహా రాయాలి.

కథల పరిశీలనకి 1-2 నెలలు, నవలల పరిశీలనకి కనీసం 6 నెలలు పట్టవచ్చును. పరిశీలన అయిన తర్వాత ఏ విషయం ఆయా రచయిత(త్రు)లకి తెలియచేయటం జరుగుతుంది. ప్రచురణకి స్వీకరించని రచనలని తిప్పి పంపకోరేవారు తమ రచనతో పాటే స్వంత చిరునామా కల, తగినన్ని తపాలా బిళ్లలు అతికించిన కవరు జత పరచి పంపాలి. లేకపోతే వాటిని తిప్పి పంపటం సాధ్యం కాదు. రచనలు తిప్పి పంపే విషయంలో తగిన జాగ్రత్త తీసుకోటం జరుగుతుంది కానీ పోస్టులో పోయె వాటి విషయంలో మేము బాధ్యతని స్వీకరించలేము. వాటిపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకీ అవకాశం లేదు.

రచనలు పంపిన వారు తమ చిరునామా మారిన సందర్భంలో వెంటనే ఆ విషయాన్ని మా కార్యాలయానికి తెలియ చేస్తూ ఒక కార్డు రాయటం అవసరం.

ఉత్తరాలు, తదితర పాఠకుల శీర్షికలకి రాసే వారు కూడా తమ పేరు, పూర్తి చిరునామా ఇవ్వాలి. రచనలు పూర్తిగా తెలుగు లిపిలోనే ఉండాలి. లేకపోతే వాటిని పరిశీలించటం జరగదు.

పరిశీలనకి పంపే రచనలని "సంపాదకుడు, ఆంధ్ర సచిత్రవారపత్రిక, గాంధీనగరం, విజయవాడ - 520003" అనే చిరునామాకి పంపాలి. కవరు పైభాగంలో శీర్షిక పేరు రాయటం మంచిది.

– సంపాదకుడు

పుస్తకాల పేజీ

★ డా. అంబేద్కర్‌– అంతరంగం

మూలం: శ్రీ దత్తోపంత్ ఠేంగ్డేజీ, అనువాదం: డా. వడ్డి విజయసారథి, పుటలు: 84, వెల: పది రూపాయలు, ప్రతులకు: సాహిత్య నికేతన్, బర్కత్‌పురా, హైదరాబాద్– 500027 లేదా సాహిత్య నికేతన్, కాళేశ్వరరావు రోడ్, గవర్నరు పేట, విజయవాడ– 520002.

★ అగ్నిసుధ

రచయిత: సుధామ, పుటలు: 96, వెల: ఇరవై రూపాయలు, ప్రతులకు: శ్రీమతి ఎస్. వి. లక్ష్మీబాయి, సఖీకుమారి ప్రచురణలు, 16–11–310/9/1, సలీంనగర్ కాలనీ, మలక్ పేట, హైదరాబాద్– 500036. సుధామ విరచిత కవితల సంకలనమే ఈ అగ్నిసుధ. బహిరంగంగా జరిగే ఎన్నో అమానుషాలను "స్పృహ" కవిత ద్వారా రచయిత తెలియ జేశారు. ఆధునిక ప్రపంచంలో అగ్ని విలువను 'అగ్నిసుధ' ద్వారా రచయిత తెలిపారు. జీవిత సత్యాన్ని కళ్ళకు కట్టినట్లు జీవితం కవితలో నిరూపించారు సుధామ.



★ అజీమ్‌ఖాన్ బాబావారి దివ్య చరిత్రము

సంకలనము: చింతలపూడి వేంకటేశ్వర్లు, పుటలు: 105, వెల: లేదు, ప్రతులకు: కార్యదర్శి, పంచవటి ఆశ్రమ కమిటీ, పర్ణశాల– 507139, ఖమ్మం జిల్లా.

* శ్రీ ఆంజనేయ సుప్రభాతం

రచన: బూరుగుల మురళీకృష్ణ, పుటలు: 28, వెల: లేదు, ప్రతులకు: బూరుగుల మురళీకృష్ణ, సుబ్బారావుపేట, తాడేపల్లిగూడెం.

* శ్రీ లలితాస్తోత్రమంజరి

రచయిత: పురాణపండ రాధాకృష్ణ మూర్తి, పుటలు: 60, వెల: ఐదు రూపాయలు, ప్రతులకు: రచయితపేర జయశ్రీ టాకీస్ కుడివైపు సందు, రాజమండ్రి-4 అన్న చిరునామాకు వ్రాయాలి.

* విశ్వనాథశబరి

విజ్ఞానవ్యాఖ్య. రచయిత: ఎస్.టి.వి.

అవీ-ఇవీ-అన్నీ


ఇటీవల న్యూ ఓర్‌లీన్స్ (అమెరికా)లో జరిగిన "టానా" (తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా) వారి ప్రాంతీయ సమావేశ సందర్భంగా ఏర్పాటైన సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రముఖ మిమిక్రీ కళాకారుడు శ్రీ "సిల్వర్ స్టార్"కు మెమెంటోను బహూకరిస్తున్న శ్రీమతి దోనేపూడి నిర్మల, కార్యదర్శి శ్రీ మోహన్‌గాంధీ. టాకింగ్ డాల్ ఎస్.ఎస్.వి. ప్రసాద్‌ని కూడా ఈ సందర్భంలో సత్కరించారు. వారిరువురు కార్యక్రమాలు యిచ్చారు.

చిలుమూరులోని శ్రీ రామా రూరల్ కళాశాల ఆవరణలో ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో లయన్ డాక్టర్ కె. సాంబశివరావు రచించిన "యోగవాణి" గ్రంథాన్ని గుంటూరు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ పి. సుదర్శనరావు ఆవిష్కరిస్తున్న చిత్రం. ఈ చిత్రంలో కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె.ఎం. మధుసూదనరావు కూడా ఉన్నారు.



సాహితీ పజిల్

గెల్చుకోండి రు. 200/-



గళ్ళనుడి కట్టు-36

ఆధారాలు

నిలువు

1. మూడు జడలుకలిస్తే పుణ్యతీర్థం
3. తపింప జేసేవాడు ఆకాశంమీదుడు
4. ఇది స్త్రీల కంటికి అందం
8. మహమ్మదీయరాజు
9. వానసులాంటదే తిండి
10. కావు కాచేవారు రైతులు
11. పొరుగింటిపాట లగాదా వినటానికి ఇలా ఉంటుంది.
14. ఉద్యోతములాంటి మిణుగురుపురుగు
15. తవిదలను ఇలా కూడా అంటారు
17. గురువులను ఇలా అనవచ్చు

అడ్డం

2. తిక్కనకు శిష్యుడు
5. కావేరి లాంటి రాణి
6. ఇవి లేనిదే ఇల్లు కట్టటం కుదరదు
7. మీరుఇకవినుడు3నిలువు నాదేనీదు
12. కాకి అనటానికి ఇంత అయాసం తప్పదు
13. రిపులను చంపే రాముని తమ్ముడు
16. ఇది పురుష లక్షణం
18. నీరు మాత్రమే మోక్షానికి అర్హులు
19. సజ్జనులలో ఒక ధాన్యం
20. స్త్రీల ప్రతాల్ని ఇలాకూడా అంటారు

ఆధారాలున్నాయి. నుడి కట్టు గళ్ళు నింపండి! ఈ కూపన్ కత్తిరించి మీ చిరునామా రాసి పంపండి. ఆల్ కరెక్టు సొల్యూషన్ పంపిన వారికి రు. 200/-లు బహుమతి లభిస్తుంది-ఒకరి కన్నా ఎక్కువ మంది కరెక్టు ఆన్సర్లు పంపితే వారికి బహుమతి మొత్తం పంచడం జరుగుతుంది. తుది నిర్ణయం సంపాదకునిదే.

ఆంధ్రప్రభసచిత్రవారపత్రిక

పంపువారి పేరు.................................

పూర్తి చిరునామా.................................

.................................పిన్ కోడ్.................

ముగింపు తేదీ: 8-2-'91

రాజగోపాలాచార్యులు, పుటలు: 73, వెల: పదిహేనురూపాయలు. ప్రతులకు: శ్రీమతి ఎస్.టి. రాధ, ఇం.నెం. 27-17-45, శ్రీనివాసభారతి, నాగేంద్రరోడ్, ఎ.ఎస్.ఆర్.నగర్, భీమవరం 34202 (ఆం.ప్ర.)

* నెలనెలా వెన్నెల

కవితా సంపుటి, వెల: పన్నెండు రూపాయలు, పుటలు: 78, ప్రతులకు: నెలనెలా వెన్నెల, 5-ఎ, పొట్టిశ్రీరాములు నగరు, మాసాబ్ టాంక్, హైదరాబాద్-500 457.

ఈ సంపుటంలోని కవితల్లో ఏకసూత్రత లేదు. ఈ కవితల్లో ఇమిడిన వివిధ భావాలు, తత్వాలూ కవిమిత్రుల ప్రతిభకూ, పోకడలకు అద్దం పట్టేవిగా వున్నాయి. కవితలన్నిటిలోనూ భావుకతా, నిజాయితీ ప్రస్ఫుటమవుతాయి.

* పల్లవి

స్వేచ్ఛాకవితల గీతిక. రచయితలు: దేవరకొండ సుబ్రహ్మణ్యశాస్త్రి, రావికొండ వేంకట సత్యసుబ్బలక్ష్మి, పుటలు: 26, వెల: ఐదురూపాయలు, ప్రతులకు: శ్రీకళాభారతి, బొబ్బిలి.

* కార్డియోగ్రాఫ్

రచయిత: అను రాజేంద్ర, పుటలు: 48, వెల: ఐదు రూపాయలు, ప్రతులకు: శ్రీమతి ఎ. కనకదుర్గ, మాచిరాజు వారి వీధి, అమలాపురం-533201.

* కన్నీటి పువ్వులు

లలితగీతములు: రచన: పి. దుర్గారావు, పుటలు: 80, వెల: ఎనిమిది రూపాయలు, ప్రతులకు: పి. దుర్గారావు, చెరుకుపల్లి (పోస్టు), వయా నక్రేకల్, కేతేపల్లి మండలం, నల్లగొండజిల్లా.

* మనలో మనం

సామాజికాభివృద్ధి తీరుతెన్నులపై ఈ పుస్తకం వ్రాయబడింది. గౌరవ సంపాదకుడు: కాళీపట్నం రామారావు, పుటలు: 283, వెల: ఇరువది అయిదు రూపాయలు, ప్రతులకు: సహోదయ పబ్లిషర్స్, విజయవాడ-520 002. సామాజిక విషయాలపట్ల ఎంతో ఆసక్తి కల్గించే విధంగా ఈ పుస్తకాన్ని తీర్చిదిద్దారు. సామాజిక విశ్లేషణకి ఈ సంకలనంలోని వ్యాసాలు ఎంతో సహకరిస్తాయి.

* బాలదీపిక

రచయిత: గుడిసేవ విష్ణుప్రసాద్, పుటలు: 28, వెల: నాలుగు రూపాయలు, ప్రతులకు: గుడిసేవ విష్ణుప్రసాద్, అవనిగడ్డ 521121, కృష్ణాజిల్లా. ○

ఎన్.టి.ఆర్.

మీ వారపత్రికలో "రామారావుతో ఇంటర్వ్యూ" అనే అంశం మాకు, మా ప్రాంత ప్రజలకు ఎంతగానో ఆకర్షించింది. నిజానికి ఇలాంటి ఇంటర్వ్యూలు నిర్వహించినందుకు శ్రీ లక్ష్మణరావుకి నా హృదయపూర్వక నమస్సులు తెలుపుకుంటున్నాను. ముఖ్యంగా మా ప్రాంత వార పత్రిక పాఠకులకు ఈ ఇంటర్వ్యూ ఎంతగానో ఆకర్షించింది అనటంలో ఏ మాత్రం సందేహం లేదు. భవిష్యత్‌లో కూడా ఇలాంటి ఇంటర్వ్యూలు అందించగలరని కోరుచున్నాను.

యం.డి. జైనుల్లాబుద్దీన్
(న్యూ పొల్యంచ)

ముఖచిత్రం

సంక్రాంతి సంచిక ముఖచిత్రం కన్నుల పండువుగా వుంది దారిపొడుగున్న ధారా కథ ముచ్చటగా వుంది. నేత్రధనుస్సు ఇంట్రెస్టింగ్‌గా సాగిపోతోంది. కార్తికేయ పాత్ర చక్కగావుంది. మణికంఠుడు గురించి బాగా వివరిస్తున్నారు. పేరులోనే కలిమి పెన్నిధి, రకరకాల ముగ్గులతో ఆనంద పరిచింది. అన్ని శీర్షికలు అద్భుతంగా వున్నాయి.

- దొడపరవు నాగేశ్వరరావు, కింద్రాపాడు.

న్యూఢిల్లీ లేఖ

"కూలిపోతున్న కమ్యూనిజం" లోనియా జైనుబాషీ వ్యాసంలో కరుడుగట్టిన కమ్యూనిస్టు వ్యతిరేకత ధ్వనిస్తూ వచ్చి కమ్యూనిస్టు వ్యతిరేకతను వెదజల్లే రీతిలో కన్పిస్తున్నది. పరిణామక్రమంలో ప్రపంచములో వచ్చే మార్పుల ననుగుణ్యంగా తానూ మార్పును ఆహ్వానించి ధైర్యంగా కఠిన పరీక్షలను తట్టుకుంటూ ప్రపంచ శాంతికై అగ్రస్థానంలో నిల్చిన రష్యా మార్పులను "కూలిపోవడాలు రాలి పోవడాలు"గా అభివర్ణించడం అక్కసును ప్రదర్శించే రీతిలో వుంది.


-పానుగంటి శ్రీరాములు
చెన్నూరు

వీక్లీ పోస్ట్

కవిత

4-1-91 శుక్రవారం ఆంధ్రపత్రికలో "దేవుడు" అనే కవిత చదివాను. చాలా బాగున్నది. రచయిత పట్టెం పరశురామ్‌గారికి నా అభినందనలు.

డా కోనాడ అశోక్
విజయవాడ



ఉపన్యాసం

సావిత్రీ! నాస్తికసభలో ఉపన్యాసంకోసం వెళుతున్నా, కొంచెం శకునంరా తొందరగా.

ఉపన్యాసం డబ్బు తీసుకుని 'వచ్చేటప్పుడు గుడికి వెళ్ళి హుండీలో రూపాయి వేసిరండి.

\- ఆర్. మురళి

ముఖచిత్రం

18-1-91 మీ (మా) ఆంధ్రసచిత్ర వారపత్రిక నటి భానుప్రియ ముఖచిత్రంతో అత్యంత ఆకర్షణీయంగా వుంది. ఈ వారం సంపాదకీయం చాలా బావుంది. జయదుబాషీగారి 'న్యూఢిల్లీ లేఖ విజ్ఞానదాయకంగా వుంది. సీరియల్స్‌లో శాతవాహన గారి "నేత్రధనుస్సు" అనూహ్యమైన మలుపులతో సస్పెన్స్‌గా కొనసాగుతోంది. అడవి సూర్యకుమారి గారి 'సాగరమథనం' సీరియల్ సూపర్బ్. ప్రశ్నావళిలో కె. రామలక్ష్మి గారు చాలా చక్కని చైతన్య వంతమైన సమాధానాలను పాఠకులకు అందిస్తున్నారు.

–మహ్మద్ రఫీ, ఆముదాలవలస.

అనుభవాలు

"ఆంధ్ర సచిత్రవారపత్రిక"లో మణికంఠుని చరిత్రతోపాటు ఈవారం ప్రచురించిన భక్తుల అనుభవాలు చదివి యెంతో ఆనందము కలిగినది. స్వామి అయ్యప్పను గురించి పాఠకులకు అమూల్య సమాచారము అందించుచున్న తమ పత్రిక ద్వారా వివిధ ప్రాంతములలోగల అయ్యప్ప ఆలయముల చరిత్ర సంగ్రహముగా అందించిన యెంతయో ఉపయోగపడగలదు.

-బి. విష్ణుప్రియ,
నెల్లూరు.

వారఫలం

కథల కాణాచిలో ప్రచురిస్తున్న కథలు యువతకు వెలుగు బాటలా ఉన్నాయి. నటరత్న పద్మశ్రీ ఎన్. టి. రామారావుగారి ఇంటర్వ్యూ పత్రికకే ప్రత్యేకం.

వార ఫలం మాత్రం ఆ వారం ఎలావుందో అలా కరెక్ట్‌గా జరుగుతోంది. కొన్ని వేల మంది పాఠకుల నుద్దేశించి వ్రాసిన 91 కరెక్టుగా జరుగుతోంది. పత్రికకు ప్రత్యేక సంక్రాంతి శుభాకాంక్షలు.

–కె. వాణీప్రభాకరి, తణుకు.

హరికిషన్ మృతి

హరికిషన్ మృతితో సాహిత్య ఆధ్యాత్మిక ప్రపంచానికి ఒక తీరనిలోటు–

ఆయిన చక్కటి చమత్కారి కూడ

"గుర్రాన్ని చెరువు దగ్గరకు తెచ్చినట్లే కాని
వంద మంది దానిని త్రాగించలేరు
సర్కసు మాస్టరు ఒక్క కొరడా దెబ్బకి
వంద గుర్రాల్ని ఇట్టే త్రాగించ గలడు"

భావమున్న భాష బంగారమునకు పరిమళమబ్బినట్లుండునని ఇతరము వారు ఆయన రచనలను గ్రహింతురు గాక–

1964 "నర్తనశాల" (జకర్తాలో) బహుమతి గ్రహీత నటసార్వభౌమ యస్వీరంగారావుకి కీచక పాత్రకు ఆ నాటి సుకర్నో ఆయనను ఆలింగనము చేసుకొని స్వహస్తములతో ఇచ్చిన అమూల్యమైన కాన్క విదేశములో స్వయముగా ఆహ్వానింపబడి సత్కరింపబడిన భారత నటుడు యస్వీ ఆర్ మాత్రమే. ఆయ యశస్సు శరీరుడు.

–చల్లపల్లి వాసుదేవరావు, అనపర్తి

కవిత

18–1–91 సంచికలోని యువతా– కవిత శీర్షికలో ప్రచురించబడిన కవితలలో కుంతలగ 'ప్రగతి' కవిత నాకు అద్భుతంగా నచ్చింది. నేటి మానవ జీవన గమనంలో మానవత్వానికి చోటు లేకపోవటం అన్న విషయాన్ని – సూచించటం నిష్కర్షగా చెప్పారు రచయిత్రి. చక్కని కవిత. రచయిత్రికి అభినందనలు–

–కె. సి. బాబు, నెల్లూరు